




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త








epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

3-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 31, పేజీలు : 10+4 వెల : 6.50







గురువారం న్యూఢిల్లీలో ఎన్‌వైపిఎఫ్ అవార్డులను ప్రదానం చేస్తున్న స్పీకర్ ఓంబిర్లా

# త్రిపుర, నాగాలాండ్‌లో బిజెపి హావా

>> కాంగ్రెస్ 3 స్థానాల్ని దక్కించుకుంది. కొత్తగా ఏర్పాటైన తిప్రా మోథా పార్టీ 13 సీట్లలో గెలిచి తన సత్తా చాటుకుంది. ఆదివాసీ ప్రాంతాల్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో తిప్రామోథాను స్థానిక మాణిక్య రాజవంశానికి చెందిన ప్రద్యోత్ బిక్రమ్‌వర్మ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 42 సీట్లలో ఈ పార్టీ పోటీ చేసింది. 13 సీట్లను గెలుచుకుంది.

**నాగాలాండ్‌లో మరోసారి బిజెపి..ఎన్‌డిపిపి కూటమి**

నాగాలాండ్‌లోని మొత్తం 60 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ రాష్ట్రంలో బిజెపి 20 స్థానాల్లో పోటీ చేయగా, దాని మిత్రపక్షం ఎన్‌డిపిపి 40 స్థానాల్లో పోటీపడింది. ఇక్కడ బిజెపి 12 స్థానాల్లో, ఎన్‌డిపిపి 25 స్థానాల్లో గెలుపొందాయి. ఎన్‌సిపి 7,ఎన్‌పిపి 5, స్వతంత్రులు4, ఇతరులు 7 స్థానాల్లో గెలుపొందారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది.

**మేఘాలయలో వాంగ్**

మేఘాలయలో ఏపార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. ఈ రాష్ట్రంలో మొత్తం 60 స్థానాలుండగా, 59 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. ప్రస్తుతం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ 25 స్థానాల్లో గెలుపొంది అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ యుడిపి 11, కాంగ్రెస్ 5,టిఎంసి 5,విపిపి 4, బిజెపి 2, పిడిఎఫ్ 2, హెచ్‌పిడిపి 2, స్వతంత్రులు 2స్థానాల్లో గెలుపొందారు. ఈ రాష్ట్రంలో మరోసారి సంగ్మా ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. తనకు మద్దతు తెలపాలని ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఫోన్‌లో మాట్లాడినట్లు అసోం సిఎం హిమంతబిశ్వశర్మ ట్వీట్ చేశారు.

# పారదర్శక పాలనే లక్ష్యం

>> సాయం, బ్యాంకింగ్, ఆర్థిక,అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచించారు. బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని సూచించారు.బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఎపిపిఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకుని రావాలన్నారు. పిఏసిఎస్‌ల్లో కుడా మూడింట ఒక వంతు మంది వృత్తినిపుణులును తీసుకుని రావాలన్నారు. తదనుగుణంగా వచ్చిన సిఫార్సులన్నింటిని ఆమోదించామన్నారు. ఆ మేరకు చట్ట సవరణకు అనుమతిని ఇస్తున్న నిర్ణయం తీసుకున్నామన్నారు. పిఏసిఎస్‌ల్లో క్రమం తప్పకుండా నిపుణులైన వారితో ఆడిటింగ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు సిఎం జగన్ తెలిపారు.ఈ నివేదికల్లో వ్యత్యాసాలు కనిపిస్తే ఏం చేయాలన్న దానిపై కుడా కార్యచరణను చేపట్టాలన్నారు.డిసిసిబిల్లో మెరుగైన పనితీరు ఉండాలన్నారు. వ్యవసాయం,అనుబంధ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు దను న్నగా నిలిచే విధంగా పలు మార్గదర్శకాలను అధికారుల సమాచారాన్ని అనుసరించి ఈ సమావేశంలో సీఎం జగన్ సూచించారుస్పందన కార యక్రమాన్ని పటిష్టం చేసే క్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నూతన పోర్టల్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి అంశానికి బదులు లభించే దిశలో పోర్టల్ ద్వారా నిర్వాహణ ఉండాలన్నారు.రాష్ట్రంలో పౌరుల నుంచి సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమం ద్వారా దాఖలయ్యే అర్జీలను నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హెచ్చరించారు.ప్రజలకు జవాబుదారిగా ప్రభుత్వ అధికార యంత్రాంగం తప్పని సరిగా ఉండాలన్నారు.

# భారీ పెట్టుబడుల 'గ్లోబల్ సమ్మిట్'

>> ఆంధ్రా రుచులను పరిచయం చేయబోతున్నామని వెల్లడించారు.

**పెట్టుబడిదారులకు అన్ని రకాల సహాకరించడానికి సిద్ధం**

పెట్టుబడులు పెట్టేవారికి ల్యాండ్స్ అన్ని అనుమతులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. చేసుకున్న ఎంవోయూలను వారు ఆరునెలల్లో గ్రౌండ్ చేస్తే అదనంగా సాయం చేయమని సిఎం సూచించారని వెల్లడించారు. అదేవిధంగా కొన్ని ఇన్వెస్ట్‌మెంట్లను బేస్ చేసుకొని కొన్ని ఇన్సెంటివ్‌లను క్రియేట్ చేశామన్నారు. ఈ సదస్సు వేదికగా మొత్తం రూ. 2లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిండమే సీఎం టార్గెట్‌గా పెట్టుకున్నారని భారీగా పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండేలా కొత్త ఇన్వెస్ట్‌మెంట్ పాలసీని తీసుకువస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ సమస్య లేకపోతే ఇండస్ట్రియల్ పాలసీని రేపే మేం ప్రకటిస్తామని లేదంటే 15రోజుల తర్వాత దాన్ని ప్రకటించడం జరుగుతుందన్నారు. పెట్టుబడులు కోసం వచ్చే ప్రతి అవకాశాన్ని మేం సమీక్షంచను న్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చేసుకునే ఎంవోయూలలో 80శాతం రియలైజ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని మంత్రి స్పష్టం చేశారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ కోసం అత్యద్భుతంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. సిఎం విజ్ఞప్తి మేరకు ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన పారి శ్రామిక వేత్తలు హాజరు కానున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఎంవోయూలత మాదిరిగా కాకుండా వాస్తవానికి దగ్గరగా పరిశ్రమలు స్థాపించి ఉదో ్యగాలు కల్పించే విధంగా తాముచేసిన ఏర్పాట్లు గమనించిన తర్వాత పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుంద న్నారు. సదస్సు మార్చి 4వ తారీఖు 12 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు.


గురువారం న్యూఢిల్లీలో కృషి విజ్ఞాన్ మేళాను తిలకిస్తున్న కేంద్రమంత్రి తోమర్ తదితరులు

# రాష్ట్రంలో కొత్తగా ఆరు మండలాలు ఏర్పాటు

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, అనంతపురం, విజయనగరం, చిత్తూరు, నంద్యాల, అనంతపురం, ఒంగోలు మండలాలను అర్బన్ రూరల్ మండలాలుగా పునర్విభజన చేసింది.కృష్ణా జిల్లా మచిలీపట్టణం మండలాన్ని మచిలీపట్టణం ఉత్తర,దక్షిణ మండలాలుగా విభజించింది.ఇందుకు సంబంధించి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ జిల్లాల వారిగా ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసారు.వీటిపై నెలరోజుల్లోగా అబ్యంతరాలు,సూచనలు ఐమైనా ఉంటే జిల్లా కలెక్టర్లుకు తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ముఖ గుర్తింపు హాజరు విధానంలో

# ఎవరికీ మినహాయింపు లేదు

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముత్యాల రాజు

**సచివాలయం, మార్చి2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల హాజరుకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానంకు సంబంధించి ఎవరికీ మినహాయింపు లేదని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముత్యాల రాజు స్పష్టం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తదితర ప్రజాప్రతినిధుల వద్ద పనిచేసే ఓఎస్డీలు, పిఎస్‌లు, అదనపు పీఎస్‌లు, పీఏలకు ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినట్టు వస్తున్న వార్తలు వాస్తవం కాదని ఆయన ఖండించారు. అధికారులు, ఉద్యోగులందరూ విధిగా ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానాన్ని తప్పక పాటించాలని ముత్యాల రాజు పేర్కొన్నారు.

# తెలంగాణ నుండి 80 లక్షల టన్నుల సేకరణ

## బాయిల్డ్ రైస్ తీసుకోవాలని రాష్ట్ర సర్కార్ ఒత్తిడి

## అందుకు సుముఖత కనపరచని కేంద్రం

## ఉడకబెట్టిన బియ్యంపై మళ్లీ కేంద్ర, రాష్ట్రాల మధ్య రగడ!

# ధాన్యం సేకరణకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి ధాన్యం సేకరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర సర్కార్ ప్రతిపాదించిన అంచనాలమేరకు 80 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇందుకు ముడి బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉంటుంది. సర్కార్ ప్రతిపాదించిన లెక్కల ప్రకారం తెలంగాణలో యాసంగి సీజనులో రికార్డు స్థాయిలో 54 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుండగా, తద్వారా 1.28 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందనేది అధికారిక అంచనా. కాగా ప్రస్తుతం జరుగుతున్న యాసంగి సీజనులో వరి సేకరణ విషయమై కేంద్ర, తెలంగాణ ప్రభుత్వాల మధ్య మళ్లీ రగడ సృష్టించే అవకాశం కన్పిస్తోంది. ఈ మేరకు యాసంగిలో ముడి బియ్యానికి బదులు బాయిల్డ్ బియ్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ అధికారులు బుధవారం ఢిల్లీలో కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) అధికారులను తెలంగాణ అధికారులు కలిశారు. బాయిల్డ్ బియ్యాన్ని తీసుకోవాలని చేసిన విజ్ఞప్తిపై కేంద్ర అధికారులు స్పందించ లేదని తెలుస్తోంది. ఈ నేపధ్యంలో దీనిపై మళ్లీ వివాదం తలెత్తే పరిస్థితి తప్పేటట్లు కనిపించడం లేదు. 2021-22 యాసంగి సీజనులో తెలంగాణ నుండి బాయిల్డ్ బియ్యం సేకరణను కేంద్రం నిలిపివేసింది. 2021 నవంబరులో ఇందిరాపార్క్ వద్ద, 2022 ఏప్రిల్ నెలలో ఢిల్లీలో కూడా తెలంగాణ నుండి ఉడకబెట్టిన బియ్యాన్ని సేకరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆయన మంత్రివర్గం మొత్తం ధర్నా చేయడంతో ఇది కేంద్ర, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఘర్షణకు దారితీసింది. అయితే కేంద్రం తన నిర్ణయానికి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం బాయిల్డ్ బియ్యం కాకుండా ముడి బియ్యం సరఫరా చేయాలని ఒత్తిడి చేసింది. సాధారణంగా వేసవికాలంలో వేడి పరిస్థితుల కారణంగా యాసంగి సీజనులో సాగు చేసిన వరి నుండి పారాబాయిల్డ్ బియ్యం ఉత్పత్తి అవుతుంది. యాసంగి వరి నుండి ముడి బియ్యాన్ని ఉత్పత్తి చేస్తే, వేసవి తాపానికి రైస్ మిల్లుల్లో మిల్లింగ్ సమయంలో క్వింటాల్ ధాన్యం నుండి దాదాపు 40 కేజీల వరకూ బియ్యం రావడంతో తెలంగాణ సర్కార్‌కు భారీ నష్టం వాటిల్లుతోంది.

# ఘనంగా శతచండీ సహిత మహారుద్ర యాగం

**ఇంద్రకీలాద్రి, మార్చి 2, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఘాట్‌రోడ్డు వైపున కొండపై కొలువైయున్న లక్ష్మీగణపతి ఆలయం గోశాల మధ్య భాగములో లోక కళ్యాణార్థం శతచండీ మహారుద్ర హోమం మొదటిరోజైన గురువారం ఘనంగా నిర్వహించడమైనది. షోడశ స్థంభశాల నిర్మించి, పాంచాహ్నిక దీక్షాపూర్వకముగా "శత చండీ సహిత మహారుద్ర యాగం" ఉదయం 10 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై పుణ్యాహవచనం, ఋత్విక్ వరుణ, పర్యగ్నికరణం, దీక్షధారణ శాలాసంస్కారం, వాస్తు, యోగినీ, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతోభద్ర, మండప ప్రధాన దేవతా ఆవాహనాదులు, మధ్యాహ్నం 3 గంటలకు కుండ సంస్కారం, నిత్య హోమాలు, మహారుద్ర హవనము, చండీహోమం, మూలమంత్ర హవనములు, మండప పూజలు, సాయంత్రం 6.30నుండినీరాజనం,మంత్ర పుష్పం, ప్రసాద వితరణ నిర్వహించడమైనది. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ దంపతులు మరియు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, చింతా సింహాచలం, స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది కోటా ప్రసాద్, వేద పండితులు చింతపల్లి ఆంజనేయ ఘనాపాఠి మరియు ఇతర పండితులుపాల్గొన్నారు.

# సిజెఐకి చోటు

>>కమిటీ సలహా అవసరమని స్పష్టం చేసింది. మరోవైపు సిఇసి నియామకం విషయంలోనూ సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సిఇసిల నియామకంలోనూ మరింత పారదర్శకత అవసరమని సుప్రీంకోర్టు తెలిపింది. సిబిఐ చీఫ్ తరహాలనే సిఇసి, ఈసీల నియామకాలు చేపట్టాలని కేంద్రానికి సూచించింది. సిఇసి నియామక కమిటీలోనూ ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఉండాలని తెలిపింది.

## వారం - వర్జ్యం

**3-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కారి శతభిషం

ఏకాదశి ఉ.09-42; పునర్వసు 04-17

వర్జ్యం రా.01-08 ల 02-54

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:02/03/23

| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 454561 | 1st Prize Rs.100000/- 158937 |
| 2nd Prize Rs.7000/- 36726 | 2nd Prize Rs.7000/- 63336 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05654 07589 34806 37974 57598 | 03102 05285 06231 15454 16574 |
| 64481 65456 66951 68034 94526 | 45275 57121 66356 89750 96393 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0030 0797 1620 3585 4509 5017 5140 | 3875 4815 4857 7279 7919 8713 8844 |
| 6194 7876 8062 | 9040 9133 9494 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0637 0639 3339 4565 5361 5868 7289 | 0399 0430 1343 2787 6639 7253 7403 |
| 7431 8914 9431 | 7613 8694 9896 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0082 1744 3041 5054 6205 7336 8946 | 0049 1182 2466 3691 5543 7808 9221 |
| 0325 1781 3066 5310 6242 7584 9019 | 0154 1310 2640 3775 5726 7829 9264 |
| 0430 1846 3395 5351 6382 7722 9066 | 0240 1881 2693 3791 5891 7946 9538 |
| 0570 1986 3508 5364 6421 7770 9150 | 0313 1882 2794 3795 5955 8006 9605 |
| 0591 2179 3547 5463 6567 7802 9157 | 0437 1961 2978 3826 5988 8089 9645 |
| 0631 2261 3696 5574 6569 7969 9267 | 0501 1970 3019 4168 6242 8099 9686 |
| 0634 2278 3713 5591 6625 8036 9320 | 0516 1990 3064 4202 6338 8161 9688 |
| 0940 2319 4077 5603 6708 8251 9381 | 0524 1999 3072 4223 6472 8175 9837 |
| 1048 2406 4132 5619 6709 8275 9835 | 0525 2030 3081 4244 6492 8332 9900 |
| 1377 2559 4161 5651 6789 8478 9889 | 0666 2058 3284 4502 6602 8528 9946 |
| 1446 2572 4398 5687 6842 8490 | 0771 2088 3485 5374 6797 8605 |
| 1481 2786 4592 6009 6928 8555 | 0845 2091 3516 5400 6850 8850 |
| 1531 2877 4759 6069 6966 8694 | 0904 2317 3523 5419 7252 9016 |
| 1579 3004 4970 6098 7159 8814 | 1160 2364 3539 5479 7421 9104 |
| 1632 3025 5014 6131 7255 8874 | 1164 2408 3540 5525 7787 9170 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:02/03/23

| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 368169 | 1st Prize Rs.100000/- 234826 |
| 2nd Prize Rs.7000/- 00624 | 2nd Prize Rs.7000/- 96174 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01583 14198 32413 33505 34217 | 15339 27677 28259 36005 39138 |
| 36564 42122 48674 59222 99925 | 61419 65567 71030 85974 88880 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0531 0892 2650 3478 4512 6101 6139 | 0359 1191 1453 4120 4520 5274 5498 |
| 8142 9107 9134 | 6194 8074 8927 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3074 3490 4247 6033 6393 6822 7103 | 3280 3482 3886 5579 5618 5716 6319 |
| 7853 8297 8983 | 7507 8035 9396 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 2005 3064 4747 5860 7332 8733 | 0208 1458 2996 4791 6348 7604 8932 |
| 0176 2147 3244 4787 5910 7406 8831 | 0263 1731 3085 4805 6358 7605 9163 |
| 0313 2226 3324 4821 6066 7465 9092 | 0278 1743 3189 4819 6416 7633 9365 |
| 0318 2327 3355 4846 6241 7596 9115 | 0357 1790 3193 4845 6423 7724 9453 |
| 0728 2338 3405 4865 6257 7626 9362 | 0488 1956 3231 4854 6489 7777 9479 |
| 0749 2339 3692 4918 6425 7963 9776 | 0789 1957 3382 4864 6530 7912 9496 |
| 0936 2479 3748 5067 6509 8018 9781 | 1036 1973 3426 4871 6746 8082 9694 |
| 1102 2526 3856 5138 6668 8070 9874 | 1061 2333 3460 5172 6780 8176 9880 |
| 1111 2543 4019 5175 6890 8114 9898 | 1150 2483 3472 5222 6868 8210 9914 |
| 1204 2675 4167 5233 6996 8236 9983 | 1268 2511 3509 5230 6976 8257 9940 |
| 1688 2787 4340 5261 7022 8413 | 1272 2574 3613 5598 7022 8461 |
| 1777 2843 4474 5277 7064 8423 | 1287 2712 3675 5628 7133 8619 |
| 1782 2882 4645 5576 7284 8525 | 1333 2756 3718 6090 7135 8645 |
| 1912 2908 4700 5674 7285 8549 | 1356 2937 4119 6105 7282 8685 |
| 1995 3005 4701 5790 7300 8583 | 1399 2957 4557 6198 7471 8724 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:02/03/23

| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.100000/- 628252 | 1st Prize Rs.50000/- 175784 |
| 2nd Prize Rs.7000/- 43979 | 2nd Prize Rs.7000/- 58535 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10223 21211 30055 35559 37889 | 45661 46750 61214 61952 71721 |
| 49828 57542 66334 71893 91947 | 76582 80868 86258 90504 97606 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1442 1662 2054 2339 3113 3527 4538 | 0579 3112 6320 7572 8251 9289 9411 |
| 5478 6579 7316 | 9459 9503 9905 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0057 1443 1481 4671 4934 4973 6211 | 0591 1356 2674 3420 3563 3627 5246 |
| 8344 8927 9347 | 5308 6779 7755 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0216 1416 2916 4360 6278 7468 9476 | 0038 1293 3054 4776 6358 7834 9150 |
| 0251 1502 3224 4471 6549 7531 9523 | 0153 1374 3126 4794 6404 7924 9242 |
| 0314 1772 3306 4612 6593 7765 9568 | 0373 1554 3428 4953 6608 7990 9439 |
| 0347 1835 3520 4811 6617 7913 9676 | 0478 1695 3468 4958 6700 8018 9611 |
| 0358 2011 3738 4848 6901 7914 9688 | 0757 1697 3491 5115 6773 8077 9721 |
| 0367 2049 3755 5037 6947 7964 9762 | 0769 1819 3699 5217 6814 8160 9784 |
| 0611 2066 3756 5119 7018 7965 9793 | 0776 1960 3792 5221 6871 8229 9794 |
| 0689 2090 3782 5187 7031 8277 9980 | 0786 2021 3933 5283 6890 8234 9950 |
| 0872 2128 3804 5446 7198 8345 9991 | 0794 2160 3974 5299 6988 8272 9985 |
| 0902 2197 3875 5727 7229 8378 9999 | 0906 2227 3987 5409 7266 8371 9987 |
| 0910 2374 4017 5832 7235 8527 | 0920 2501 4255 5556 7378 8466 |
| 1009 2500 4240 5983 7249 8530 | 0970 2628 4291 5768 7592 8679 |
| 1150 2633 4263 6102 7278 8548 | 1036 2678 4441 5918 7664 8809 |
| 1162 2677 4294 6196 7334 8645 | 1121 2947 4552 5944 7716 8817 |
| 1356 2886 4307 6253 7427 8970 | 1223 3052 4705 6000 7822 9085 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:02/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 516805 | 1st Prize Rs.50000/- 783952 |
| 2nd Prize Rs.7000/- 06509 | 2nd Prize Rs.7000/- 66990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01387 14762 19032 28666 35161 | 01745 11823 11979 20303 33981 |
| 76683 91469 94775 99446 99509 | 45403 47655 51641 66782 95664 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0112 0194 3165 4700 4973 5795 6443 | 1027 1333 1541 2986 3482 3635 5980 |
| 6809 8379 9443 | 6592 7453 9915 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0028 0965 1813 1931 2780 4078 4779 | 0608 0617 1266 4348 4825 5351 5425 |
| 4960 5603 7796 | 5667 7628 8727 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1471 2941 4505 5662 7186 9189 | 0065 1677 3036 4972 6246 7590 8812 |
| 0033 1472 3053 4511 5796 7284 9194 | 0108 1855 3068 5131 6287 7603 8889 |
| 0189 1480 3121 4625 5816 7357 9237 | 0305 1944 3370 5213 6322 7650 8919 |
| 0228 1519 3313 4628 6049 7649 9327 | 0517 2108 3619 5271 6657 7652 9155 |
| 0261 1527 3331 4681 6138 7889 9337 | 0530 2168 3642 5288 6810 7730 9189 |
| 0376 1592 3421 4774 6141 8045 9407 | 0640 2184 3748 5321 6830 7732 9226 |
| 0467 1629 3545 4797 6364 8050 9458 | 0947 2321 3882 5453 6833 7751 9300 |
| 0624 1652 3582 4829 6488 8108 9494 | 0948 2435 3970 5461 6857 7763 9493 |
| 0765 1804 3927 4863 6490 8165 9723 | 0988 2489 4174 5649 6888 7942 9600 |
| 0850 1937 4039 4905 6550 8230 9912 | 1093 2630 4189 5697 6945 8215 9649 |
| 0919 2137 4096 4968 6555 8302 | 1114 2737 4212 5762 7014 8413 |
| 1151 2431 4285 5241 6648 8315 | 1376 2872 4224 5846 7211 8482 |
| 1242 2720 4425 5412 6792 8638 | 1495 2904 4227 5978 7288 8550 |
| 1378 2755 4476 5582 7078 8728 | 1553 2949 4642 5987 7298 8661 |
| 1463 2822 4503 5607 7113 9077 | 1657 3029 4853 5997 7520 8758 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:02/03/23

| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.50000/- 347330 | 1st Prize Rs.50000/- 145743 |
| 2nd Prize Rs.7000/- 82424 | 2nd Prize Rs.7000/- 67328 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02232 21126 22573 47836 49014 | 10755 16836 19544 19704 35050 |
| 70022 74377 91448 95923 96442 | 35300 43389 70945 79394 79774 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2116 2979 3593 5161 5778 7746 7840 | 0804 1154 1794 1878 3353 4053 7246 |
| 7946 9277 9667 | 9128 9650 9775 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1110 2904 3479 3736 3841 4823 5272 | 0893 1557 1899 2956 5068 5798 5880 |
| 6036 8174 9268 | 6806 8279 9130 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0407 1829 3140 4516 6496 7693 8894 | 0002 2294 3862 4920 6308 7610 8846 |
| 0442 1854 3148 4631 6928 7742 8938 | 0017 2405 3935 5218 6416 7659 8922 |
| 0616 1878 3187 4838 6936 7752 8971 | 0077 2549 3951 5227 6494 7824 9010 |
| 0751 1879 3213 5108 6989 7793 9316 | 0189 2638 4145 5288 6585 7839 9279 |
| 0820 1981 3378 5322 6998 7803 9339 | 0343 2660 4285 5290 6673 7889 9389 |
| 0851 2111 3520 5405 7023 7977 9551 | 0476 2865 4297 5533 6710 8009 9437 |
| 0905 2155 3594 5488 7085 8002 9604 | 0541 3091 4334 5688 6740 8184 9501 |
| 0991 2199 3973 5749 7188 8224 9616 | 0736 3106 4551 5726 6744 8195 9512 |
| 1016 2224 4034 5762 7216 8289 9819 | 1189 3282 4591 5748 6831 8321 9581 |
| 1036 2260 4071 5769 7268 8399 9986 | 1334 3391 4594 5785 6886 8443 9820 |
| 1143 2310 4266 5859 7275 8576 | 1500 3478 4628 5819 6948 8581 |
| 1500 2345 4355 5934 7355 8585 | 1992 3632 4716 5820 7131 8593 |
| 1568 2513 4366 6194 7381 8708 | 2105 3647 4741 5824 7144 8666 |
| 1592 2899 4375 6341 7430 8822 | 2225 3771 4815 6125 7310 8687 |
| 1684 2957 4473 6424 7495 8830 | 2263 3779 4861 6208 7507 8688 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:02/03/23

| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 347709 | 1st Prize Rs.50000/- 135844 |
| 2nd Prize Rs.7000/- 93326 | 2nd Prize Rs.7000/- 57853 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14622 25134 25932 36648 47111 | 13536 13967 24633 35243 46471 |
| 58429 69271 71434 71826 82791 | 57169 68508 79668 81410 92118 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0230 1798 2218 3064 7426 7716 8122 | 1096 1763 2716 3886 6627 6774 7652 |
| 8373 8390 9018 | 8281 8949 9915 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0248 0383 0786 0826 4196 4453 5295 | 0358 1204 5439 6216 7100 7766 8924 |
| 7109 7285 9519 | 8948 9147 9630 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 1447 2519 4048 6002 7444 9236 | 0058 1628 3670 5416 6554 7763 9233 |
| 0392 1469 2857 4132 6082 7560 9268 | 0248 1770 3909 5448 6725 7816 9283 |
| 0452 1507 3136 4369 6195 7579 9280 | 0292 1965 4237 5504 6826 8027 9336 |
| 0505 1691 3289 4529 6215 7905 9316 | 0319 2173 4272 5671 6940 8081 9590 |
| 0635 1739 3294 4584 6243 8164 9570 | 0444 2292 4321 5795 7029 8098 9628 |
| 0689 1770 3323 4636 6287 8208 9574 | 0657 2339 4462 5806 7191 8436 9648 |
| 0716 1785 3385 4901 6544 8317 9832 | 0752 2382 4494 5982 7224 8464 9752 |
| 0789 1809 3489 5017 6682 8322 9902 | 0805 2390 4562 6071 7352 8496 9781 |
| 0881 1911 3540 5110 6814 8495 9983 | 1098 2953 4608 6075 7372 8569 9813 |
| 0962 1970 3550 5119 6835 8586 9992 | 1189 3035 4944 6109 7415 8711 9928 |
| 1042 1973 3570 5203 7131 8635 | 1346 3241 5075 6202 7508 8720 |
| 1221 1974 3682 5230 7136 8691 | 1443 3266 5153 6224 7517 8815 |
| 1259 2352 3739 5475 7210 8722 | 1489 3285 5399 6243 7583 8835 |
| 1296 2417 3822 5605 7316 9035 | 1500 3438 5400 6423 7710 8901 |
| 1418 2464 3966 5826 7340 9077 | 1547 3457 5401 6475 7725 8929 |

# అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంపై నిపుణుల కమిటీ

## జస్టిస్ సప్రే నేతృత్వంలో ఆరుగురు సభ్యుల బృందం

**న్యూఢిల్లీ, మార్చి 2:** అదానీ- హిండెన్‌బర్గ్ వివాదం విషయంలో గురువారం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. దీనిపై విచారణ జరిపించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్రం సమర్పించిన నిపుణుల కమిటీ ప్రతిపాదనను తిరస్కరించిన సుప్రీం, ఆ కమిటీని తామే నియమిస్తామని గత విచారణలో వెల్లడించింది. ప్రస్తుత కమిటీకి సప్రే నాయకత్వం వహిస్తుండగా, బ్యాంకింగ్ దిగ్గజాలు కెవి కామత్, ఓపి భట్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జెపి దేవ్‌ధర్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ప్రస్తుతం కొనసాగుతోన్న విచారణను రెండు నెలల్లో పూర్తి చేసి నివేదికను సీల్డ్ కవర్లో సమర్పించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ విషయంలో గతంలో కేంద్రం సీల్డ్ కవర్‌లో పంపిన ప్రతిపాదనలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. సీల్డ్ కవర్‌లో కేంద్రం ఇచ్చిన ప్రతిపా దనలు అంగీకరించలేమని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. కేసు విచారణ పూర్తి పారదర్శకత ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఈ వ్యవహారంలో తామే ఒక మిటీని నియమిస్తామని చెబుతూ తీర్పును వాయిదా వేసిన విషయం విదితమే. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే.

ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. కాగా ఈనివేదిక నేపథ్యంలో ఇటీవల అదానీ సంస్థకు చెందిన కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఈ నేపథ్యంలో స్టాక్ మార్కెట్ల నియంత్రణ చర్యల్ని బలోపేతం చేసేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైననాలుగు వేర్వేరు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై తాజా ఉత్తర్వులు వెలువడ్డాయి.

# బచ్చుల అర్జునుడు కన్నుమూత

>> హించారు. మచిలీపట్టణం పురపాలక సంఘానికి ఆయన 2000నుంచి 2005 వరకు చైర్మన్‌గా పనిచేసారు. 2014లో ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించి, సుదీర్ఘకాలం పనిచేసారు.2017 ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో ఆయన ఎంఎల్ఎల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.ఈ నెల29తో ఆయన పదవి కాలం ముగినున్నది. రాజకీయాల్లో వివాద రహితుడిగా ఉన్న బచ్చుల ఇటీవలి వరకు గన్నవరం నియోజకవర్గ పార్టీ బాధ్యతలను చూసారు.అనారోగ్యకారణంగా ఆయన స్దానంలో బాధ్యతలు మరొకరికి అప్పగించారు.రాజకీయాల్లో సౌమ్యుడిగా గుర్తింపు పొందిన అర్జునుడి మృతి పట్ల శాసన మండలి చైర్మన్ మోషన్‌రాజు,ఎంపీ వల్లభనేని శౌరి.మంత్రి జోగి రమేష్ ,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తీవ్ర విచారం వ్యక్తం చేసారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారాలోకేష్,టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్న నాయుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు,మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ,జనసేన నాయకులు లంకిశెట్టి బాలాజీ,బండిరామకృష్ణ తదితరులు తీవ్ర సంతాపాన్ని అందజేసారు.

## వార్తాఫలం

**మేషం:** అధికారుల వత్తిడి ఉంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. సామాన్య ధన లాభం.

**మిథునం:** ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభం.

**సింహం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు తీరుస్తారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులు అధిక రుణాలు చేస్తారు.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. ముఖ్యమైన పనుల్లో వ్యతిరేకతలుంటాయి.

**ధనుస్సు:** విదేశీ వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**మకరం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. ముఖ్యమైన పనులు పూర్తి.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. శత్రుబాధలు తీరుతాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** ప్రత్యర్థుల వల్ల సమస్యలుంటాయి. ప్రతికూలతలున్నా పనులు పూర్తవుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

3-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 31, పేజీలు : 10+4 వెల : 6.50


చైనాపై ఒత్తిడికోసం రంగం సిద్ధం చేస్తున్న అమెరికా 5లో

అడెనో వైరస్‌తో బెంగాల్‌లో 24 మంది మృతి

# పారదర్శక పాలనే లక్ష్యం

## ● ప్రజల అర్జీలు కచ్చితంగా పరిశీలించాలని అధికారులకు ఆదేశం ● పౌరసమస్యలపై అధికారులు దృష్టిపెట్టాలి ● అధికారులు జవాబుదారీగా ఉండాలి: సిఎం జగన్



**విజయవాడ.మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** పౌరుల సమస్యలపై ప్రభుత్వ అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం కచ్చితంగా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అవినీతిలేని పారదర్శక పాలనను ప్రభుత్వం అందిస్తున్న క్రమంలో ప్రతి అంశానికి సంబంధించి ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు.తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టాఅందించాలన్నారు. ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు.ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాల్లోను, సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సహకార వ్యవస్థను బలోపేతం చేసి,సమర్ధవంతంగా నడపడానికి యాజమాన్య విధానాల్లో ఎన్ఎబీసీఓఎస్ఎస్ సిఫార్సులకు అనుగుణంగా చర్యలను చేపడతామని తెలిపారు.

సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబి లనుంచి పిఏసిఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.45శాతం పిఏసిఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని అధికారులు సిఎం జగన్‌కు సమగ్ర సమాచార నివేదికలతో తెలిపారు.49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్క్ అనుసంధానం లేకుండా పోయిందని స్పష్టం చేసారు.తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు అధికారులు వివరంగా వెల్లడించారు.సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే పరిమితమవుతున్న పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావాలన్నారు. అన్ని సహకార సంఘాల్లోను సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించుకోవడం జరగాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు,.ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఇందుకు వీలుగా పిఏసిఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు.పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సివుందన్నారు.ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.ఇందులో భాగంగా ప్రతి మూడు రైతు భరోసా కేంద్రాలకు ఒక పిఏసిఎస్ ఉండేలా చూడాలన్నారు. వ్యవ ≫2



## త్రిపుర, నాగాలాండ్‌లో

# బిజెపి హవా

## మేఘాలయలో హంగ్, బిజెపి మద్దతుకు యత్నిస్తున్న ఎన్‌పిపి

**న్యూఢిల్లీ, మార్చి 2:** మూడు ఈశాన్య రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని బిజెపి కూటమి తిరిగి గెలుచుకుంది. త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లో అధికారానికి కావాల్సిన మెజార్టీ మార్కు సీట్లు దక్కించుకుంది. మేఘాలయలో మాత్రం ఎవరికీ స్పష్టమైన మెజార్టీ లేనప్పటికీ..అక్కడ బిజెపి ప్రభావం చాలా తక్కువేనన్నది గమనార్హం.

**త్రిపురలో మరోసారి బిజెపి..ఐపిఎఫ్‌టి కూటమి**

త్రిపురలో మొత్తం 60 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. బిజెపికి 32 సీట్లురాగా, దాని మిత్ర పక్షమైన ఐపిఎఫ్‌టి కేవలం ఒక్క స్థానం లోనే గెలుపొందింది. సిపిఐ(ఎం) 11 స్థానాల్లోగెలవగా, దాని మిత్రపక్షమైన ≫2

## భారీ పెట్టుబడుల

# 'గ్లోబల్ సమ్మిట్'

## ◆ రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడమే లక్ష్యం ◆ 46 దేశాల ప్రతినిధులు రాక ◆ 14 కీలక రంగాలపై దృష్టి : మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నం వేదికగా నిర్వహించబోయే గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ద్వారా రూ. 2లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి తద్వారా యవతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. విశాఖలోని జీఐఎస్ వేదిక వద్ద గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం తరపున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ శుక్రవారం ప్రారంభకానున్నది. ఇప్పటికే ఈ సదస్సు ప్రాంగణం అంతా సెక్యూరిటీ లైజన్‌లోకి వెళ్లిపోతుంది. ఇప్పటికే ఎడ్వాన్‌టేజ్.ఏపి.ఇన్‌లో 14వేల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. రేపు వచ్చే డెలిగేట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఒక రోజు ముందుగానే రిజిస్ట్రేషన్ మొదలు పెట్టడం జరిగింది. సిఎం జగన్ గురువారం సాయంత్రం విశాఖకు చేరుకుంటారు. ఆ త్వరాత సిఎం జరగబోయే సదస్సుకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. 10.15 గంటలకు సీఎం జగన్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును లాంఛనంగా ప్రారంభిస్తారు. వివిధ దేశాలకు చెందిన అంబాసిడర్స్ ప్రముఖ పారిశ్రామిక వేత్తలు రానున్నారు. రాబోయే ప్రముఖుల అందరి సమక్షంలో ఇనాగురల్ సెషన్ శుక్రవారం 2గంటలకు ఉంటుందవి. అదేవిధంగా రేపు కొన్ని ఎంవోయూలు చేయడానికి నిర్ణయించుకున్నాం. ఇక్కడ ఏర్పాటు చేసిన 150పై చిలుక స్టాల్స్‌కు సంబంధించిన ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కర్‌తోపాటుగా సిఎం జగన్ ప్రారంభిస్తారు. ఎంపిక చేసిన 14కీలక రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణ కార్యక్రమం ఉంటుంది. ఇందుకు సంబంధించి సెక్టరల్ సెషన్స్ కూడా జరగనున్నాయి. ఈసందర్భంగా పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం జగన్ వారితో బ్యాక్ టూ బ్యాక్ మీటింగ్ లో పాల్గొంటారు. అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

**పెట్టుబడుల ద్వారా అధిక ఉద్యోగాల కల్పనే లక్ష్యం**

సిఎం జగన్ అంటె క్రెడిబిలిటీ వారి నాయకత్వం పెట్టుబడిదారులకు సహకరిస్తుంది అనే నమ్మకాన్ని రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలకి కల్పించాలనున్నామని తెలిపారు. రాష్ట్ర ఎకానమీని అభివృద్ధి అంతేకాకుండా యువతకు ఉపాధి కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వివరించారు. 46దేశాల ప్రముఖులు వచ్చేస్తున్నారు. 8నుంచి 10మంది అంబాసిడర్స్ కూడా వస్తున్నా రని వారికి శుక్రవారం సాయంత్రం 7గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తర పున అందరికీ విందు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. డెలిగేట్స్‌కు ≫2

# 14న కేబినెట్ సమావేశం

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ఈ నెల 14వ తేది ఉదయం జరుగుతుంది. అదే రోజు నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో సిఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగే మంత్రి మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. సిఎం జగన్ తాత్కాలికంగా విశాఖ పట్టణం ఏర్పాటు చేసే మజిలీ కార్యాలయం నుంచి తన కార్యకలపాల నిర్వహణకు సంబంధించి మంత్రి మండలిలో తీర్మానం ఆమోదించే అవకాశం ఉంది.మార్చి 17న అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబోయే బడ్జెకు సంబంధించిన వివిధ కీలకంశాలపైన మంత్రి మండలిలో చర్చ జరుగుతుంది. పరిపాలనా వికేంద్రీకరణకు సంబంధించి చర్చ జరుగుతుందనే కథనాలు వెలుగులోకి వచ్చినా అలా జరిగే అవకాశం లేదంటున్నారు.విషయం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం లేదంటున్నారు.

రాష్ట్రంలో కొత్తగా ఆరు మండలాలు ఏర్పాటు 2లో

## ఇసి నియామకంలో

# సిజెఐకి చోటు



## ఎన్నికల కమిషనర్ల ఎంపికలో పారదర్శకత అవసరమన్న 'సుప్రీం'

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్లను ఏకపక్షంగా నియమిస్తున్న కేంద్రానికి సుప్రీంకోర్టు గురువారం భారీ షాక్ ఇచ్చింది. కేంద్రం ఇలా ఎన్నికల కమిషనర్లను నియమించడం సరికాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయాలని ఆదేశించింది. ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాతో ఎన్నికల కమిషన్లను రాష్ట్రపతి నియమిస్తారని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో వెల్లడించింది. పార్లమెంటు ఎన్నికల కమిషనర్ల నియామకంపై ఓ చట్టం చేసే వరకూ ఈ విధానం అమల్లో ఉంటుందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. ఎన్నికల ప్రక్రియను మరింత మెరుగు పరిచేందుకు సుప్రీంకోర్టుకు ముందుకు వచ్చే ఏ సలహా అయినా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును చదివిన జస్టిస్ కెఎం జోసెఫ్ ప్రకటించారు.

దేశంలో ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని కేంద్రం ఏకపక్షంగా చేపట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ్ బోస్, జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ సీటీ రవికుమార్‌తో కూడిన ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమగ్రంగా విచారణ జరిపింది. తాము నిష్పక్షపాతంగానే కమిషనర్లను ఎంపిక చేస్తున్నట్లు చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అంతే కాకుండా దేశంలో ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కలిగించాలంటే ఎన్నికల కమిషనర్ల నియామకంలో ప్రధాని, విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితోకూడిన ముగ్గురు సభ్యుల ≫2

అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంపై నిపుణుల కమిటీ
జస్టిస్ సప్రే నేతృత్వంలో ఆరుగురు సభ్యుల బృందం 2లో

# అమరావతి విచారణ 28నే

## ముందుగా జరపలేం- సుప్రీంకోర్టు

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసుల విచారణను ముందుగా ప్రకటించినట్లు మార్చి 28నే విచారణ చేపడతామని భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) స్పష్టం చేసింది.అంతకన్నా ముందుగా విచారణ జరపలేమని తెల్చి చెప్పింది. ఎపి రాజధాని అమరావతి వ్యవహారంలో కేసుల విచారణ త్వరగా పూర్తి చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదుల మరోసారి విజ్ఞప్తి చేసారు.ఈ నేడు ఈ అంశాన్ని విచారించన జస్టిస్ కేఎం జోసెఫ్ ధర్మాసనం తోసిపుచ్చింది. ఇది వరకు ప్రకటించినట్లే మార్చి 28నే విచారణ చేపడతామని స్పష్టం చేసింది.విచారణకు 28వ తేది ఒక్కటే సరిపోదని, మార్చి 29,30న కుడా విచారించాలన ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. మార్చి 29,30తేదీలు బుధ,గురు వారాలని నోటీసులు ఇచ్చిన కేసులను ఆ తేదీల్లో విచారణ జరపరాదని ధర్మాసనం తెలిపింది.ఈ అంశంపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్కులర్ ఉందని గుర్తుచేసింది. ఆ రెండు రోజుల్లో విచారణ తన చేతుల్లో లేదని, ఆ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాత్రమే నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ కేఎం జోసెప్ తెలిపారు.అమరావతి రాజధాని కేసు చాలా పెద్దదని అన్ని అంశాలను పరిశీలించి తీర్పు ఇవ్వాల్సి ఉంటుందని ఈ సందర్భంగా జస్టిస్ జోసెప్ అన్నారు. అలా చేస్తేనే సార్ధకత ఉంటుందన్నారు.దీనిలో రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్నామన్నారు.అంతకు మించి ఈ కేసులో ఇంకేమీ వ్యాఖ్యానించలేనని చెప్పారు.తమ విజ్ఞప్తిన సిజెఐ ముందు ప్రత్యేకంగా ప్రస్తావించేందుకు అనుమతివ్వాలని ఎపి ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరగా ధర్మాసనం నిరాకరించింది.అమరావతి కేసులను విచారణ జాబితాలో త్వరగా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది నిరంజనరెడ్డి గత సోమవారం జస్టిస్ కేఎం జోసెప్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం మార్చి 28న విచారణ చేపడతామని స్పష్టం చేసింది.అయితే ప్రభుత్వం తరపు న్యాయవాదులు మరోసారి కేసులు అంతకన్నా ముందుగా త్వరగా విచారించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు భారత అత్యున్నత న్యాయస్థానం కోరారు.అందుకు భారత అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదు,మార్చి 28నే విచారణ జరుగుతుందని స్పష్టం చేసింది.

# పిడిఎస్ కమాండ్ కంట్రోల్ భేష్

## ప్రశంసించిన కేంద్రం : మంత్రి కారుమూరి



**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పిడిఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ వ్యవస్థకు కేంద్రం ప్రశంసలు లభించాయి,ఈ వ్యవస్థ ద్వారా అనుహ్య ఫలితాలను, పౌరసరఫరాల విభాగంలో పురోగతిని సాధిస్తున్నందుకు అభినందించి.ఈ విషయాన్ని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు, జియో ట్యాగ్ సిస్టం ద్వారా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చేసినట్లు తెలిపారు.స్మార్ట్ పిడిఎస్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు.రైస్ మిల్లులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, బియ్యం రీసైకిల్ కాకుండా చేస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోలు డబ్బులు మూడు రోజులలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఈ రూ.1,702 కోట్ల పాత బకాయిలు చెల్లింపునకు కేంద్రం అంగీకారం తెలిపింది.ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతుల ఎటువంటి సమస్యలు ఎదురైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ధాన్యం రైతులకు బకాయిల కింద నిన్న రూ.1,611.27 కోట్లు విడుదల చేసామని తెలిపారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 6,731.40 కోట్లు విలువైన 32.96లక్షల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు.అందుకుగాను తాజాగా విడుదలచేసిన మొత్తాలతో కలిపి రూ.6,483.97 కోట్లును చెల్లించామన్నారు.

ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి బకాయిల చెల్లింపులో ఆలస్యం జరుగడం లేదన్నారు.రైతులకు నిర్దిష్ట వ్యవధిలోనే వారు విక్రయించిన ధాన్యానికి నిధులు చెల్లిస్తున్నట్లు తెలిపారు.గోనే సంచులు, హమాలీ, రవాణాచార్జీలకింద మొత్తం రూ.91.26 కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. వీటిలో రూ.79.68 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసామని తెలిపారు.కేరళ కోసం జయ బొండం బాయిల్డ్ రైస్‌కు కేంద్రం 5లక్షల మెట్రిక్ టన్నులు ఆర్డర్ ఇచ్చింది.ఒక లక్ష అంత్యోదయ కార్డులు మంజూరు కేంద్రం ఒప్పుకుంది.రైతులకు ధాన్యం డబ్బులు ఎప్పటికప్పుడు ఇస్తున్నట్లు మం త్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. రేషన్ కార్డుపై రెండు కిలోల గోధుమ పిండి కుడా ఇస్తున్నామన్నారు. వచ్చే రెండు నెలల్లో జొన్నలు, రాగులు కుడా పీడీఎస్ కింద సరఫరా చేస్తామ న్నారు. పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ జరగకుండా దాడులు చేస్తున్నామన్నారు, రేషన్ కార్డులు తొలిగించడం, పార్టీలు, కులాలు చూడకుండా పథకాలు ఇస్తున్నామన్నారు. పౌరసరఫరాల విధానంలో నూతన సంస్కరణలకు సీఎం జగన్ సూచనలకు అనుగుణంగా అమలు చేస్తున్నామ న్నారు.ఎటువంటి అవినీతి, అవకతవకలు లేకుండా వ్యవస్థను పారదర్శకంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఇటీవల మంత్రిమండలి సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ పనితీరును ప్రశంసించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు.

కాంగ్రెస్ ఉన్న ఉమ్మడి కూటమితోనే గెలుపు: స్టాలిన్ 5లో



## టిడిపి ఎంఎల్‌సి

# బచ్చుల అర్జునుడు కన్నుమూత

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నాయకుడు,ఎంఎల్‌సీ బచ్చుల అర్జునుడు(67) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు.కొంత కాలం నుంచి హృదయ సంబంధ వ్యాధితో బాధపడుతున్న అర్జునుడి ఆరోగ్య పరిస్థితి జనవరి నెలాంతంలో బాగాక్షిణించింది. అయితే వైద్య సహకారంతో కొంత వరకు కొలుకు న్నారు. విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందారు. తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడైన బచ్చుల అర్జునుడు దాదాపు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో క్రియాశీలకంగానే ఉంటున్నారు.1995 నుంచి 2000 వరకు ఆయన పిఏసిఎస్ అధ్యక్షునిగా ఉన్నారు.అంతకు ముందు ఆయన పార్టీలో పలుపదవులు నిర్వ ≫2

వార్త

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.

-అబ్రహాం లింకన్

# పాత్రధారులు కాదు సూత్రధారులే కీలకం


చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారోకానీ మారిన కాలమానపరిస్థితులకు ఇది అక్షరాల నిజమనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలావున్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలెన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. దేశంలోకి అడుగుపెట్టకుండా ఈ మహమ్మారిని కట్టడి చేసేందుకు యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండు టన్నులు కాదు వేలాది టన్నులు మాదక ద్రవ్యాలు తరలివస్తుండడం ఆందోళన కలిగిస్తున్నది. అప్పుడప్పుడు ఈ మత్తు పదార్థాలు పట్టుబడుతున్నా బాధ్యులపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతున్న దాంట్లో వందో వంతు కూడా పట్టుబడడం లేదని అనధికారవర్గాలు అంటు న్నాయి. గత యేడాది ఢిల్లీ, ముంబాయి, చెన్నై, బెంగళూరు, గోవా, తదితర నగరాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ వెయ్యి కోట్లకుపైగా ఉంటుందని అంచనా. అంతకు ముందు యేడాది ఏప్రిల్‌లో కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. ఏదో వ్యూహం ప్రకారం వల పన్ని పట్టింది కాదది. నావికా దళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో బయటపడుతున్నది. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాలను పంపిణీ చేస్తున్న బాగోతం అసొంలో తరచుగా వెలుగుచూస్తున్నది. పంజాబ్, గోవా, మహా రాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ముంబాయి మహానగరం కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ కూడా అంగీకరించక తప్పడం లేదు. అధికారుల కళ్లుగప్పి ఎన్ని వందల టన్నుల మాదక ద్రవ్యాలు తరలివస్తున్నాయో అంచనాలకు అందదు. ఇక గంజాయి దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగవుతున్నది. అప్పుడప్పుడు ఎక్సైజ్ శాఖ దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు,మూడు నెలల్లో యధావిధిగా సాగులోకి తెస్తున్నారు. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న అమాయక రైతు కూలీలు ముఖ్యంగా గిరిజనులు ఈ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. కొన్ని గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు చేయడం నేరమనే విషయం కూడా వారికి పూర్తిగా అవగాహన లేకుండాపోయింది. ఇటు గంజాయి సాగు కానీ అటు అత్యంత విలువైన మాదక ద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతు న్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టు కోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపా రాన్ని యధావిధిగా కొనసాగించుకుంటున్నారు. మాదక ద్రవ్యాలు అఫ్ఘానిస్థాన్ నుండి ఆఫ్రికా దేశాల మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. ఈ సరఫరా ముఠాల కదలికలపై నిఘావేసి నియంత్రించాల్సిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసు తదితర ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ఈ మత్తు పదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఈ మత్తుపదార్థాల వాడకం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల కాలంలో హైదరాబాద్‌తోపాటు విశాఖపట్నం, గుంటూరు, అనంతపూర్, తదితర నగరాలు, పట్టణాలతోపాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో కూడా ఈ వ్యాపారం జోరందుకున్నట్లు సమాచారం. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారు. ఈ మత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు తల్లిదండ్రులు పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. బయటకు చెప్పుకోలేం. అలా మాన్పించే ప్రయత్నం కోసం డాక్టర్ల దగ్గరికి వెళ్లకుండా ఉండలేం. ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. గతంలో ప్రజాప్రతినిధులు ఒకరు ఈ విషయాన్ని ఆ జిల్లా సూపరిండెంటెండ్ దృష్టికి కూడా తీసుకువెళ్లారు. కొన్ని నగరాల్లో సిగరెట్లలో మాదకద్రవ్యా లను నింపి అమ్ముకుంటున్నారు. ఈ జాడ్యం రానురాను పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులనే కాదు సూత్రధారులను కూడా పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

> నియంతృత్వంతోసహా ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.



న్యూమాన్

> ప్రజాస్వామ్యానికి ఒక వ్యవస్థ, కొన్ని నిబంధనలు ఉన్నప్పటికీ వ్యక్తి స్వేచ్ఛ దాని ప్రాణవాయువు.



చార్లెస్ ఇవాన్స్ హ్యూస్

## ప్రజావాక్కు



### టెకీలకు నివాస భద్రత కల్పించాలి

ఆర్థికమాంద్యం కారణంగా విదేశాలలో ఉద్యోగాలు కోల్పోయిన టెకీలను దేశంకూడా వదిలిపొమ్మని కంపెనీలు ఉత్తర్వులు ఇస్తున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే వేలాది మంది తమకు నివాస భద్రత కల్పించాలని భారతీయ రాయబార కార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు. వీరందరి జీవిత భద్రతదృష్టిలోఉంచుకొని హెచ్1బి(నిపుణఉద్యోగులు) వీసాల మీద వెళ్లిన వారిని మరికొంతకాలం అమెరికాలో కొనసాగనిచ్చేలా వీసానిబంధనలు సవరించాలంటూ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినట్లే ఇతర దేశాలలో ఉన్ననిబంధనలకు అనుగుణంగా ఆయా దేశాధినేతలపై ఒత్తిడి తీసుకువచ్చి భారతీయులకు జీవిత భద్రత కల్పించాలి. అమెరికన్ టెక్‌కంపెనీలు తక్కువ వేతనాలకు ఎక్కువగా శ్రమించి ఫలితాలను సాధించి పెడతారనే కారణం మీదనే మన నిపుణ విద్యావంతులకు ఉద్యోగాలిస్తున్నాయి. వీరు కట్టే పన్నులతో ప్రభుత్వ ఆదాయం విశేషంగా పెరుగుతుందని తెలిసి అమెరికా వీరికి వీసాలు ఇస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### లాలూచీ రాజకీయం మాటేమిటి?

ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అంటూ ముఖ్యమంత్రి తరచూప్రతిపక్షాలకు సవాల్‌విసరడం పరిపాటిగా మారింది. ప్రజాస్వామ్యంలో ఎవరి వ్యూహాలు వారికి ఉంటాయి. వైకాపా పక్కరాష్ట్రంలో పాలన చేస్తున్న బిఆర్‌ఎస్ కేంద్రంలో పాలన చేస్తున్న బిజెపితోలాలూచీ రాజకీయాలు చేయడం అందరికీ తెలిసిన విషయమే. అంత దమ్ము, ధైర్యం ఉంటే రాష్ట్రప్రయోజనాల కోసం ఏఒక్క అంశంపైనా అటు కేంద్రంతోకానీ తెలంగాణ రాష్ట్రంతోకానీ పోరాడిన దాఖలాలులేవు. వైకాపాదివాళాకోరు,పిరికిపంద రాజకీయాలతో రాష్ట్రం ఎంతో నష్టపోతున్నది. మా వెంట్రుకలు ఎవరూ పీకలేరంటూ ఈ వ్యర్థ ప్రేలాపనలు ఎందుకు?.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు ప్రజలను నిర్బంధంగా తరలించడం సబబుకాదు. తెనాలి సభకు ఇలా తరలించినవారు ఎండ వేడిమికి తట్టుకోలేక వెనుదిరిగితే పోలీసులు గేట్లు వేయడం, ఆపైనగోడలు దూకిన పలువురు మహిళలు గాయాలపాలవడంచాలా బాధాకరం. నేతలపై అభిమానం ఉంటే ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలే తరలివస్తారు. నిర్బంధంగా తరలిస్తే పర్యవసానఫలితాలు వికటించడంతప్పితేప్రయోజనం శూన్యం!

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### గవర్నర్ కట్టడి చేయాలి!

రాష్ట్ర రాజధాని విషయం న్యాయస్థానాల్లో విచారణ దశలో ఉండగా ముఖ్యమంత్రి, మంత్రులు ఇంకా అనేకమంది అధికార పార్టీ నేతలు పరస్పరవిరుద్ధ ప్రకటనలతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. తాజాగా తిరుమల తిరుపతిదేవస్థానం పాలకవర్గ అధ్యక్షుడు వై.వి.సుబ్బారెడ్డి విశాఖే రాష్ట్రరాజధాని అని ప్రకటించారు. కొద్ది రోజులక్రితం ప్రభుత్వ సలహాదారు మూడు రాజధానులకుకట్టుబడి ఉన్నామనిచెప్పారు. అసలు శాసన మండలికి ఎన్నికలు జరుగుతున్న సమయంలో న్యాయస్థానంలో ఉన్న అంశంపై ఇలా ప్రకటనలు చేయవచ్చా? ఓటర్లను ప్రభావితం చేయడానికి దురుద్దేశపూరితంగా ప్రాంతానికి ఒక రకంగా ప్రకటనలు చేస్తున్నారు. వీరికున్న స్థాయి, అధికారం ఏమిటి? రాష్ట్ర గవర్నర్ రాష్ట్రంలో రాజ్యాంగ పరిమితికి లోబడి పాలన జరిగేలా గట్టి చర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాఠశాలల్లో విషవాయువులా?

బాలికల విద్యను అడ్డుకోవడమే లక్ష్యంగా ఇరాన్ రాజధాని టెహ్రాన్, అర్దాబిల్ నగరాలలోని బాలికల పాఠశాలల్లో గుర్తు తెలియని వ్యక్తులు విషవాయువులు ప్రయోగిస్తున్నట్లు వార్తలు రావడం ఆందోళనకలిగిస్తుంది. ఇరాన్ పాఠశాలల్లో గత మూడు నెలలుగా విషవాయు ప్రయోగాలు జరుగుతున్నాయి. మొదట్లో ఈ ఘటనలను పుకార్లుగా తోసిపుచ్చిన ఇరాన్ విద్యాశాఖ అధికారులు ఇప్పుడువాటిని ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులుగా పేర్కొంటున్నారు. ఈవిషవాయువులు పీల్చిన వందలాది మంది విద్యార్థులు శ్వాస పీల్చడంలో ఇబ్బందులు, తలనొప్పి, గుండెదడ, నీరసం వంటి లక్షణాలతో ఆస్పత్రులు పాలవుతున్నారు. దీంతో బాలికల్లో ఆందోళన నెలకొని పలు పాఠశాలల్లో హాజరుశాతం పూర్తిగా తగ్గిపోయింది. దోషులను గుర్తించి శిక్షించాలని తల్లిదండ్రులు ఆందోళనచేస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మేకూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీమోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలోకూరగాయలు కొన్నా ఎనిమిదివందల గ్రామాలు వస్తున్నాయి. వారు పెట్టే తూకం బాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

**వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచి నీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవేప్రధానం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈదినోత్సవం తెలియ చేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతోపాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.**



రామకిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం, ప్రతి సంవత్సరం మార్చి 3న నిర్వహించబడుతోంది. అంతరించిపోతున్న అడవి జాతుల సంరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2013 మార్చి 3 నుండి 14వరకు బ్యాంకాక్‌లో జరిగిన జనరల్ అసెంబ్లీ 16వ సమావేశంలో ప్రపంచ అడవి జంతుజాలం, వృక్షజాలం గురించి వేడుకలు జరుపుకునేందుకు, అవగాహన పెంచడానికి మార్చి 3ను ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా పేర్కొనడం జరిగింది. 2013 డిసెంబరు 20న జరిగిన ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దాని 68వ సెషన్ తీర్మానంలో మార్చి 3న ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవాన్ని ప్రకటించింది. వన్యప్రాణుల అంతర్గత విలువను, పర్యావరణ, జన్యు, సామాజిక, ఆర్థిక శాస్త్రీయ, విద్యా,సంస్కృతిక, వినోద అభివృద్ధికి, మానవశ్రేయస్సు కోసం వివిధ కార్యక్రమాలు చేయాలని తీర్మానించింది. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతుజాతులు కనుమరుగైపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆ వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న నేపథ్యంలో వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతి యేటా అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుతున్నాయి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం మనప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు, వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్దఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణులు జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కులు 102 ఉన్నాయి. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. భారతదేశంలో వన్యప్రాణి సంరక్షణ కోసం 1972లో చట్టం ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణచట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ




నేడు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

చట్టం ప్రకారం వన్యప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా వీటిల్లో 28 టైగర్ జోన్స్‌ఉన్నాయి. అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో వేటగాళ్ల చేతిలో చిరుతలు బలైపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకుపైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడువేలకు పడిపోయిందంటే అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంభించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకుముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. ఖచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యూలర్ బయాలజీ (సీసీఎంబి) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వశతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్షపైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891పులులు ఉండగా వాటిలో 2226 మనదేశంలోనేఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మనదేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్నమొత్తం పులుల్లో 70 శాతం పైగా మనదేశంలోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాతపడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాతపడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా 74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. 2006లో పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. భారతదేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు,శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతుజీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రానురాను కరుమరుగైపోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచి నీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవేప్రధానం. మానవుడికి, జంతువులకు మధ్యఉన్న అవినాభావ సంబంధాన్ని ఈదినోత్సవం తెలియచేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతోపాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ●

# చైనా, అమెరికాతో భారత్ దౌత్య సంబంధాలు!

డాక్టర్ కె.ఆసయ్య ఐఏఎస్


చైనా, అమెరికా దేశాల మధ్య ఇండియా క్లిష్టమైన పాత్రను ఎదుర్కొంటుంది. నేడు ప్రపంచ దేశాలన్ని కొవిడ్–19 అరిష్టం తరువాత పలు దేశాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఇండియాలో కూడా కొవిడ్–19 వలన చనిపోయిన వారి సంఖ్య ప్రభుత్వ లెక్కల కంటే రెండింతలు ఉంటుంది. చనిపోయిన వారందరూ దేశ సంపదను సృష్టించే కార్మికులే. ఇదే అదనుగా తీసుకొని వ్లాదిమిర్ పుతిన్ తన 'ఐక్య రష్యా' సమస్యలతోపాటు నాటో దేశాల ఆధిపత్యాన్ని యూరేషియాలో తగ్గించాలని చైనా అండతో ఉక్రెయిన్ మీద దాడి చేయడం దానికి నాటో దేశాలకు సప్లయిలను నియంత్రించాలని నిర్ణయించి ఫిబ్రవరి 24 ,2022న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రకటించింది. అప్పటికే ఉక్రెయిన్ నాటో ఉత్తర అట్లాంటిక్ వ్యవస్థలో సభ్యత్వానికి దరఖాస్తు చేసింది. దానితో ఉక్రెయిన్‌ను అమెరికా పాశ్చాత్య, నాటో దేశాలు సమర్థించగా ఉక్రెయిన్ రష్యాను ధీటుగా ఎదుర్కొంది, ఎదుర్కొంటున్నది. ఈ రష్యా–ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాలు అడ్డంగా రెండుగా చీలిపోయాయి. రష్యాను చైనా, ఉత్తరకొరియాలు మద్దతు తెలుపుతుండగా ఉక్రెయిన్‌కు అమెరికాతోపాటు నాటో, బ్రెక్జిట్ దేశాలు మద్దతునిస్తున్నాయి. ఇప్పటికే సంవత్సరం నుండి సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం లక్ష బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఐరోపాలో 35 దేశాలు ప్రత్యక్షంగా ఈ యుద్ధం వలన నష్టాలను ఎదుర్కొంటున్నాయి. వాటిలో ముఖ్యంగా ఇంధనం కొరత, ఆహారపు కొరత, విద్యుత్ కొరత, వినియోగదారుల వస్తువుల కొరతలను ఎదుర్కొంటున్నాయి. ఉక్రెయిన్ ఐరోపా దేశాలకు గోధుమ ఎగుమతులు, విద్యుత్ అమ్మకాలు తగ్గిపోయాయి. ఈ స్థితిలో ఇండియా వ్యూహాత్మకమైన రష్యా సంబంధాలను కొనసాగిస్తూ చమురు దిగుమతులను గతంలో కంటే అధికంగా దిగుమతి చేసుకొంటూ చాలా సేఫ్ దౌత్యాన్ని నడుపుతుంది. ఈ పరిస్థితులను అదనుగా తీసుకొని ఇండియా, అమెరికాను సమర్థించుతూనే రష్యాతో స్నేహంనడుపుతున్నదని ఎంచి అమెరికా, ఇండియాల మధ్య పొరపచ్చలు తేవాలని చైనా ప్రయత్నించి విఫలయింది. అలాకాకుండా జిన్‌పింగ్ చైనా ఆధిపత్యాన్ని ఇండియా సరిహద్దులతో చాటుకోవాలని 2019 నుండి ప్రయత్నిస్తుంది. డొక్లామ్ సంఘటనలు, బి.ఆర్.ఓ నేపాల్ సరిహద్దు ప్రాంతంలో రవాణాకు రోడ్డు నిర్మించుట, టిబెట్ అధినేత దలైలామాకు ఇండియా ఆశ్రయం కల్పించడం ఇండియాలో సరిహద్దు రాష్ట్రం అయిన అరుణాచల్‌ప్రదేశ్‌లో యురేనియం నిల్వలు లభించడంతో వాటిపై కన్నువేసి అరుణాచల్‌ప్రదేశ్ కూడా చైనా భాగమని క్లెయిమ్ చేస్తూ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సందర్శనను కూడా తప్పుపట్టింది. బిజెపి ప్రభుత్వం 2019లో అధికారంలోకి రావడంతో చైనా, ఇండియా సరిహద్దులు 3,900 కిలోమీ వివాదాస్పదం చేసింది. ఇండియా, చైనా సైన్యం ప్రత్యక్ష ఘర్షణలకు పాల్పడగా ఇండియా సైన్యం 25 మంది చనిపోయారు. అప్పటి నుండి ఇండియా మైండ్ సెట్‌ను అమెరికాకు మద్దతు కాకుండా డైవర్ట్ చేసింది. అమెరికా ఇండియా, చైనా నుండి పూర్తి రక్షణ కల్పించడానికి క్యాడ్ ఒప్పందం, ఆసియా పసిఫిక్ దేశాల సమన్వయ సంఘాన్ని ఏర్పరిచింది. ఆ తరువాత సభ్యులను పెంచింది. అమెరికా అఫ్ఘానిస్థాన్‌ను వదలిపోతున్నప్పుడు అఫ్ఘాన్ అభివృద్ధి పథ కాలు, ప్రాజెక్టులు ఇండియాకు అప్పగించింది. దీంతో అమెరికా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఖండిస్తూ ఆర్థిక ఆంక్షలు విధిస్తే ఇండియా, అమెరికాకు మద్దతు తెలుపకుండా తటస్థ వైఖరి అవలంబించింది. పలుసార్లు ఇండియాను అమెరికా హెచ్చరించినా రష్యా నుండి ఆయిల్, పెట్రోలియం ఉత్పత్తునలు దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇది ఏకైక అగ్రరాజ్యాన్ని ధిక్కరించినట్లు అవుతుంది. గత సంవత్సరం పలు ప్రతిపాదనలు రష్యాను ఖండిస్తూ చేసిన ఇండియా మాత్రం ఒక్కసారే అమెరికాను సమర్థించింది. ఇది అవగాహనలేని దౌత్యం అవుతుంది. చైనా ఇండియాపై దాడిచేస్తే అమెరికా కాకుండా ఎవరు ఇండియాను ఆదుకుంటారు అనే మీమాంస విదేశాంగ విధానంలో తలెత్తుతుంది. ఏ విధంగా చూసినా రష్యా, ఉక్రెయిన్ యుద్ధసెగలు ఇండియాను కూడా తాకి ద్రవ్యోల్బణం రూపాయి విలువ తరుగుదల, ఉగ్రవాద దాడులు పెరుగుతాయి. కానీ ఎలాంటి పరిస్థితులను అయినా ఇండియా ఎదుర్కోగలదు. కనుక అమెరికా అగ్రరాజ్యానికి దగ్గరగా ఉంటూ తన స్థితి కాపాడుకోవాలే తప్ప వ్యతిరేక ధోరణులు అవలంబించరాదు. ఇండియా సరిహద్దులను కాపాడుకుంటూ అన్ని దేశాల మధ్య స్నేహ దౌత్యాన్ని నడపాలి. ●

# నేర ప్రవృత్తికి అడ్డుకట్ట వేయలేమా?



ఐ.ప్రసాదరావు

ఇటీవల కాలంలో హత్యలు, ఆత్మహత్యలు సమాజాన్ని వెంటాడుతున్న అతి ప్రధానమైన సమస్యలుగా మన ముందు కనపడుతున్నాయి. దీనికి ప్రధాన కారణాలుగా శారీరక మానసిక ఉద్రేకాలు, ఆర్థిక కుటుంబ కారణాలు అనిగ్రహించాలి. దీనికి తోడు సామాజిక మాధ్యమాలు, వివిధ వెబ్‌సైట్లు, మద్యం, మత్తుపదార్థాలు, చదువుతున్న హైస్కూల్ విద్యార్థుల స్థాయి నుంచి పండు ముదుసలి వరకు ఈ హత్యలు, ఆత్మహత్యలు పెరుగుతూ, ఈసమాజం ఎటుపోతోందో అనే ఆందోళన కలిగిస్తుంది. ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్య చేసుకోవడం, చిన్నచిన్న ఉద్రేకాలకు హత్యలు చేసే సంస్కృతి పెరగడం వలన సమాజంలో నేర ప్రవృత్తి పరవళ్లు తొక్కుతోంది. ఇది అత్యంత ప్రమాదకరమైనదిగా ఆదిలోనే గుర్తించి నివారణా చర్యలు కుటుంబ స్థాయి తల్లిదండ్రుల నుంచి సమాజంలో ఉపాధ్యాయులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలపైనా ఈ బాధ్యతను గుర్తెరగాలి. ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో వైయిక్తిక కుటుంబాలు పెరగడం, తల్లిదండ్రులు తమ ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో మునిగిపోవడం వల్ల తమ పిల్లలకు సరైన మానసిక ఆరోగ్యం కల్పించకపోవడంతో పిల్లలు ఒంటరిగా ఉండటం, ఇతరులతో సావాసంచేయడంతో కొన్నిరుగ్మతలకు లోనవుతున్నారు. ముఖ్యంగా చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారు. పిల్లలను ఆర్థికపరంగా మంచి స్థితిలో ఉంచడానికి చిన్నప్పుడు నుంచే చదువు పేరుతో హాస్టల్లో చేరిపించుటచే విద్యార్థి దశలోనే కుటుంబ సభ్యులకు దూరం ఉండటవలన శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. భవిష్యత్తులో ఏమైనా సమస్యలు వస్తే, ధైర్యంగా ఎదుర్కోవాలి అనే భావన అందరిలో రావడానికి బదులు, ఆత్మహత్య అనే పిరికితనం చర్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు హింస, పోర్న్‌సైట్లు, మాధ్యమాల్లో సంచరిస్తూ అనేక హత్యలు చేస్తున్నారు. తనకు కావలసిన రీతిలో ఏదైనా లభ్యం కాకపోతే ఎంతటికైనా దిగజారే స్థితిలోకి వెళుతున్నారు. యాసిడ్ దాడులు, చివరికి శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా కట్ చేసే భయంకరమైన పరిస్థితిలో ఉంటూ, నరకాసురులు వలే మగవారు ఆడవారు కూడా తయారు అవుతూ ఉండటం అత్యంత భయంకరమైన నిజాలు. ఇటీవల అనేక నేర దర్యాప్తు సంఘటనలలో ఇటువంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా అక్రమ సంబంధాలు, వివాహేతర సంబంధాలు పెచ్చుమీరుతున్నాయి. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన నేటి తరుణంలో ఈ అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా విరాజిల్లుతోంది. దీనికి తోడు టి.వి సీరియల్స్, వివిధషోలు అనేక కుటుంబాలు, వ్యక్తుల మీద తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ప్రతీ అంశంలో మంచి చెడులు ఉంటాయి. దానిలో మంచి తీసుకుని ముందుకు సాగాలి. కానీ నేడు చెడుఅంశాలతో ముందుకు సాగుతున్నారు. ఇది ప్రమాదకరం. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచడం పట్ల ఎక్కువ శ్రద్ధవహించాలి. వారి అలవాట్లు, స్నేహాలు, వాళ్లుచూసే వెబ్‌సైట్ల మీద దృష్టి సారించాలి. రైతులు, డాక్టర్లు ఇతర అనేక



రంగాల వారు కూడా ఇటీవల కాలంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆర్థిక, కుటుంబ కారణాల వలన ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా సమాజంలో ఫాల్స్ ప్రిస్టేజ్ అనే జాడ్యం ప్రభలిపోతున్నది. జీవితం అంటే విలాసవంతమైన సౌకర్యాలు, కారులు,బంగళాలు అనే విపరీతమైన క్రేజీ చాలామందిలో ఉద్భవించింది. దీంతో ఆర్థికపరమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో అనేక అవినీతి,అక్రమ సంపాదనకు దారిలో ప్రయాణం చేయడం జరుగుతుంది. తాజాగా అదానీ బండారం బట్టబయలు అయింది. ఇక మనదేశంలో ఎక్కువ మంది రైతులు గత దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వాల నుంచి సరైన భరోసాలేక, ప్రకృతి వైపరీత్యాలు వలన ప్రతీ సంవత్సరం అనేక వేలమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేశానికి వెన్నెముక రైతులు అని చెప్పే ప్రభుత్వాలు వారికి సరైన అండదండలు కల్పించడం లేదు. ఇక కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ అధ్వాన్నంగా తయారైంది. కల్తీ విత్తనాలు ఎరువులు, పురుగు మందులు వంటివి రైతులను నిట్టనిలువునా ప్రతీసారి ముంచేస్తున్నాయి. ఇక దేశంలో రాష్ట్రంలో వైద్య కళాశాలలో, ఆస్పత్రిలో చాలినంత మంది వైద్యులు, ఇతర సిబ్బంది లేకపోవడంతో ఉన్నవారిపై ఎక్కువ ఒత్తిడి పెరుగుతుంది. చదువుకుంటున్న మెడికోలతోనే వైద్యం అందించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కరోనా కాలంలో మనం చూశాం. ఇక ఆస్పత్రిలో, వైద్యకళాశాలలో తగినన్ని బోధన సిబ్బంది లేకపోవడం, మౌలిక సదుపాయాలు లేకపోవడం గమనార్హం. అలాగే ఇటీవల విద్యారంగంలో కూడా ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడి పెరుగుతుంది. దీంతో కూడా కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అలాగే సామాజిక అసమానతల వల్ల కుల,మత, జాతి, లింగ ప్రాంతీయ అసమానతల వల్ల ఆత్మహత్యలు, నేరప్రవృత్తి పెరగడానికి కారణం అవుతున్నది. మహిళల్లో పోషకాహారలోపం, శారీరక మానసిక అనారోగ్యాలు కూడా ఆత్మహత్యలకు కారణం అవుతుంది. ఇలా సమాజంలో ఉన్న అన్నిరంగాల్లో, వర్గాల్లో ఈహత్యలు, ఆత్మహత్యలు నేర ప్రవృత్తి పరవళ్లు తొక్కుతోంది. దీనికి ఇకనైనా చెక్ పెట్టాలి. ముఖ్యంగా కుటుంబస్థాయి నుంచి చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు, విద్యావైద్య రంగాలకు ప్రాధాన్యత కల్పించాలి. ఉచితాలు కంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రతీ వ్యక్తి ఈ సమాజంలో ఉన్నతంగా జీవించాలి అంటే భారత రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య మౌలిక సామ్యవాద విధానాలకు అనుగుణంగా పరిపాలన అందించాలి. విద్వేష ప్రసంగాలు,సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు కట్టడి చేయాలి. శారీరక మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తి అయితే నేటికీ అందరికీ విద్య,వైద్యం అందని ద్రాక్షగా ఉన్నది. సమాజంలో అనేక అసమానతలు మనవెంటే ప్రయాణం చేస్తున్నాయి. ఇకనైనా విడనాడాలి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీ పెరుగుతున్నాయి. అని, జిడిపి, జిఎస్టీ పెరుగుతున్నాయి అని ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపుదిద్దుకుంది అని అనేక అంతర్జాతీయ సంస్థలకు అధ్యక్ష బాధ్యతలు వహిస్తున్నదని సంబరపడుతున్న నేపథ్యంలో వాస్తవంగా భారత ప్రజల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరిస్థితులు ఎలాఉన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలి. నేటికీ మూడు పూటలా తిండిలేని స్థితిలో అనేక మంది ఉన్నారు. కనీసం అందరికీ మంచినీటి సరఫరా చేసే స్థితిలో నేటికీ అనేక రాష్ట్రాల్లో లేవు. పేర్లు మార్చడం ద్వారా భారత్ రూపురేఖలు మారవు అని పాలకులు గ్రహించాలి. ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితులు మారితేనే ఆత్మహత్యలు ఆగుతాయి. అభివృద్ధి సాధ్యమని గమనించాలి. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో సంచరిస్తున్న యువత, పిల్లలు తమ బాల్యాన్ని విజ్ఞాన సముపార్జనకు, నూతన ఆవిష్కరణలకు, క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు మార్గాలు అన్వేషించాలి. ఒలింపిక్ పతకాలు, నోబెల్ బహుమతులు అందుకునే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. నైతిక, కుటుంబ, మానవతా విలువలు పాటించాలి. ●

# చైనాపై ఒత్తిడి తెచ్చేలా రంగం సిద్ధం చేస్తున్న అమెరికా!

**వాషింగ్టన్, మార్చి 2:** ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యాకు సాయాన్ని అందిస్తే చైనాపై ఆంక్షలు విధించడానికి అమెరికా రెడీ అవుతోంది. ఈ విషయమై ముఖ్యంగా జీ7 సమూహంలోని దేశాల మద్దతు తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. అయితే అమెరికా ఏవిధమైన ఆంక్షలు విధించాలనుకుంటుందనేది స్పష్టం కాలేదు. వాస్తవానికి ఇటీవలే వాషింగ్టన్ దాని మిత్ర దేశాలు రష్యాకు ఆయుధాలు అందించడానికి చైనా యత్నిస్తున్నట్లు ఆరోపణలు చేసింది. అయితే ఈ వ్యాక్యలను చైనా తీవ్రంగా ఖండించింది. అలాగే ఈ విషయమై అమెరికా ఎలాంటి ఆధారాలను చూపలేదు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో జరిగిన సమావేశంతో పాటు యుఎస్ విదేశాంగ కార్యదర్శి బ్లింకెన్, చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్ ఈ మధ్య జరిగిన వ్యక్తిగత సమావేశంలో కూడా వారు చైనాను నేరుగానే హెచ్చరించారు.రష్యాకు చైనా మద్దతును కట్టడి చేసేలా బైడెన్ పరిపాలన యంత్రాంగం ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌తో సహా, దౌత్య స్థాయిలో చర్యలు తీసుకునేలా రంగం సిద్ధం చేసింది. దీన్ని యేడాది క్రితమే అమలు చేసిందని, రష్యాపై ఆంక్షలకు మద్దతు ఇచ్చిన దేశాల సమూహంతో బీజింగ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని అనుకున్నట్లు సమాచారం. రష్యాకు సాధ్యమైన సైనిక సహాయాన్ని అందించడం గురించి పరిగణలోకి తీసుకుంటే చైనా గురించి వస్తున్న వాదనలను తక్కువ దేశాలే సమర్ధిస్తున్నాయి. యుఎస్ మిత్ర దేశాలకు సంబంధించినంత వరకు చైనా కచ్చితంగా సాయం చేసే అవకాశం ఉందంటూ పలు కారణాలను చెబుతున్నాయి. గతేడాది ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై దాడికి కొద్ది క్షణాల ముందు రష్యాతో పరిమితులు లేని భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ ప్రకటనే చైనాపై అనుమానాలు వ్యక్తమయ్యేందుకు దారితీసింది. అదీకాకుండా జీ7 ఫ్రంట్‌లో ఈ విషయమే చర్చించి చైనాపై వివరణాత్మక చర్యలు తీసుకునేలా దృష్టిసారించాలని చూస్తోంది యుఎస్. రష్యాకి యుద్ధ సామాగ్రి తక్కువగా ఉండడంతో చైనా నుంచి ఆయుధ సరఫరా రష్యాకి అనుకూలంగా మారుతుందని ఉక్రెయిన్ మద్దతుదారులు భయపడుతున్నారు. అయితే ఫిబ్రవరి 24 జీ7 ప్రకటనలో ఉక్రెయిన్‌పై దాడి జరిగి యేడాది పూర్తి అయిన సందర్భంగా రష్యా యుద్ధానికి అవసరమైన వస్తుపరమైన సాయాన్ని అందించకూడదు.

లేదంటే దీనికి తగిన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని పిలుపునిచ్చింది వాషింగ్టన్. అంతేకాకుండా చైనా పేరుని ప్రస్తావించకుండానే రష్యా ఆంక్షల నుంచి తప్పించుకునేలా సహాయపడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కంపెనీలపై యుఎస్ జరిమానాలు విధించిది. చైనాపై ఆంక్షలు విధించడంలో అమెరికాకు ప్రధాన ఆర్థిక వ్యవస్థలైన ఐరోపా, ఆసియాలనే ఏకతాటిపై తీసుకురావడం పెను సవాలుగా ఉంది. ఎందుకంటే జర్మనీ నుంచి దక్షిణ కొరియా వరకు ఉన్న అమెరికా మిత్ర దేశాలు చైనాను దూరం పెట్టేందుకు వెనుకంజ వేస్తున్నాయి.

# ప్రపంచ స్థాయి సంస్థల వైఫల్యానికి సంక్షోభాలే నిదర్శనం ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 2:** ప్రపంచస్థాయి సంస్థలు లేదా వేదికలు వైఫల్యం చెందాయనడానికి ఇటీవలి పరిణామాలే నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దీని ప్రతికూల ప్రభావం అభివృద్ధి చెందుతున్న దేశాలపై పడుతోందని అంతా అంగీకరించాలన్నారు. భారత్ అధ్యక్ష హోదాలో ఢిల్లీలో జీ20 దేశాల విదేశాంగమంత్రుల సమావేశం జరుగుతోంది. ఈ సదస్సునుద్దేశించి గురువారం నరేంద్ర మోడీ ప్రసంగించారు. దక్షిణాది దేశాల తరపున గళం వినిపించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. 'ప్రపంచ దేశాల మధ్య తీవ్రస్థాయి విభజన ఉన్న సమయంలో మనం ఈ సమావేశంలో పాల్గొన్నాం. ఆర్థిక సంక్షోభం, పర్యావరణ మార్పులు, మహమ్మారి, ఉగ్రవాదంతో ఎదురైన పరిస్థితులతో ప్రపంచ స్థాయి సంస్థల వైఫల్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. సంవత్సరాల తరబడి సాధించిన పురోగతి తర్వాత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో మనం వెనక్కి వెళ్లే ప్రమాదముంది. తమ ప్రజలకు ఆహార, ఇంధన, భద్రతపై భరోసా కల్పించే క్రమంలో అభివద్ధి చెందుతున్న దేశాలకు అప్పులు పోగుపడుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్‌కు కారణమవుతోన్న ధనిక దేశాల ల్ల ఈ దేశాలపై పెను ప్రభావం పడుతోంది. అందుకే భారత్‌కు లభించిన జీ20 అధ్యక్ష బాధ్యతలతో దక్షిణాది దేశాల తరపున గళం వినిపించేందుకు ప్రయత్నిస్తున్నాం అని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. తన చర్యలతో ప్రభావితమైన దేశాల మాట వినికుండా ఏ దేశమూ లీడర్‌గా ప్రకటించుకోలేదన్నారు. మనల్ని విడదీసే వాటిపైనే కాకుండా ఏకం చేసేవాటిపైనే మనం దృష్టిపెట్టాలని హితవు పలికారు. వృద్ధి, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ఆహార, ఇంధన ఆహార భద్రత సవాళ్లను తగ్గించడానికి ప్రపంచ జీ20వైపు చూస్తోందన్నారు. రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో జరుగుతోన్న జీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ గ్రూప్ దేశాలతో పాటు మరికొన్ని మిత్రదేశాలను భారత్ ఆహ్వానించింది. ఇక్కడ ఉక్రెయిన్ అంశమే కీలకంగా మారనున్నట్లు తెలుస్తోంది.


# ముంబైలో వాయు కాలుష్యం ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్న జనం



**ముంబై, మార్చి 2:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో జనాలకు ఇప్పుడు ఊపిరాడటం లేదు. గాలి కాలుష్యం ఊహించనంత స్థాయికి చేరుకోవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత మూడు నెలలుగా కాలుష్యం క్రమంగా పెరుగుతున్నా, గాలి నాణ్యత తగ్గుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో అది కాస్తా పతాకస్థాయికి చేరిపోయింది. ముంబైలో గాలి నాణ్యత ఎన్నడూ లేనంత దారుణ స్థాయికి పడిపోవడంతో జనం తీవ్ర శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ముంబై నగరంలో ఇప్పుడు జనం జలుబు, తలనొప్పి, గొంతు ఇన్ఫెక్షన్, పొడి దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. మానవ ఆరోగ్యంపై ఈ సమస్యలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయని డాక్టర్లు చెబుతున్నారు. తాజా పరిణామాలతో ఆస్పత్రులకు జనం క్యూ కడుతున్నారు. శ్వాస సమస్యలతో ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య గత వారం రోజుల్లోనే రెట్టింపైంది. వాస్తవానికి చలికాలంలో దేశంలోని ఉత్తరాది నగరాల్లో ధూళి, పొగ పెరుగుతుంది. ఇప్పుడు నిర్మాణాలు, బహుళ అంతస్తుల ప్రాజెక్టులు ముంబై నగరంలో పారిశ్రామిక కాలుష్యానికి తోడయ్యాయి. ముంబైలోని ఆస్పత్రుల్లో ప్రస్తుతం దాదాపు 25-30శాతం మంది రోగులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధుల కారణంగా ఆసుపత్రుల ఐసియూల్లోనే ఉన్నారు. రెండేళ్ల క్రితం కరోనాతో తీవ్రంగా ఇబ్బందిపడిన నగరాల్లో ముంబై కూడా ఒకటి. ఆ తర్వాత ఈ స్థాయిలో జనం శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతుండడం ఇదే ప్రథమంగా చెబుతున్నారు.



# సత్యమే గెలుస్తుంది: అదానీ



**ముంబై, మార్చి 2:** అదానీ గ్రూపు, హిండెన్‌బర్గ్ వివాదంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలపై అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ స్పందించారు. సమయానుకూలంగా నిజాలు నిగ్గుతేలతాయని, సత్యమే గెలుస్తుంది అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో అదానీ గ్రూప్‌పై దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీం గురువారం కీలక ఆదేశాలు జారీచేసింది. అదానీ గ్రూప్ సెక్యూరిటీస్ చట్టాన్ని ఉల్లంఘించి, సంబంధిత లావాదేవీలను బహిర్గతం చేయడంలో విఫలమైతే దర్యాప్తు చేయాలని సెబీని ఆదేశించింది. రెండు నెలల్లో నివేదిక సమర్పించాలని కూడా రెగ్యులేటరీ బాడీని కూడా కోర్టు ఆదేశించింది. అలాగే ఆరుగురు నిపుణులతో ఒక కమిటీని కూడా నియమించిన సంగతి విదితమే. కాగా అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ చేసిన ఆరోపణలన్నింటినీ ఇప్పటికే అదానీ కొట్టిపారేశారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఖండిస్తూ అదానీ గతంలోనే గ్రూపు సమూహం 413 పేజీల ప్రతిస్పందనను కూడా విడుదలచేసింది. హిండెన్ బర్గ్, వ్యవస్థాపకుడు నాథన్ ఆండర్సన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టాలని సెబీకి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సీనియర్ న్యాయవాది మనోహార్ లాల్ శర్మ ఒక పిటిషన్‌ను దాఖలు చేశారు. హిండెన్ బర్గ్ నివేదికపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వం లోని కమిటీ విచారణ జరిపి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ మరో పిటిషన్‌లో కోరారు. దీంతోపాటు అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరగాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాకూర్, ఒక సామాజిక కార్యకర్త కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు.

# కాంగ్రెస్‌తో కూడిన ఉమ్మడి కూటమి ద్వారానే బిజెపిని ఓడించగలమన్న స్టాలిన్

## సమర్థించిన కాంగ్రెస్ ఎంపి కార్తీచిదంబరం

**చెన్నై, మార్చి 2 :** కాంగ్రెస్‌తో కూడిన ఉమ్మడి కూటమి ద్వారానే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడం సాధ్యమన్న డిఎంకె స్టాలిన్ ప్రతిపాదనను కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు కార్తీ చిదంబరం సమర్థించారు. బిజెపి కొద్దిమంది ధనవంతుల కోసం పని చేస్తున్న పార్టీగా కార్తీ విమర్శించారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో నిర్వహించిన భారత్‌జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ జనబాహుళ్యాన్ని చేరుకోగలిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయాలు దేశంలోని అందరి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం తన 70వ జన్మ దినోత్సవం సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ..కాంగ్రెస్‌లేని కూటమి సరైంది కాదని స్పష్టం చేశారు. దానిని సమర్థిస్తూ కార్తీ చిదంబరం గురువారం ఈ ప్రకటన చేయడం గమనార్హం. స్టాలిన్ జన్మదినోత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత



అఃలేశ్‌యాదవ్, బీహార్ ఉపముఖ్యమంత్రి, ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ హాజరయ్యారు. కాగా, తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, వైఎస్ జగన్‌కు స్టాలిన్ ఆహ్వానాలు పంపకపోవడం గమనార్హం. తన పుట్టినరోజు సందర్భంగా దేశ రాజకీయాలపై స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీ అధికారం చేపట్టాలన్నదానికన్నా, బిజెపిని అధికారంలోకి రాకుండా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పని చేయాలని స్టాలిన్ సూచించారు. ఆయా రాష్ట్రాల్లో రాజకీయ విభేదాలు ఉన్నా..జాతీయస్థాయిలో కలిసి పని చేయాలని ప్రతిపాదించారు. కాంగ్రెస్‌లేని థర్డ్ ఫ్రంట్ ప్రతిపాదన సరైంది కాదన్నారు. అదే వేదికపై ఖర్గే కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాల ప్రధాని అభ్యర్థి ఎవరనేది ప్రస్తుతం ఓ అంశం కాదని, దానిని పక్కన పెట్టాలని ఖర్గే సూచించారు. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పోరాడాలన్నదే తమ పార్టీ అభిమతమని ఆయన స్పష్టం చేశారు.

# బెంగాల్‌లో అడెనోవైరస్‌తో ఏడుగురు చిన్నారుల మృతి?

## మరణాలకు కారణం వైరసేనా నిర్ధారించాల్సిందన్న ప్రభుత్వం

**కోల్‌కతా, మార్చి 2:** పశ్చిమబెంగాల్‌ను కొద్ది రోజులుగా అడెనోవైరస్ వణికిస్తోంది. వైరస్ కారణంగా రెండేళ్లలోపు చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. గత 24 గంటల్లో అడెనోవైరస్ వల్ల ఏడుగురు చిన్నారులు చనిపోయినట్లు భావిస్తున్నారు. అయితే, బెంగాల్ ప్రభుత్వం మాత్రం గురువారం చేసిన ప్రకటనలో ఆ మరణాల్ని అడెనోవైరస్ వల్ల అని స్పష్టం చేయకుండా..తీవ్ర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల(ఎఆర్ఐ) వల్ల అని పేర్కొన్నది. రాష్ట్రంలో ఇప్పటివరకు అలాంటి మరణాలు 12 నమోదయ్యాయని తెలిపింది. వారిలో 8మందికి ఇతర సమస్యలున్నాయని పేర్కొంది. మృతిచెందిన ఏడుగురిలో ఐదుగురు కోల్‌కతాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కాగా, మిగతా ఇద్దరు బంకూరా సమ్మిలాని మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అని పేర్కొంది. అడెనోవైరస్ లక్షణాలుగా అనుమానమున్న కేసుల విషయంలో శాంపిళ్లను పరీక్షల కోసం పంపామని, ఫలితాలు రావాల్సి ఉన్నదని తెలిపింది. ఈ సీజన్‌లో ఎఆర్ఐ కేసులు సాధారణమేనని తెలిపింది.

వైరస్ మహమ్మారికి సంబంధించిన ఆధారాలేమీ లేవని అంటోంది. అడెనోవైరస్ కేసులు తమ రాష్ట్రంలో ఇప్పటికే తగ్గుముఖం పట్టాయని తెలిపింది.

గత నెలరోజులుగా 5213 ఎఆర్ఐ కేసులు నమోదయ్యాయని పేర్కొంది. పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోని 121 ఆస్పత్రుల్లో 5000 పడకలు, 600మంది పిల్లల వైద్యులను అందుబాటులో ఉంచామని తెలిపింది. అడెనోవైరస్ బారిన పిల్లలకు జలుబుతోపాటు ఊపిరితిత్తుల సమస్య, కడుపులో మంట ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# హాథ్రస్ సామూహిక అత్యాచారంపై కోర్టు తీర్పు

## దోషిగా ప్రధాన నిందితుడు, నిర్దోషులుగా మిగతా ముగ్గురు

## హైకోర్టులో సవాల్ చేస్తామన్న బాధితురాలి కుటుంబం

**లక్నో, మార్చి 2 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ సామూహిక అత్యాచారం, హత్య కేసులో స్థానిక ఎస్‌సి,ఎస్‌టి కోర్టు గురువారం తీర్పు వెల్లడించింది. ప్రధాన నిందితుడు సందీప్‌ను దోషిగా తేల్చిన కోర్టు..మిగతా ముగ్గురు నిందితులైన రవి, లవ్‌కుశ్, రాములను నిర్దోషులుగా ప్రకటించింది. సందీప్‌కు శిక్ష ఖరారు చేయాల్సి ఉంది. మరోవైపు ఈ తీర్పు పట్ల బాధితురాలి కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేయనున్నట్లు తెలిపింది. 2020, సెప్టెంబర్ 14న నలుగురు నిందితులు 19 యేళ్ల ఎస్‌సి యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, ఆమెను తీవ్రంగా హింసించినట్లు ఆరోపణ లొచ్చాయి. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని ఢిల్లీలోని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తుండగా సెప్టెంబర్ 29న ప్రాణాలిడిచింది. ఆ తర్వాత యుపి పోలీసులు వ్యవహరించిన తీరుపైనా దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. కుటుంబసభ్యులను ఇంట్లో బంధించి అర్ధరాత్రి ఆమె మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. యుపిలోని బిజెపి ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలు ఒత్తిడి పెంచడంతో ఈ కేసును సిబిఐకి అప్పగించింది. దర్యాప్తు జరిపిన సిబిఐ నలుగురు నిందితులపై అత్యాచారం, హత్య అభియోగాలతో చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

# బ్లాక్ మార్కెట్‌లో యూరియా

## అన్నదాతకు ఎరువుల కష్టాలు

## డిమాండ్‌కు సరిపడా సరఫరా నిల్

## బారులు తీరుతున్న రైతులు

**హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** ఈ యాసంగి సీజనులో యూరియా కొరత రైతులకు పెద్ద సమస్యగా మారింది. యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గంటల తరబడి బారులుతీరుతున్నా అందని పరిస్థితి నెలకొంది. పంటలకు సరిపడా యూరియాను అధికారులు సరఫరా చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరి సాగు చేసిన రైతుకలు అధిక మోతాదులో యూరియా అత్యవసరం కానుంది. ఇప్పటికే ఒకసారి వరి కలుపు తీసి పంటలకు ఎరువు వేశారు. ప్రస్తుతం పంట చిరు పొట్టదశలో ఉండటంతో మరోసారి వేయాల్సి ఉంటుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, పురుగు మందల దుకాణాల్లో రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఇతర పురుగుల మందులు అంటగడుతున్నారు. అంతేకాకుండా యూరియాలో నాణ్యత ఉండటం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని కరీంనగర్ జిల్లాలోని పలువురు సర్పంచ్‌లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విశేషం. రాష్ట్రంలోని నల్లగొండ, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట్, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు పక్షం రోజులుగా యూరియా దొరకక రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. యాసంగికి అవసరమైన యూరియా కోటాకు సంబంధించి ఇప్పటి వరకూ సగం ఎరువు కూడా రైతులకు సరఫరా చేయలేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. కొన్ని చోట్ల యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం. మరికొన్ని చోట్ల రైతులకు అవసరం లేని రసాయన, కలుపు మందులను కొనుగోలు చేస్తేనే యూరియా సరఫరా చేస్తామని ఆంక్షలు విధిస్తుండటంతో అన్నదాతలకు భారంగా పరిణమించింది. ఖమ్మం తదితర జిల్లాల్లో 20-20-0 ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని రైతులకు అవసరం లేకున్నా వాటిని బలవంతంగా అంటగడుతున్నట్లు బహిరంగ విమర్శలు ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బీర్కూర్ మండలంలోని ప్రతీ గ్రామంలోనూ యూరియా కొరత ఉంది. యూరియా కోసం వస్తే పురుగు మందులు తీసుకుంటేనే ఇస్తామని చెప్పడంతో రైతులు వాగ్వాదానికి దిగి నిలదీశారు. 45 కిలోల బస్తా యూరియా కావాలంటే అదనంగా 1,700 రూపాయల పొటాష్, 700 రూపాయల ఆర్గానిక్ పొటాష్, 600 రూపాయల క్లోరిఫైరిపాస్ పురుగుల మందులను తమకు బలవంతంగా అంటగడుతున్నారని రైతులు వాపోతున్నారు. అలాగే వాస్తంగా యూరియా బస్తాను 266.50 రూపాయలకు విక్రయిం చాల్సి ఉండగా, 330 రూపాయలకు పైగా విక్రయిస్తున్నట్లు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రవాణా చార్జీలు, హమాలీ ఇతర ఖర్చుల పేరుతో కొందరు డీలర్లు భారీగా దండు కుంటు న్నారు. ఎకరానికి మూడు బస్తాల యూరియా అవసరం ఉండగా, చిన్న రైతుల మీద 200 రూపాయల వరకూ అదనపు భారం పడుతోంది. మరోపక్క సాధారణంగా రాష్ట్రానికి కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం పోర్టుల నుండి రైల్వే వ్యాగన్ల ద్వారా యూరియా వస్తోంది.

# కర్ణాటక హోంమంత్రి కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని ఒకరి మృతి






**బెంగళూర్, మార్చి 2:** కర్నాటకలో ఆ రాష్ట్ర హోంమంత్రి అరగ జ్ఞానేంద్ర కాన్వాయ్‌తో పాటు వెళ్తున్న ఓ వాహనం ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మృతి చెందారు. హాసన్‌జిల్లాలోని గండాసి గ్రామం వద్ద జరిగిన ఈ ఘటన వివాదాస్పదంగా మారింది. ఈ ప్రమాదంలో రమేశ్(45) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా, హోంమంత్రి పట్టించుకోకుండా వెళ్లారన్న విమర్శలొస్తున్నాయి. గాయపడిన బాధితుడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోలీసులు చేర్చారు. అయితే, ఆయన అప్పటికే మృతి చెందారని వైద్యులు వెల్లడించారు. ఘటన గురించి స్థానిక పోలీసులు హోంమంత్రికి వెంటనే తెలియజేయలేదని జిల్లా ఎస్‌పి హరిరామ్ శంకర్‌వివరణ ఇచ్చారు. ఆ సమయంలో మంత్రి వాహనం ఘటన జరిగిన ప్రాంతానికి 300 మీటర్ల దూరంలో ఉన్నదని ఆయన పేర్కొ న్నారు. ఘటనపై స్థానిక పోలీసులు స్పందించి చర్యలు తీసుకున్నారని ఎస్‌పి తెలిపారు. హోంమంత్రి చామరాజనగర్ జిల్లాలోని మాలే మహాదేశ్వరబెట్ట అనే పట్టణం నుంచి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగిందని చెబుతున్నారు. అయితే, బైక్‌ను ఢీకొట్టిన వాహనం ప్రధాన కాన్వాయ్‌కి చెందింది కాదని, వెనకాల వచ్చిన స్థానిక పోలీస్ వాహనమని హోంమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో వివరణ ఇచ్చింది.

# ఎపిలో పలు రైళ్ల నిర్వహణకు అంతరాయం విజయవాడ-గూడూరు ట్రిప్లింగ్ రైలు మార్గం పనులతో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ పరిధిలోని క్రిష్ణా కెనాల్-గూడూరు గ్రాండ్ ట్రంక్‌ప్రధాన రైలు మార్గంలోని 288 కిలోమీటర్లను రూ.3,549 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న ట్రిప్లింగ్ రైలు మార్గం పనుల నేపథ్యంలో ఈ మార్గంలో తిరిగేపలు రైళ్లను రద్దు చేయడంతో చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. అలాగే మరికొన్ని రైళ్లను వివిధ ప్రాంతాల మీదుగా దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** ఈ నెల 03 నుంచి 06 వరకు విజయవాడ నుంచి గూడూరుల మధ్య తిరిగే నెంబర్ 12744 డైలీ ఎక్స్‌ప్రెస్‌రైలును నేటి (ఈ నెల 03 ) నుంచి 6 వరకు రద్దు చేశారు. అలాగే గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 12743 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 04 నుంచి 07 వరకు, ఖాజీపేట నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07091 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 07న, తిరుపతి నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07092 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 08న , అలాగే వారంలో ఐదు రోజులపాటు చెన్నై-బిట్రగుంట-చెన్నైల మధ్య తిరిగే నెంబర్ 17238/37 ఎక్స్‌ప్రెస్‌ను, సుళ్లురుపేట-నెల్లూరు-సూళ్లూరుపేటల మధ్య ప్రతిరోజు తిరిగే నెంబర్06745/46, 06747/48, 06751 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు గూడూరు-సుళ్లూరు పేటల మధ్య తిరిగే నెంబర్ 06750 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 04 నుంచి 12 వరకు రద్దు చేశారు. అలాగే విజయవాడ నుంచి గూడూరు వెళ్లే నెంబర్ 17260 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 04 నుంచి 07 వరకు, గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17259 ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 04 నుంచి 06 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దుచేసిన రైళ్లు :** విజయవాడ-చెన్నై-విజయవాడలమధ్య తిరిగే నెంబర్ 12711/12 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 04 నుంచి 06 వరకు నెల్లూరు-చెన్నై-నెల్లూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. విజయవాడ-గూడూరుల మధ్య తిరిగే నెంబర్ 07500 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 04 నుంచి 12 వరకు, గూడూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్07458 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 05 నుంచి 13 వరకు బిట్రగుంట-గూడూరు-బట్రగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశ్వారు.

**దారిమళ్లించిన రైళ్లు :** యశ్వంతపూర్-ఐసిఓడి పిసిటి-యశ్వంతపూర్‌ల మధ్య తిరిగే నెంబర్00629/30 పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 04, 07, 11 తేదీల్లో, ఈ నెల 05, 08 తేదీల్లో బెంగుళూరు-ఓక్లా సబ్జి నుంచి-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్00637/38 పార్సిల్‌కార్గో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ధర్మవరం, గుంతకల్లు, రాయచూరు, గద్వాల, కాచిగూడ మౌలాలి జి క్యాబిన్, ఖాజీపేట మీదుగా మళ్లించారు. ఈ నెల 05, 08, 12 తేదీల్లో రాయాపురం నుంచి పటేల్ నగర్ వెళ్లే నెంబర్ 00653, ఈ నెల 04, 08, 11, తేదీల్లో పటేల్ నగర్ నుంచి రాయురం వెళ్లే పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ రైళ్లను రేణిగుంట, గుంతకల్లు సులేహాళ్లి, సికింద్రాబాద్ ఖాజీపేట మీదుగా మళ్లించారు. ఈ నెల 10, రాయపురం నుంచి గౌహతికు బయల్దేరే నెంబర్00655, ఈ నెల07న గౌహతి నుంచి రాయాపురం వెళ్లే నెంబర్ 00656, ఈ నెల 04, 11 ఎర్నాకులం నుంచి తేదీల్లో సంక్రాయిల్ గూడ్స్ యార్డు వెళ్లే నెంబర్00657, ఈ నెల 07న, సంక్రాయిల్ గూడ్స్ యార్డు నుంచి ఎర్నాకులం వెళ్లే నెంబర్ 00658, ఈ నెల 07న, రాయాపుఏరం నుంచి న్యూ గౌహతి వెళ్లే నెంబర్ 00659, ఈ నెల 04, 11 తేదీల్లో న్యూ గౌహతి వెళ్లే నెంబర్ 00660, ఈ నెల 08న, కుడల్‌నగర్ నుంచి సంక్రాయిల్ గూడ్స్ యార్డుకు వెళ్లే నెంబర్ 00661, ఈ నెల 10న సంక్రాయిల్‌గూడ్స్ యార్డు నుంచి కుడల్ నగర్ వెళ్లే నెంబర్ 00662 పార్సిల్ కార్గో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుటూరు, విజయవాడలో మీదుగా మళ్లించామన్నారు.

# ఫోన్ ఛార్జింగ్‌లో ఉండగా కాల్ లిఫ్ట్, పేలిన ఫోన్ తీవ్ర గాయాలతో వ్యక్తి మృతి

**ఉజ్జెయిన్, మార్చి 2:** ఫోన్ ఛార్జింగ్ పెట్టినపుడు కాల్స్ మాట్లాడొద్దని నిపుణులు ఎన్నిసార్లు చెప్పినా కొందరు వినకుండా ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్న పరిస్థితి. అలాంటిదే మధ్యప్రదేశ్‌లోని బాద్‌నగర్ తహసీల్ ప్రాంతంలో ఇటీవల జరిగింది. దయారామ్ బరోడ్(68) అనే వ్యక్తి ఫోన్ బ్యాటరీ డౌన్ కావడంతో ఛార్జింగ్ పెట్టాడు. ఛార్జింగ్ జరుగుతుండగా కాల్ వచ్చింది. స్విచ్‌బోర్డు నుంచి కనెక్షన్ తీయకుండా అలాగే కాల్ లిఫ్ట్ చేశారు. దాంతో, ఫోన్ పేలిపోయింది. పేలుడు ధాటికి దయారామ్ తల, ముఖం, ఛాతీపై తీవ్ర గాయాలయ్యాయి. దాంతో, ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. దయారామ్ చివరిగా మాట్లాడిన ఫోన్ కాల్ తన స్నేహితుడు దినేశ్ చావ్లా నుంచి వచ్చిందని గుర్తించారు. ఇండోర్‌లో తమ సన్నిహితులొకరి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్లడంపై వారు మాట్లాడుకుంటుండగా ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక రైల్వే స్టేషన్ నుంచి దినేశ్ కాల్ చేశారు. దయారామ్‌ను స్టేషన్‌కు రమ్మని చెప్పడం కోసం చేసిన కాల్ అది. కాగా, కాల్ అకస్మాత్తుగా కట్ కావడంతో దినేశ్ మళ్లీ కాల్ చేశారు. కానీ, కాల్ కలవలేదు. దాంతో, దినేశ్ హుటాహుటిన దయారామ్ ఇంటికి వెళ్లి చూశారు. అక్కడ రక్తపు మడుగులో పడి ఉన్న స్నేహితుడిని చూసి దినేశ్ కంగుతిన్నారు.



# గదుల రొటేషన్ విధానానికి చెక్!

## మరింత పారదర్శకంగా, వేగంగా భక్తులకు సేవలు

### ముఖగుర్తింపు సాంకేతికత వినియోగంపై ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, మార్చి 2ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల పైకి రోజువారీగా వస్తున్న సామాన్య భక్తుల సంఖ్యకు తగ్గట్లు వసతి కల్పనలో గదుల రొటేషన్ జరగకుండా, సర్వదర్శనంలో లడ్డూ ప్రసాదం టోకెన్లు జారీ,రీఫండ్ చెల్లింపు విషయాల్లో పారదర్శకత అమలుచేయడానికి ప్రయోగాత్మకంగా ముఖగుర్తింపు సాంకేతికత వినియోగిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. సామాన్యభక్తులకు టిటిడి అందిస్తున్న సౌకర్యాలు మరింత పారదర్శకంగా, వేగంగా అందించేందుకు వీలుగా ఈ విధానం అమలులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. గురువారం ఉదయం తిరుమలలో భక్తులకు గదులు కేటాయించే కేంద్రాలు, ఉప విచారణ కార్యాలయాలను డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, ఎఇఒ వెంకటేశ్వర్లునాయుడు,ఓఎస్‌డి రామకృష్ణతో కలిసి ఇఒ ఏవి ధర్మారెడ్డి పరిశీలించారు. తిరుమలలో ఏఆర్‌పి కౌంటర్, సిఆర్ఒ, ఎంబిసి 34 గదుల కేటాయింపు కేంద్రాలు, ఎఎన్‌సి, ఎస్ఎంసి, టిబిసి ఉప విచారణ కార్యాలయాలను పరిశీలించి సిబ్బంది సేవలపై సూచనలు చేశారు. తిరుమలో దళారీ వ్యవస్థను పూర్తిగా తగ్గించేందుకు, టిటిడి అందిస్తున్న సౌకర్యాలు సామాన్యభక్తులకు పూర్తిస్థాయిలో చేరేందుకు ముఖగుర్తింపు సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. ఇంకా తిరుమలలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్లే భక్తులకు కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానంతో 50 రూపాయల ఉచిత లడ్డూ టోకెన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. లడ్డూప్రాదాలలో దళారీ వ్యవస్థను కట్టడి చేయవచ్చని వివరించారు. గదులకోసం పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు త్వరగా గదులు దొరుకుతున్నాయని తెలిపారు.

## న్యూకాన్ బ్రిక్స్ బాయిలర్‌లోపడి ఉద్యోగి మృతి

**విజయవాడ,మార్చి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల్లో న్యూకాన్ బ్రిక్స్ కంపెనీ బాయిలర్‌లో పడి అదే సంస్థలో పని చేస్తున్న పాలంకి హరికృష్ణ మృతి చెందాడు. ఈ ఘటనను గోప్యంగా ఉంచేందుకు కంపెనీ యాజమాన్యం ప్రయత్నించింది. అయితే సహ ఉద్యోగుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో హరికృష్ణ మరణాన్ని కంపెనీ ధృవీకరించింది. హరికృష్ణ పరిటాల గ్రామంలోనే నివశిస్తూ న్యూకాన్ బ్రిక్స్ కంపెనీలో సెల్స్ మ్యాన్‌గా ఉద్యోగం చేస్తున్నారు. గురువారం ఆయన పనికానప్పటికి బాయిలర్‌లో పేరుకు పోయిన సిమెంటును తొలిగించాలని డ్యూటీ ఇన్‌చార్జ్ ఆదేశించారు. దాంతో హరికష్ణ డ్రిల్లింగ్ మిషన్‌తో సిమెంటును తొలిగిస్తుండగా బాయిలర్ స్విచ్ ఆన్‌చేయడంతో కిందపడి మృతి చెందాడు. హరికృష్ణకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. యాజమాన్యం హరికృష్ణ మృతిని కుటుంబ సభ్యులకు తెలపకుండా నేరుగా భౌతికకాయాన్ని ఇంటికి పంపాలనే ఆలోచన చేసారు. అయితే సహోద్యోగుల సమాచారంతో వారక్కడకు చేరుకుని ఆందోళనకు దిగారు.

ఈ సంఘటనను గోప్యంగా ఉంచాలని యాజమాన్య కుటుంబసభ్యులతో వ్యాఖ్యానించింది. వారు అందుకు నిరాకరించారు. ఈ ఘటన బయటకు పొక్కడంతో వచ్చిన మీడియాను లోపలకు అనుమతించలేదు. ఈ సమాచారం తెలిసిన చాలా సేపటి వరకు పోలీసు ఘటనా స్థలానికి చేరుకోలేదు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులు నడిచేందుకు సులభంగా కూల్ పెయింట్



**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి మొదటివారంలోనే సూర్యుని తీవ్రత విపరీతంగా ఉండటంతో ఉదయం 11గంటలకే తిరుమలలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. మండే ఎండలకు తిరుమలలో ఆలయం పరిసరాల్లో భక్తులు కాళ్ళకు పాదరక్షలు లేకుండా నడుస్తుంటారు. ఇక్కడ ఆలయం లోపలకు వెళ్లే సమయంలో, దర్శనం ముగించుకుని ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు లడ్డూ కౌంటర్లవద్దకు చేరుకోవాలన్నా,ఆలయానికి సమీపంలోని వాహనమండపం వరకు రావాలన్నా, పార్కింగ్ ప్రాంతాలకు చేరుకోవాలన్నా కాలినడకన వెళ్లాల్సి వస్తుంది. ఇలా సూర్యుని ప్రతాపం ఎక్కువ కావడంతో కాళ్ళు పాదాల క్రిందపెడితే చుర్రుమంటున్నాయి. ఈ ఎండవేడి నుంచి భక్తులకు ఉపశమనం కల్పించేందుకు ప్రతి ఏడాది మార్చినెలలో ఆలయం పరిసరాల్లో, ఆలయం ముందుభాగాన చల్లని తెల్లనిరంగు (కూల్‌పెయింట్) వేస్తారు. ఈ పెయింట్ రెండునెలలకోసారి తిరిగి భక్తులు నడవడానికి వీలుగా వేస్తుంటారు. వేసవి వేడినుంచి ఉపశమనంకల్పిస్తారు. ఆలయంమాడవీధుల్లో కూడా చలువపందిళ్లువేస్తారు. గురువారం ఉదయం తిరుమలలోని ఆలయం సమీపంలో సిబ్బంది కూల్‌పెయింట్ వేస్తున్నారు. దీనివల్ల కాళ్ళు ఎండవేడికి ఉపశమనం కల్పించడం జరుగుతుంది.

## పదినెలల క్రిందట ఆమోదించారు...
# పనులు ఎప్పుడు చేపడతారో?

### బేడి ఆంజనేయస్వామి మూలమూర్తికి బంగారుతాపడం ఆలస్యమే!

**తిరుమల,మార్చి 2 ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై కొలువైన బేడి ఆంజనేయస్వామి విగ్రహానికి బంగారుతాపడం చేసే పనులకు పదినెలల క్రిందట పాలకమండలి ఆమోదించినా, ఈ పనులు కాగితాలకే పరిమితమయ్యాయి. ఎంతో పవిత్రత ఉన్న స్వామివారి మూలవిరాట్టుకు ధరింపజేసే కిరీటం, కవచాలకు బంగారుతాపడం చేయాలని గత ఏడాది జూన్‌లో పాలకమండలి పెద్దలు నిర్ణయించారు. ఇందుకుగాను అవసరమైన సుమారు 18.75లక్షలు రూపాయలు నిధులను మంజూరుచేసింది. అయితే ఈ పనులు అప్పట్లోనే మూడునెలల్లో పూర్తిచేయాలని నిర్ణయించారు. కానీ ఈ పనులు కనీసం ప్రతిపాదనల దశ దాటలేదు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా కొలువైన బేడిఆంజనేయస్వామికి ప్రస్తుతం రాగితోతయారు చేయబడిన కవచాలు,కిరీటం అమర్చిఉన్నారు. వీటిపై బంగారుతాపడం చేయాలని భక్తుల కోరిక మేరకు టిటిడి ఈ పనులు మొదలుపెట్టేందుకు ఆలోచన చేసింది. కానీ కార్యరూపం దాల్చలేదు. సహజంగా తిరుమలలో ఏదేని శుభకార్యాలు, పట్టువస్త్రాలు సమర్పణ, మఠాధిపతులు, పీఠాధిపతులు రాకసమయంలో, బ్రహ్మోత్సవాల్లో గొడుగులు వంటి ఊరేగింపుకు ముందు తొలుత బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు తీసుకువచ్చి ఇక్కడ ఉంచి ప్రత్యేక పూజలు చేయడం సంప్రదాయం. ఈ వైదిక కార్యక్రమాలతో బేడి ఆంజనేయస్వామికి మరింత విశిష్టత సంతరించుకుంది. అయితే పదినెలలుగా పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు మారాయి. అలాగే వెంకన్న ఆలయంలో ద్వారాలు బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు కూడా ప్రారంభం కాలేదు. శ్రీవారి ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని గత ఏడాది మార్చిలో టిటిడి పాలకమండలి నిర్ణయంతీసుకుంది. కొన్నిదశాబ్దాల క్రిందటబంగారు తాపడం చేశారు. దీంతో ఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగాకనిపిస్తున్నాయి. అంతేగాక ఆనంద నిలయం బంగారుతాపడం పనులు మరో ఆరు నెలలు వాయిదాపడ్డాయి. ఇవన్నీ ఒకేసారి చేపడతారా లేక దశలవారీగా బంగారుతాపడం పనులు జరుగుతాయా!అనేది భక్తుల్లో చర్చకు తావిస్తోంది.

# గురు దక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

## విశేష పూజలకు పరవశించిన భక్తులు



**శ్రీకాళహస్తి,మార్చి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తరువాత భక్తుల సేవలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో భక్తులు అధిక సంఖ్యలో భోళా శంకరుని సన్నిధిలో పూజల్లో పాల్గొంటున్నారు. వారంలో ప్రతి రోజూ ఒక ప్రత్యేకత సంతరించుకుంటుంది. ఈ నేపధ్యంలో ఆలయంలోని కంచుగడప వద్దకు చేరగానే భక్తులకు దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి ఆ ఆలయం వద్ద గురువారం విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

**దక్షిణామూర్తికి షోడషాభిషేకాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలు మోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడు నుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.

ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహా మంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# ఉద్యోగులకు వేధింపులు..
# పెట్టుబడి దారులకు ప్రోత్సాహకాలు

### విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌పై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విమర్శ



**అద్దంకి, మార్చి 2, ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వం ఉద్యోగులను వేదింపులకు గురిచేస్తూ పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు అందించేలా విశాఖలో గ్లోబల్ ఇన్వస్టర్ సమ్మిట్ నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు విమర్శించారు. జిల్లా పర్యటలో భాగంగా గురువారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అద్దంకిలో పర్యటించారు. అద్దంకిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగేళ్ల తరువాత గ్లోబల్ ఇన్వస్టర్స్ సమ్మిట్ నిర్వహించడంపై సిపిఎం కార్యదర్శి ఆశ్చర్యం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో గత 10సంవత్సరాలుగా ఒక్క పరిశ్రమ రాలేదని, ఉద్యోగ కల్పన జరగలేదని, ఆయన విమర్శించారు. అయితే పరిశ్రమల ప్రోత్సాహకాల, పెట్టుబడి దారులకు అనుకూలంగా వందలాది ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం పంచిపెడుతుందని అన్నారు. ఈ పెట్టుబడి దారులు ప్రభుత్వం కేటాయించిన భూములను బ్యాంకులో పెట్టి ప్రజల సొమ్మును లూటి చేస్తున్నారని అన్నారు. 250కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో నిర్వహించే సమ్మిట్ రాజకీయ ప్రయోజనాల కోసమే అని ఆయన విమర్శించారు. తద్వారా ఎన్నికలకు కావాల్సిన నిధులను సమకూర్చుకోవడం కోసమే తప్పా, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ కల్పన కాదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ విషయమై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకొన్న దాఖాలులేవు అని అన్నారు. విశాఖ సమ్మిట్‌లో నెల్లూరు నుండి విశాఖ వరకు టూరిజం అభివృద్ధికి వున్న అవకాశాలు చర్చించడానికే ఏర్పాటు చేసినట్లు వుందని, ఇప్పటికే టూరిజం పేరుతో వున్న హోటళ్లు, పార్కులు, చెరువులు పెట్టుబడి దారులకు దారాదత్తం చేయడమే తప్పా ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు. వేతనాలు పెంచకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు.

ప్రభుత్వం 50రకాల యాప్‌లతో ఉపాధ్యాయులను వేధిస్తూ, బోధనావిధానానికి దూరం చేసిందన్నారు. కనీసం 5వ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడ ఇవ్వలేని స్థితిలో నాణ్యమైన విద్య, ఎలా సాధ్యమౌతుందని ఆయన ప్రశ్నించారు. బైజూస్ పేరుతో విద్యను కార్పోరేటుకు అప్పజెప్పే ప్రయత్నాలు జరుగుతుందని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్లు పునాదులు పూర్తి చేస్తేనే 45వేలు ఇస్తుందని, అలాంటిది, పరిశ్రమలు ఏర్పాటు చేయకుండానే ప్రోత్సహాకాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మలను రెట్టింపు వ్యయంతో షిరిడి సాయి ఎల్‌క్ట్రికల్స్ 70వేలు చేసే ట్రాన్స్‌ఫార్మలను 1.20లక్షలుకు కొనుగోలు చేసే ఒప్పందాలను ఎందుకు చేసుకుందుని ఆయన ప్రశ్నంచారు.

గ్యాస్ ధరలను పదే పదే పెంచుతున్న మోడీ ప్రభుత్వంకి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూ మహిళలపై జరిగే ఆఘాత్యాలను అడ్డుకోవాల్సిన పోలీస్ యాంత్రగం న్యూస్ కవర్ చేయాడానికి వెళ్లిన జర్నలిస్టులపై కేసులు పెట్టటం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా పార్టీ కార్యదర్శి సిహెచ్ గంగయ్య పాల్గొన్నారు.



## అందరికీ మంచిజరగాలని భగవంతుని ప్రార్థించా

### ట్రావెన్‌కోర్ రాణి గౌరిలక్ష్మీదేవి

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని దేవుడ్ని ప్రార్థించినట్లు కేరళ ట్రావెన్ కోర్ రాణి గౌరిలక్ష్మీదేవి తెలిపారు. గురువారం ఉదయం ఆమె ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాంతో కలసి విఐపి బ్రేక్ దర్శన సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు.

### రాహుల్ జోడోయాత్రతో దేశంలో కాంగ్రెస్‌కు మంచి రోజులు: మాజీమంత్రి వినోద్

**తిరుమల,మార్చి 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ యువనేత, ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన 4వేల కిలోమీటర్ల జోడోయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలంగాణ కాంగ్రెస్ నేత, మాజీమంత్రి వినోద్ తెలిపారు. దేశంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు సిద్దమవుతున్నారని, కాంగ్రెస్‌తోనే సంక్షేమం అని అన్నారు.

## విద్యాదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 2 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్వీ విద్యాదానట్రస్టుకు 10లక్షలు రూపాయలు విరాళాలందాయి. గురువారం తిరుపతికి చెందిన కె.శ్రీనివాస్ జగదీష్ చంద్ర ఈ విరాళాలను టిటిడి జెఇఒ సదాభార్గవికి అందజేశారు. టిటిడి డిఇఒ భాస్కరరెడ్డి కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నేరాల శాతం గణనీయంగా తగ్గింది: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి



**రాజమహేంద్రవరం బ్యూరో మార్చి 2 ప్రభాతవార్త :** విశాఖ ప్రణాళిక ద్వారా గంజాయిని అరికట్టడంలోనూ, ప్రత్యేక విధానాల ద్వారా నేరాలను నియంత్రించి క్రైం రేట్‌ను గణనీయంగా తగ్గించ గలిగామని రాష్ట్ర డిజిపి కె వి రాజేంద్రనాద్ రెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా జాంపేట రిజర్వ్ పోలీస్ క్వార్టర్స్ వద్ద కోటి ఎకభై లక్షల వ్యయంతో నిర్మించిన కళ్యాణమండపం, నలభై ఐదు లక్షల వ్యయంతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ సముదాయాలను ప్రారంభించారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో అస్తి తగాదాలు, శారీరక ఇబ్బందులకు గురిచేసే నేరాలు, వైట్ కాలర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలకు చెందిన నేరాలు, 2021,2022, 2023 ఫిబ్రవరి వరకూ కల కేసులు సమీక్షించగా జిల్లాలో క్రైం రేట్ గణనీయంగా తగ్గిందని అన్నారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించటంద్వారా కేసులు నియంత్రణ జరిగిందని 53మందిని జైలుకు పంపామన్నారు. 61మంది రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకుని జైలుకు పంపామని అన్నారు. ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయిన వారు ఎనభైశాతం మంది ద్విచక్ర వాహనదారులని అన్నారు. మెగా లోక్ అదాలత్‌లో విచారణలో ఉన కేసులకు ఇరు పక్షాలకు సత్వర న్యాయం జరిపి రాజీమార్గంద్వారా 7183 కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు. పోలీస్ స్బిబంది సంక్షేమం కోసం చేసట్టిన చర్యల్లో బాగంగా జాంపేట వద్ద కళ్యాణ మండపం వచ్చే అదాయం పోలీసుల సంక్షేమానికి ఉపయోగిస్తామని, సిబ్బంది శారీరక దారుఢ్యాన్ని పెంపోందించుకునేందుకు పలు క్రీడలలో పాల్గోని కుటుంబ సభ్యులను క్రీడల్లో ప్రోత్సహించి ద ృడత్వాన్ని పెంపోందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ డీఐజీ పాలరాజు, జిల్లా ఎస్పీ సుదీర్ కుమార్ రెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ రవిప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఆయుర్వేద ఫార్మశీలో ఔషధ ఉత్పత్తుల పెంపు యంత్రాలు

### జెఇఒ సదాభార్గవి

**తిరుమల, మార్చి 2 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో ఆయుర్వేద ఫార్మశీలో ఔషధాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. పద్మావతి విశ్రాంతిగృహంలో ఆయుర్వేద ఫార్మశీపై సమీక్షించారు. చంద్రగిరి నరసింగాపురం సమీపంలోని ఆయుర్వేద ఫార్మశీని బలోపేతం చేసేందుకు మూడు ఇండస్ట్రియల్ షెడ్లు నిర్మించామని, త్వరలో ప్రారంభించి, ఉత్పత్తి పెంచనున్నామన్నారు. 3.50 కోట్లతో ఔషధాల తయారీకి యంత్రాల కొనుగోలు చేయనున్నామన్నారు. 75శాతం యంత్రాలు ఏర్పాటు జరిగిందన్నారు. మొత్తం 314 రకాల ఫార్ములాలకు ఆయుష్‌శాఖనుండి అనుమతి లభించిందన్నారు. వీటిలో 60రకాల మందులు మొదటి దశలో ఉత్పత్తి చేసి రోగులకు అందుబాటులో ఉంచుతామన్నారు తులసివనాల తరహాలో ఫార్మశీ ఆవరణలో ఔషధమొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో డిఎఫ్ఒ శ్రీనివాస్, ఫార్మశీ ఇన్‌ఛార్జి డాక్టర్ నారపరెడ్డి, ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్, అలిపిరి ఎవిఎస్ఒ విశ్వనాథం పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో మహిళలు మహారాణుల్లా రాణిస్తున్నారు

### పర్యాటక, క్రీడలశాఖ మంత్రి ఆర్‌కె రోజా



**జగ్గయ్యపేట, మార్చి 2, ప్రభాతవార్త :** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలనలో అన్ని రంగాల్లో మహిళలు మహారాణుల్లా రాణిస్తున్నారని ఏపి పర్యాటక, క్రీడలశాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, ఆయన సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ సంయుక్తంగా తమ దివంగత సోదరుడు సామినేని వెంకట మల్లిఖార్జునప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ముగింపు వేడుకలో పాల్గొన్న మంత్రి రోజా విజేతలకు బహుమతి ప్రధానం చేసిన అనంతరం సభలో ప్రసంగించారు. సిఎం జగన్ కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వవిప్ ఉదయభాను రాష్ట్రస్థాయిలో మహిళల కోసం కబడ్డీ పోటీలను నిర్వహించటం అభినందనీయమని, ఆయన సతీమణి విమలాభాను సైతం విమలాభాను ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం ప్రశంశనీయమని శ్లాఘించారు. పెనుగంచిప్రోలు మండల సచివాలయ కన్వీనర్ కన ్నమాల శామ్యూల్ జగనన్న వాలంటీర్లపై రచించిన పాటసిడిని మంత్రి రోజా ఆవిష్కరించారు. శామ్యూల్‌ను అభినందించారు. కాగా పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసిబస్‌స్టాండ్ నుండి షేర్ మమ్మద్‌పేట అడ్డరోడ్డు వరకు నిర్వహించిన రిక్షా పోటీల్లో విజేతగా నిలిచిన చెర్వుబజార్‌కు చెందిన కొండ అంకమరావుకు ఎస్‌విఎం ప్రసాద్ మెమోరియల్ ద్వారా రూ.20 వేల విలువైన రిక్షాను ఉదయభాను-విమలాభాను దంపతులు, వారి తనయుడు యువజన నేత వెంకటకృష్ణప్రసాదు విజేతకు అందజేశారు.

# లోకేష్ పాదయాత్రతో రాష్ట్రానికి కొత్త నాయకత్వం

- లోకేష్ పాదయాత్రతో టిడిపిలో సరికొత్త జోష్

- పొత్తులు లేకుండా ఎన్నికల్లో ఇంత వరకు ఏ పార్టీ పోటీ చేయలేదు

- ఉమ్మడి జిల్లాల టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో

లోకేష్ యువగళం పాదయాత్ర జోనల్ ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి

**కదిరి, మార్చి 2 ప్రభాతవార్త** లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో రాష్ట్రానికి టిడిపి నుంచి కొత్త నాయకత్వం వచ్చిందని లోకేష్ పాదయాత్రతో రాష్ట్రంలో యువ తరానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులకు కొత్త జోష్ వచ్చిందని మాజీ మంత్రి, లోకేష్



ఉమ్మడి అనంతపురం జిల్లా నేతల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, లోకేష్ యువగళం పాదయాత్ర జోనల్ ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి

యువగళం పాదయాత్ర జోనల్ ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఈ నెల 17వ తేదిన కదిరి నియోజకవర్గానికి చేరుకుంటున్న సందర్భంలోను, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోనూ ఉమ్మడి జిల్లాల టిడిపి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి అధినాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ హుడా చర్మన్ అంబికా అంబికా లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ చేపట్టిన పాదయాత్ర దాదాపు 500 కిలోమీటర్లు పూర్తి అయిందని, ఇంకా చిత్తూరులోనే పాదయాత్ర కొనసాగుతోందన్నారు. లోకేష్‌చేపట్టిన 30 రోజుల పాదయాత్రలో వస్తున్న ప్రజాధరణ, టిడిపికి వస్తున్న స్పందనను జీర్ణించుకోలేని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ పాదయాత్రకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ఇప్పటికి 9 కేసులు బనాయించి లోకేష్ పాదయాత్రకు తీవ్ర అవరోధాన్ని కలిగించిన రాజీలేని పోరాటం చేస్తూ లోకేష్ ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రజలతో మమేకమై వారికి కొండంత అండగా నిలిచి ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఘనత టిడిపికే దక్కిందన్నారు. ప్రస్తుతం నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు వనగూర్చింది ఏదీ లేదని, అన్ని వర్గాలను నట్టేట ముంచి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. పొత్తులు లేకుండా 175 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటామని, అట్టహాసంగా, ఆర్భాటంగా ప్రకటనలను గుప్పిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజా కురుక్షేత్రంలో పరాభవం తప్పదన్నారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్, రాజశేఖర్‌రెడ్డి వంటి మహా మహులే పొత్తులు పెట్టుకుని విజయం సాధించారన్న సంగతి జగన్ గుర్తెరిగి మసులు కోవాలన్నారు. ఇప్పటికే వైసిపి ఎమ్మెల్యేలు, 12 మంది ఎంపిలు టిడిపిలోకి రావడానికి సిద్దంగా ఉన్నారని, ప్రస్తుతం వారిని కాపాడుకుని 175 స్థానాలను గెలవాలని సవాల్ విసిచారు. కదిరిలో ఇటీవల టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రాసద్, రాష్ట్ర మహిళా నాయకురాలు పర్వీన్‌బాను, టిడిపి నాయకులు, కార్యకర్తలు చేసిన పోరాట స్ఫూర్తి వెలకట్టలేనిదన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## - రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక జెఎన్‌టియులో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ సెంటర్‌ను గురువారం ఉదయం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్‌ఓ గాయత్రిదేవిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్స్‌ల భద్రత, స్ట్రాంగ్ రూమ్ ఎంపిక, ఓట్ల లెక్కింపుకు అవసరమయ్యే గదులు, అక్కడ వసతుల ఏర్పాట్లు, బ్యారికేడింగ్ తదితర అంశాలపై ఆమె అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, షామియాన, బ్యారికేడింగ్, మెష్‌ల ఏర్పాట్లు, వెహికల్ పార్కింగ్‌కు తదితరాలకు సంబంధించిన పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ఎన్నికల్లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 49 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున బ్యాలెట్ పేపర్లు లెక్కించి వేసేందుకు ట్రేలపరిమాణం, కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు కూర్చునేందుకు సరిపడా స్థలం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూధన్,



ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

జెఎన్‌టియు ప్రిన్సిపాల్ సుజాత, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, ఆర్‌అండ్‌బిఎస్‌ఈ ఓబుల్‌రెడ్డి, ఈఈ ప్రసాద్‌రెడ్డి, డిఈ బాల కాటమయ్య, నోడల్ అధికారులు, స్థానిక తహశీల్దారు శ్రీధర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బచ్చులకు చంద్రబాబు నివాళి



బచ్చుల అర్జునుడు మృతదేహానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

**గన్నవరం(కృష్ణా), మార్చి 2, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ క్రమశిక్షణాసంఘం చైర్మన్, ఎమ్మెల్సీ, గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ బచ్చుల అర్జునుడు మృతదేహానికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. నెల రోజుల క్రితం అర్జునుడు గుండెపోటుకు గురికాగా అప్పటి నుండి విజయవాడలోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించటంతో గురువారం సాయంత్రం వైద్యశాలలోనే తుదిస్వాశ విడిచారు. అర్జునుడు మృతదేహాన్ని కార్యకర్తల సందర్శనార్థం గురువారం రాత్రి గన్నవరంలోని టిడిపి కార్యాలయానికి తరలించారు. అర్జునుడు మరణవార్త తెలిసిన వెంటనే హైదరాబాద్‌లో ఉన్న చంద్రబాబునాయుడు విమానంలో గన్నవరం చేరుకుని, టిడిపి కార్యాలయంలో అర్జునుడు మృతదేహంపై పార్టీపతాకాన్ని ఉంచి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అర్జునుడు కుమారుడు బోస్‌కు ధైర్యం చెప్పారు. విజయవాడ యంపి కేశినేని నాని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ యంపి కొనకళ్ళ నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, జలీల్‌ఖాన్ తదితరులతోపాటు, గన్నవరం నియోజకవర్గ నాయకులు, పెద్దసంఖ్యలో పార్టీ కార్యకర్తలు గన్నవరంలోని పార్టీ కార్యాలయానికి చేరుకుని బచ్చుల మృతదేహానికి నివాళులర్పించారు. కాగా బచ్చుల అర్జునుడు మృతదేహాన్ని శుక్రవారం ఉదయం ఆయన స్వగ్రామమైన మచిలీపట్నం తరలించి అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# హయగ్రీవ ఫార్మ్ డెవలపర్ సంస్థ నిర్మాణ పనులపై హైకోర్టు స్టే

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** హయగ్రీవ ఫార్మ్ డెవలపర్ సంస్థ విశాఖ జిల్లా ఎండాడ గ్రామ పరిధిలో చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం(హైకోర్టు)కీలకాదేశాలు జారీ చేసింది. రెండు వారాల్లో ఈ అంశంపై విశాఖ జీవీఎంసీ కమిషనర్‌కు వివరణ ఇవ్వాలని హయగ్రీవను ఆదేశించింది. జీవీఎంసీ కమీషనర్ గతంలో జారీ చేసిన నోటీసును సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది.ఇక మీదట హయగ్రీవ చేపట్టే నిర్మాణ పనులు జీవీఎంసీ కమీషనర్ జారీ చేయబోయే తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని ధరా మ్రసనం తేల్చి చెప్పింది.విశాఖపట్టణం జిల్లా ఎండాడ గ్రామ పరిధిలో హయగ్రీవ ఫార్మ్ డెవలపర్స్ సంస్థ చేపడుతున్న నిర్మాణ పనులను నిలిపివేయాలని జీవీఎంసీ కమీషనర్‌కు గత నెల 15న ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో హయగ్రీవ ఫార్మ్ డెవలపర్స్ సంస్థ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది.ఈ వ్యాజ్యంపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ విచారణ జరిపారు.విచారణలో భాగంగా రెండు వారాల్లో జీవీఎంసీ కమీషన్ వివరణ ఇవ్వాలన్నారు.వివరణ అందుకున్న వెంటనే దాని పరిగణనలకి తీసుకుకుని మూడు వారాల్లో తుది ఉత్తర్వులను జారీ చేయాల్సిందిగా కమిషనర్ ఆదేశించారు.ఆ ప్రక్రియ ముగిసేంత వరకు పనుల నిలిపివేయాలంటూ కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఇచ్చింది.



# చెంచు కుటుంబాలకు అందుబాటులో అంబులెన్స్

## ఆర్డిటి సంస్థకు అందించిన ఐసిఐసిఐ ఫౌండేషన్

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో** నల్లమల అటవీ ప్రాంతంలోని లోట్టు 88 గ్రామాలలో నివశిస్తున్న చెంచు కుటుంబాలకు ఆరోగ్య సదుపాయం కల్పించడం కోసం, ఆర్డిటి వారికి ఐసిఐసిఐఫౌండేషన్ రూ.29లక్షలు విలువ చసే అంబులెన్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేష్, జోనల్ హెడ్, ఐసిఐసిఐ ఫౌండేషన్, ఎన్.హారీష్‌బాబు, జోనల్ హెడ్, ఐసిఐసిఐ బ్యాంక్, శిరీష, ప్రాజెక్ట్ మేనేజర్, ఐసిఐసిఐ ఫౌండేషన్ వారు విశాల ఫెర్రర్, డైరెక్టర్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెక్టార్, ఆర్‌డిటికి తిప్పేస్వామి ఆర్‌డిటి చైర్మన్ సమక్షంలో వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐసిఐసిఐ అధికార్లు ఆర్‌డిటి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా సంస్థకు వారి సహాయము కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీ సయ్యద్, రీజనల్ హెడ్ వీరాస్వామి, రిటైల్స్ హెడ్ సేల్స్, సురేష్‌కుమార్, బ్రాంచ్ మేనేజర్ తదితర ఐసిఐసిఐ అధికారులు, బి.వై.నాగప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ సాగర మూర్తి, డైరెక్టర్, ఆర్‌డిటిసి సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డిని నమ్మి రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయా?

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**మంగళగిరి, మార్చి 02,ప్రభాతవార్త :** నాలుగేళ్ళపాటు నిద్రనటించిన జగన్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తుండడంతో రాష్ట్రంలోని యువతను మభ్యపెట్టి మాయచేయడానికే విశాఖపట్నంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసిందని,జగన్ దుర్మార్గాలు,అవినీతి గురించి తెలిసిన వారెవరైనా పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి వస్తారా అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.స్థానిక పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు,ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో కలసి రాష్ట్రంలో పారిశ్రామికరంగం దుస్థితి, పారిశ్రామిక వేత్తలపై జగన్ అండ్ కో దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని వివరిస్తూ వాస్తవాలతో కూడినపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి కి రాష్ట్రంపై ప్రజలపై ప్రేమాభిమానాలుంటే,వారికి అబద్దాలు చెప్పి,మోసగించి అధికారంలోనికి వచ్చేవాడుకాదన్నారు.చంద్రబాబు హాయాంలో మూడుసార్లు పారిశ్రామిక



సదస్సులు నిర్వహించి విరివిగా రూ.16లక్షలకోట్ల పెట్టుబడులు ఆకర్షించి వాటికి సంబంధించిన ఎంఓయులు కుదుర్చుకోవడం జరిగిందని గుర్తుచేశారు.టిడిపి ప్రభుత్వంలో 5.13లక్షల ఉద్యోగాలు వచ్చినట్లు,జగన్ కెబినెట్‌లోని పరిశ్రమల మంత్రే (స్వర్గీయ మేకపాటి గౌతమ్‌రెడ్డి) చెప్పారన్నారు.నాలుగేళ్ళ పాలనలో తన అవినీతి,ధనదాహంతో రాష్ట్ర పారిశ్రామికరంగాన్ని సర్వనాశనం చేసిన జగన్,విశాఖలో జరిగే సదస్సులో చెంపలేసుకొని పారిశ్రామికవేత్తల్ని యువతను క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.విశాఖలో ఏర్పాటు కావాల్సిన లులూ గ్రూప్,అదానీ డేటా సెంటర్,ఫ్రాంక్లిన్ టెంపుల్టన్,రాయలసీమకు రావల్సిన జాకీ పరిశ్రమ వంటివి జగన్ దెబ్బకు తారెత్తిపోయి రాష్ట్రానికి గుడ్ బై చెప్పాయని విమర్శించారు.విశాఖలో ఏర్పాటుకావాల్సిన మెట్రోరైల్ ప్రాజెక్టు,అక్కడున్న స్టీల్ ప్లాంట్ ఏమయ్యాయో జగన్‌కు తెలియదా? అని ప్రశ్నించారు.కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సీఎం మూడుసార్లు శంఖుస్థాపనలు చేశాడు.ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిశ్రమలన్నీ పొరుగు రాష్ట్రాలబాట పట్టాయని ఆరోపించారు.అనేక మంది పారి శ్రామికవేత్తలు జగన్ అవినీతి దుర్మార్గాల దెబ్బకు బెంబేలెత్తిపోయి.రాష్ట్రం విడిచిపోయారని ఘాటుగా విమర్శించారు.ప్రత్యేకహోదా తెస్తాను...పరిశ్రమలు వద్దన్నా రాష్ట్రానికి వస్తాయని ప్రతిపక్షనేత హోదాలో ఊదరగొట్టిన జగన్,ముఖ్యమంత్రి అయ్యాక ప్రత్యేకహోదా కోసం ఏం చేశాడో రాష్ట్రయువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విశాఖలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో ముందు రాష్ట్రానికి,ఏపి యువతకు తానుచేసిన అన్యాయంపై జగన్ తాము అడిగిన ప్రశ్నలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# గ్యాస్ ధర పెంపునకు నిరసనగా బిఆర్ఎస్ మహాధర్నా

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 2, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ అనేక మంది బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిశితంగా విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు ఖాళీ సిలెండర్లను ప్రదర్శించారు. ఈ మహాధర్నాలో పాల్గొన్న రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను తక్షణమే



మహాధర్నాలో ప్రసంగిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ, చిత్రంలో డి.నాగేందర్, కార్పొరేటర్లు తదితరులు

తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చే కానుక ఇదేనా అని వారు ప్రశ్నించారు. 2014లో గ్యాస్ సిలీండర్ ధర కేవలం 400 రూపాయులు ఉండేదని, ఆది ఇప్పుడు 1200 రూపాయలకు పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకు ముందే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఇప్పుడు వంట గ్యాస్ ధర పెంచడంతో మహిళలు అనేక ఇబ్బందులకు గురికావాల్సివస్తుందన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలాసీతారామన్ హైదరాబాద్ నగరానికి వచ్చే కేంద్రప్రభుత్వంపై గొప్పలు చెపుతారని, ప్రశంసల వర్షం గుప్పిస్తారని, వంటగ్యాస్ ధర పెంచి మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. ఈ ధర్నాలో పలువురు కార్పొరేటర్లు, ఆనేక మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కారు బీభత్సం

## రెండు కార్లు.. 9 బైక్‌లు పూర్తిగా ధ్వంసం

**చేవెళ్ల, మార్చి 2, ప్రభాతవార్త:** అతివేగంగా అజాగ్రత్తగా కారును నడుపడంతో కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా కారును నడుపడంతో మరో కారుకు ఢీ కొట్టి మళ్లీ ఇంకొక కారును ఢీకొడుతూ మరో 9 బైక్‌లను ఢీ కోట్టిన న ం ఎ ం ట న గురువారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండల కేంద్రంలో జరిగింది.చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌కుమార్ కథనం ప్రకారం చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చేందిన రాజ శేఖర్‌రెడ్డి తన కీయా కారులో మల్కాపూర్ నుండి చేవెళ్లకు అతి వేగంగా వస్తుండగా చేవెళ్ల మండల కేంద్రం లోని జర్నలిస్టు



అతివేగంగా నడిపిన కారు బీభత్సంలో నుజ్జునుజ్జయిన దృశ్యం

కాలనీలోని పార్క్ చేసిన కారును ముందుగా ఢీ కొట్టింది. తరువాత పైకి ఎగిరి మరో కారును ఢీ కోట్టి రోడ్డు పక్కన గల మరో 9 బైక్‌లను ఢీ కోట్టుకుంటు వెళ్లింది. అతివేగంగా ఢీ కోట్టడంతో కారు పైకి లేచి కింద పడి పెద్ద శబ్దం వచ్చిందని తెలిపారు.పెద్ద ఎత్తున శబ్దం రావడంతో ఇండ్లల్లో ఉన్న ప్రజలు భయటి వచ్చారు. కారు సృష్టించిన బీభత్సంలో ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు. కారు పలు కార్లను ఢీ కోట్టిన ప్రమాదంలో కారు నడుపుతున్న రాజశేఖర్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి హుటహుటిన చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

# హుస్నాబాద్ 'పప్పసుద్ద'తో ప్రాజెక్టు పూర్తికాదు..

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రారంభిస్తుంది!

- ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై నిప్పులు చెరిగిన పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి

**హుస్నాబాద్/అక్కన్నపేట, మార్చి 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని మెట్టప్రాంతమైన గండిపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి సాగునీటిని అందించడం ఇక్కడి 'పప్పుసుద్ద' సతీష్‌కుమార్‌తో అయ్యే పనికాదని గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరంభిస్తుందని పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటంచారు. హాథాసే హాథ్ జోడో యాత్రలో భాగంగా హుస్నాబాద్‌లోని అక్కన్నపేట మండలం గండిపల్లి ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రాంతంలోని ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరిగిందనే తలంపుతో 2007లో గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో జలాశయాన్ని 8 టిఎంసిల వరకు పెంచి కుర్చీ వేసుకుని మరీ నిర్మిస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాజెక్టు పనులను చేపట్టిన సమయంలో సోయిలోలేని సిద్దిపేట జిల్లాలోని మల్లన్నసాగర్, కొడపోచమ్మసాగర్, రంగనాయక్‌సాగర్‌లను పూర్త చేశారన్నారు. కరువు మెట్టప్రాంతమైన గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టును ఇంతవరకు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. సాధారణ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చే కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాజెక్టును పూర్తిచేసి రైతాంగానికి సాగునీటిని తీసుకువచ్చి ప్రజలకు అంకితం చేస్తుందని ప్రకటించారు. రాష్ట్రంలోని ఒక్క శాసనసభ్యునికి కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని సిఎం హుస్నాబాద్ శాసన సభ్యుడు సతీష్ కుమార్ ఇంటికి వస్తారని ఆయన వ్యాఖ్యానించారు. హ ు స్నా బ ా ద్ శాసనసభ్యుడు వొడితెల సతీష్‌కుమార్‌ను పప్పుసుద్దగా అభివర్ణించిన రేవంత్‌రెడ్డి అసలు నాడు తెలంగాణను సాధించిన కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్, అంజన్‌కుమార్‌యదవ్, మధుయాష్కీగౌడ్,సురేష్‌షెట్కార్‌ల చొరతోనే ప్రతిపక్ష నాయకురాలు అయిన సుష్మాస్వరాజ్‌ను ఒప్పించి తెలంగాణకు మద్దతును కూడగట్టాక జరిగిన ఎన్నికల్లో ప్రజలు కెసిఆర్‌కు పట్టం కట్టారని వివరించారు. ఇక అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం సైతం ఈ ప్రాజెక్టుపై వివక్ష ఎందుకు చూపారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గండిపల్లి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**రేవంత్‌వి తుపాకీరాముడి మాటలు!: వొడతెల సతీష్‌కుమార్**

పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి తన పదవికి తగ్గట్లుగా కాకుండా ప్రజల ప్రాపకం కోసం ఇష్టారాజ్యంగా అవాకులు చవాకులు పేలడం పరిపాటి అని ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి తుపాకీరాములు మాటలు మానుకుని ప్రజల మన్ననలు పొందితే బాగుంటుదని హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితెల సతీష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ ప్రాంతంలో గురువారం తన యాత్రలో భాగంగా విచ్చేసి గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులపై తగని వ్యాఖ్యలు చేయడంపై ఆయన భగ్గుమన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు త్వరలోనే పనులను పూర్తి చేసి సాగునీటిని రైతాంగానికి అందించనున్నామని ప్రకటించారు. ఇక గండిపల్లి ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డి ఒక జోకర్‌లాగా మాట్లాడుతున్నారని విరుచు కుపడ్డారు. గండిపల్లి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పూర్తయిందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో వైఎస్‌కు సన్నిహితులైన వారు ముఖ్యంమంత్రిపై ఒత్తిడి తెచ్చి హుస్నాబాద్‌కు ప్రాతినిథ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లు పదవుల్లో ఉండి పనులు చేయించకుండా చేశారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సంప్రదించి నిర్వాసిత రైతాంగానికి ఎస్టీ కార్పొరేషన్ నుండి రూ. 8లక్షల ప్యాకేజీని ఇప్పిస్తామని చెప్పారు.




# ఇన్‌స్టాగ్రామ్‌లో 20 మిలియన్స్ మైలురాయి

## ఫస్ట్ సౌత్ ఇండియన్ యాక్టర్ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌క్రేజ్‌కి సౌత్‌ఇండియాలో అభిమానుల అభిమానానికి అవధులు లేవు.. పుష్ప లాంటి బ్లాక్‌బస్టర్‌తో పాపులారిటీని నార్త్‌ఇండియానే కాకుండా ప్రపంచంలో అభిమానుల్ని సంపాదించుకున్నారు.. అభిమానులు ఆయన్ని కింగ్ ఆఫ్ సోషల్ మీడియా అని పిలుచుకుంటారు.. ఆయనసినిమాల కంటెంట్ ఏదైనా ఆన్‌లైన్‌లో విడుదలైతే చాలు సాధారణంగా అగ్రస్థానంలో ఉంటుంది.. అంతేకాదు పొరుగు రాష్ట్రాల్లో మరియు ఉత్తరాదిలో కూడ భారీ ఫాలోయింగ్‌ఉంది.. సోషల్‌మీడియాలో మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నారాయన.. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఎక్కువ మంది ఫాలోవర్లను కలిగి ఉండటం ద్వారా 20 మిలియన్స్ మైలురాయిని సాధించిన తొలి దక్షిణ భారత నటుడుగా రికార్డు సాధించారు. అల్లు అర్జున్ అటు ఫ్యామిలీకి ఇటు అభిమానుల అభిమానానికి చాలా విలువనిస్తారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా సోషల్‌మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉంటారు. అతను తన భార్య స్నేహ మరియుల పిల్లలు ఆయాన్, అర్హాతో ఆయన చిత్రాలు మరియు వీడియోలను పంచుకోవటంలో ప్రసిద్ధిచెందారు. ఐకాన్‌స్టార్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న సీక్వెల్ పుష్ప ది రైజ్ చిత్రీకరణలో ఉన్నారు. పుష్ప దిరూల్ , ఎర్రచందనం స్మగ్లర్ అయిన పుష్పరాజ్ పాత్రను పోషించటం ద్వారా హాట్ ఫేవరేట్‌గా మారింది.

# బిగ్ అచీవ్‌మెంట్: 54కేంద్రాల్లో 50 రోజులు కంప్లీట్

ప్రతివారం అనే రిలీజ్‌లు స్క్రీన్స్ కోసం పోటీపడుతున్న నేపథ్యంలో థియేట్రికల్ బిజినెస్ 2-3వారాల వ్యవహారంగా మారింది. ఈ తరుణంలో సినిమా50 రోజులపాటు నాన్‌స్టాప్‌గా థియేటర్‌లో నడపటం అరుదైన, పెద్ద విజయం.. నటసింహ నందమూరి బాలకృష్ణ వీరసింహారెడ్డి సినిమా థియేటర్లలో విజయవంతంగా 50 రోజుల రన్ పూర్తిచేఉకుంది. అన్నివర్గాలకు సంబంధించిన



చిన అంశాలతో కూడిన మంచి కంటెంట్ చిత్రాలను పోటీతో సంబంధంలేకుండా ప్రేక్షకులు ఎల్లపుడూ ఆదరిస్తున్నారనే వాస్తవాన్ని నిరూపించింది.. ఈచిత్రం 23 డైరెక్టు, 34 షిఫ్టింగ్ థియేటర్లలో ఈ ఫీట్‌ను సాధించింది. ఇది బాలకృష్ణకు హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది.. వీర సింహారెడ్డి పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కాదు. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహించిన ఈచిత్రంలో బ్రీత్ టేకింగ్ యాక్షన్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషన్స్, అకట్టుకునే డ్రామా సమపాళ్లలో ఉన్నాయి.. బాలకృష్ణ తండ్రి, కొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. శ్రుతిహాసన్ కథానాయికగా నటించింది.. హనీరోజ్, వరలక్ష్మిశరత్‌కుమార్, దునియా విజయ్ కీలకపాత్రల్లో నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించింది..థమన్ సంగీతం ఒక చార్ట్‌బస్టర్ అల్బమ్‌ను అందించారు.

# 'మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి'

'బాహుబలి'తో దేవసేనగా ప్రపంచ వ్యాప్తంగా తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్న స్వీటీ బ్యూటీ అనుష్క..మోస్ట్ టాలెంటెడ్ అన్పించుకున్న జాతిరత్నం నవీన్‌పోలిశెట్టి జంటగా నటించిన సినిమా ఫస్ట్‌లుక్ టైటిల్ ను విడుదల చేశారు. వీరి కలయికలో సినిమా అనౌన్స్‌మెంట్ అయిన పుడే పరిశ్రమతోపాటు ప్రేక్షకుల్లో కూడ ఓ రకమైన ఆసక్తి ఏర్పడింది. ఆ ఆసక్తిని రెట్టింపు చేసేలా ఫస్ట్‌లుక్ టైటిల్‌ను అనౌన్స్‌చేసింది యూనిట్.. అనుష్క, నవీన్ పేర్లు కలిసి వచ్చేలా.. చూడగానే ఆకట్టుకునేలా ఈచిత్రానికి మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి.. అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఈ టైటిల్‌కు




అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.. చాలా క్యాచీగా ఉండటం తో పాటు సినిమా కథకు కూడ ఈ టైటిల్ సరిగ్గా సరిపోయేలా ఉంటుంది అంటోంది మూవీ టీం.. ఈసినిమాలో నవీన్ సిద్దు పోలిశెట్టి అనే స్టాండప్ కమెడియన్‌గా అనుష్క, అన్విత రవళిశెట్టి అనే చెఫ్ పాత్రలో నటించారు. పి.మహేష్‌బాబు దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్ నిర్మించింది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో గతంలోఅనుష్క ప్రధానపాత్రలో నటించిన 'భాగమతి' బాక్సాఫీసు ను షేక్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు రాబోతున్న ఈ చిత్రాన్ని కూడా అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా రూపొందించారు దర్శకుడు పి.మహేష్‌బాబు.. నిశ్శబ్దం చిత్రంలో అద్భుత నటనతో ఆకట్టుకున్న అనుష్క , తన ఇమేజ్‌కు తగ్గట్టుగా అద్భుతమైన స్క్రిప్టు కావటంతో కొంత గ్యాప్ తీసుకుని ఈ పాత్రకు ఓకే చెప్పారు. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతిరత్నాలు సినిమాలతో యువతరంతోపాటు అన్నివర్గాల ప్రేక్షకుల చేత మంచి నటుడిగా ప్రశంసలు అందుకున్న నవీన్ పోలిశెట్టి కూడ గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా ఇది.. ఈచిత్రం ఈ వేసవికి తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. భారీ అంచనాలతో ఆసక్తికరమైన కలయికలో రాబోతున్న ఈచిత్రానికి రథన్ సంగీతం అందిస్తున్నారు.




# సూపర్‌స్టార్ స్టన్నింగ్ న్యూ లుక్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు దేశంలోనే మోస్ట్ డిజైరబుల్ మ్యాన్.. మహేష్ తన ఫిట్నెస్‌తో చాలా సార్లు ఆశ్చర్యపరిచారు. మహేష్‌బాబు ఫిట్నెస్ ఫ్రీక్ అని చాలా మందికి తెలియదు.. పర్ఫెక్ట్ ఫిజిక్‌ను మెయింటెన్ చేయటానికి రెగ్యులర్‌గా జిమ్ చేస్తారు. మహేష్ తన బాడీని చక్కటి టోన్‌తో ఉంచుతారు. నిరంతరం శరీరపై శ్రద్ధ చూపిస్తారు.. మహేష్ డెడికేషన్ ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వడంలో సహాయపడుతుంది.. ఆయన స్టన్నింగ్ న్యూలుక్‌తో అభిమానులను అలరించారు. గ్రీక్‌గాడ్‌గా కన్పిస్తున్న ఈ ఫొటో సోషల్‌మీడియాలో ప్రతి ఒక్కరినీ మెస్మరైజ్ చేస్తోంది.. వెస్ట్ , షార్ట్స్ ధరించి తన బైసప్స్‌ను చూపించారు. జిమ్ వర్కవుట్స్ కారణంగా మహేష్ చార్మ్‌ను కోల్పోలేదు.. నిజానికి మహేష్ గతంలో కంటే మరింత ఆకర్షణీయంగా కన్పిస్తున్నారు. ప్రస్తుతం మహేష్‌బాబు ఎస్‌ఎస్‌ఎంబి 28లో నటిస్తున్నారు. ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు.


# 'బేబీ' మూవీ పాటతో ఆర్య దయాళ్ తెలుగుతెరకు పరిచయం

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటించిన సినిమా 'బేబీ'.. సాయి రాజేష్ డైరెక్టు చేసిన ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు.. ఈసినిమా నుంచి ఆ మధ్య విడుదలైన ' ఓ రెండు ప్రేమ మేఘాలిలా..' పాటకు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి నుంచి గొప్ప స్పందన



వచ్చింది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. మెలోడీగా ఎంతోమందికి ఫేవరేట్ సాంగ్‌గా నిలిచింది.. ఇక అంతకు మించిన మెలోడీతో మరో పాటతో సిద్ధమైంది బేబీ యూనిట్.. ఈసారి మలయాళంలో మోస్ట్ ఫేమస్ సింగర్‌గా పేరు తెచ్చుకున్న ఆర్య దయాళ్ చేత ఈ ఈచిత్రంలోని రెండో పాటను పాడించటం విశేషం.. ఓ పెద్ద బెడ్జట్ సినిమా పాట లాగా ఆర్యదయాల్ పాడుతుండగా, ఈ గీతాన్ని వీడియోగానూ చేశారు, త్వరలోనే ఈపాటను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా సింగర్ చేత చేయించిన లిరికల్ వీడియో పూర్తయింది. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడారు..బేబీ ఫస్ట్‌సాంగ్ పెద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిందన్నారు. ఇప్పటి వరకు అన్ని డిజిటల్ ఫ్లాట్‌ఫామ్స్‌లో 20 మిలియన్ వ్యూస్ సంపాదించుకుందన్నారు.. ఇపుడు రెండో పాటను సింగర్ ఆర్యచే పాడించటం జరిగిందన్నారు. మొదటి పాటకు మించి ఇది హిట్ అవుతుందన్నారు. ఈ పాట తర్వాత తెలుగు ప్రజలు ఆమె వాయిస్‌తో ప్రేమలో పడతారని అన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి మ్యూజికల్ హిట్ అవుతుందనే నమ్మకంతోఉన్నామన్నారు. రెండో లిరికల్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. సింగర్ ఆర్యదయాల్ మాట్లాడుతూ, తెలుగు పాట కోసం ఇంత మంచి భాష నేర్చుకోవటం సంతోషంగా ఉందన్నారు. రికార్డింగ్ అంతా చాలా ఫన్నీగా జరిగిందన్నారు. కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ ధీరజ్ మెగిలినేని తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని త్వరలో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష' టీజర్



చరిత్రలో ఇలాంటి సంఘటన జరగటం ఇదే మొదటిసారి అని సాయిచంద్ ఓ విషయాన్ని గురించి ప్రస్తావించారు. అదే సమయం లో ఓ జీపు అడవి మార్గం గుండా ప్రయాణించి ఓభవంతి ముందు ఆగుతుంది. అదే సమయంలో దీనికి పరిష్కారం ఉందా? లేదా? అని ఓ వ్యక్తి సాయి చందన్‌ను ప్రశ్నించగా.. దీని నుంచి బయట పడటానికి మనకు ఒకే ఒక మార్గం ఉందని సాయిచంద్ మార్గాన్ని చెబుతారు. సాయిచంద్ చెబుతున్న సమస్యకు పరిష్కారం ఏంటనేది తెలియాలంటే విరూపాక్ష సినిమాచూడాల్సిందే అంటున్నారు మేకర్స్.. సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం విరూపాక్ష.. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు.బి సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా రేంజ్‌లో ఈచిత్రాన్ని ఏప్రిల్ 21న భారీఎత్తున రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. గురువారం విరూపాక్ష టీజర్‌ను పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ విడుదల చేశారు.1990లో జరిగే కథలో ఓ ప్రాంతంలోని ప్రజలు విచిత్రమైన సమస్యతో బాధపడుతుంటారని టీజర్‌ను చూస్తే తెలుస్తోంది.. ప్రశ్న ఎక్కడ మొదలైందో సమాధానం అక్కడే వెతకాలని , ఏదో పుస్తకాన్ని హీరో చదువుతుండటం , ప్రమాదాన్ని దాటటానికి నా ప్రయాణం అని హీరో సాయిధరమ్‌తేజ్ చెప్పటం వంటి సన్నివేశాలు ఆకట్టుకున్నాయి.. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. స్టార్ డైరెక్టర్ సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించటం విశేషం.



# నటుడిగా నాకిది ఒక సవాల్.

భారతీయ చిత్ర పరిశ్రమలో మోస్ట్ పాపులర్ స్టార్స్‌లో ఒకరైన వెంకటేష్ దగ్గుబాటి నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'రానా నాయుడు'తో స్ట్రీమింగ్‌లోకి అడుగుపెట్టటానికి సిద్ధంగా ఉన్నారు.. ఈ సిరీస్ యాక్షన్ క్రైమ్ డ్రామా అభిమానులకు థ్రిల్లింగ్ వాచ్ అని భరోసా ఇచ్చింది.వెంకటేష్ కెరీర్‌లో రానా నాకయుడు ఒక ముఖ్యమైన మైలురాయి.. ఎందుకంటే ఇది లాంగ్ స్టోరీ థ్రిల్లింగ్ టెల్లింగ్ ప్రపంచం లోకి వెంకటేష్ మొదటి ప్రయత్నం మాత్రమే కాదు. వెంకటేష్ అన్నయ్య సురేష్‌బాబుగారి అబ్బాయి రానాతో కలిసి నటిస్తున్న తొలి ప్రాజెక్టు.. కెరీర్‌లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించిన వెంకటేష్ ఈ సిరీస్‌లో నాగనాయుడు పాత్రలో కన్పించనునాన్రు. తన అబ్బాయితో తలపడే పాత్ర ఇది.. తండ్రి కొడుకులుగా ఇద్దరూపోటీపోటీ పాత్రలు చేస్తున్నారు. ఈ సిరీస్ కోసం పనిచేసిన తన అనుభవం, స్ట్రీమింగ్ ఫార్మాట్ విశేషాలను వెంకటేష్ పంచుకున్నారు. ఇది ఇప్పటి వరకు నాకు ఒక ఎగ్జయిటింగ్ ప్రయాణం . సిరీస్‌లో పనిచేయటానికి ఒక చిత్రంలో పనిచేయటానికి చాలా తేడా ఉంటుం ది.. కథ చెప్పే వేగం శైలికి అలవాటు పడటానికి కొంత సమయం తీసుకుంది అని అన్నారు. నెగిటివ్ పాత్రను పోషించటం నా వరకూ రిఫ్రెష్ మార్పు.. క్రాఫ్ట్ యొక్క కొత్త కోణాలను అన్వేషించటానికి దోహదపడింది.. సంక్లిష్టమైన పాత్రలు నన్ను ఆకర్షిస్తాయి.. రానా నాయుడు లో చేసింది కూడ అలాంటి పాత్రే. పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న పాత్రను పోషించటం సవాలుగా అన్పించి నప్పటికీ ఈ పాత్ర తృప్తిని ఇచ్చింది అన్నారు. రానాతో పంచు కోవటం గురించి మాట్లాడుతూ రానాకి ఎదురుగా వార్ చేయటం అంత సులువు కాదు. నటుడిగా నాకిది ఒక సవాల్.. ఆఫ్ స్క్రీన్ మాకు గొప్ప ఈక్వేషన్ ఉంది. బాబాయ్ అబ్బాయి కంటే మేం స్నేహితుల లాంటి వాళ్లం.. కానీ తెరపై, ఒకరంటే ఒకరికి పడని తండ్రి కొడుకులుగా వార్ ఈక్వేషన్ తీసుకురావటం కష్టం.. ఒక నటుడిగా ఆర్ట్‌లో ఇది చాలా సంతోషకరమైన భాగం.. ఇప్పటి వరకు అనుభవించని పరిస్థితులను, భావోద్వేగాలతోపాటు ప్రేక్షకులు పాత్రలతో కనెక్ట్ అవుతారు. ఇది కచ్చితంగా మా ఇద్దరికీ కొత్త ప్రయత్నం మేం కలిసి పనిచేశాం.. మా పాత్రలకు జీవం పోయటానికి ఒకరికొకరు సూచనలు తీసుకున్నామన్నారు. రానానాయుడులో వెంకటేష్‌ను ప్రేక్షకులు మును పెన్నడూ చూడని పాత్రలో చూస్తారు. గ్రిప్పింగ్ కథాంశం, హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు , పవర్‌హౌస్ ఫెర్ఫామెన్స్ కోసం మంచి క్రైమ్ డ్రామాను ఇష్టపడే అందరూ తప్పక ఈ సిరీస్ చూడాలని మేకర్స్ కోరారు. ఈనెల 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది.

> **బాబాయ్ అబ్బాయి కంటే మేం స్నేహితుల లాంటి వాళ్లం.. కానీ తెరపై, ఒకరంటే ఒకరికి పడని తండ్రీ కొడుకులుగా వార్ ఈక్వేషన్ తీసుకురావటం కష్టం.. ఒక నటుడిగా ఆర్ట్‌లో ఇది చాలా సంతోషకరమైన భాగం..**

# యాక్షన్ థ్రిల్లర్‌గా 'గ్రంథాలయం'

వైష్ణవి శ్రీ క్రియేషన్స్ పతాకంపై విన్నుమద్దిపాటి, స్మిరితరాణి బోర, కాలికేయ ప్రభాకర్. కాశీవిశ్వనాథ్, డాక్టర్ భద్రం , సోనియాచౌదరి నటీనటులుగా సాయిశివన్ జంపాన దర్శకత్వం లో ఎస్.వైష్ణవిశ్రీ నిర్మిస్తున్న కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ 'గ్రంథాలయం'.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.. మార్చి 3న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్, బిగ్‌బాస్‌ఫేమ్ వినయన, బి.విఎస్ రవి, ఓబుళ సుబ్బారెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, డిఎస్‌రావ్ తదితరులతో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. బివిఎస్‌రవి, బెక్కం వేణుగోపాల్ చేతులమీదుగా బిగ్ టిక్కెట్‌ను విడుదల చేశారు. ప్రమోషన్లలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ఒక క్యాంపెయిన్‌ను ఏర్పాటుచేశ్రారు. గ్రంథాలయం టీం ఇచ్చిన క్లూను గెస్ చేసినవారిలో కొందరిని




సెలక్ట్ చేసి వారిలోని 10 మందికి సిల్వర్ కీ చైన్, విన్నర్ అయిన వారికి 1 గోల్డ్ కీచైన్ ఇవ్వటం జరుగుతుంది. అలా విన్ అయిన గణేష్ అనే వ్యక్తికి రూ.లక్ష విలువైన గోల్డ్ కీచైన్‌ను ఇస్తామని నిర్మాత అనౌన్స్ చేశారు. ఈసందర్భంగా విన్నర్ గణేష్ మాట్లాడుతూ, ఈ క్యాంపెయిన్‌లో పార్టిసిపేట్ చేసి గెలుచుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. చిత్ర దర్శకుడు సాయి శివన్ మాట్లాడుతూ, కల కన్న కథ ఇది అని ఇంతకుముందే చెప్పామని, నేను సినిమాచేద్దాం అని కలలు కన్నానని అన్నారు. కానీ నా కొచ్చిన కలను కథగా రాస్తానని అనుకోలేదన్నారు.. అలా రాసేలా ప్రేరేపించిన కథే ది మహా తంత్ర్ మిస్ట్రీ ఆఫ్ డెత్.. అన్నారు. ఇది కొత్త కంటెంట్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుందన్నారు. హీరో విన్ను నేను వైరం సినిమా ద్వారా కలుసుకోవటం జరిగిందన్నారు. మమ్మల్ని నమ్మి వైష్ణవిశ్రీ క్రియేషన్స్ ఖర్చుకు వెనుకాడకుండా ఈసినిమానునిర్మించిందన్నారు. ఇలాంటి మంచిసినిమా చేసే అవకాశం కల్పించినందుకు వారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో బెక్కం వేణుగోపాల్, నిర్మాత అయ్యప్ప అల్లంనేని, హీరో విన్ను, హీరోయిన్ స్మిరితరాణి తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటోలుక్: ఐశ్వర్య మీనన్

# పోషకాల జొన్నలు !

అధిక బరువుతో బాధపడేవారు దాన్ని తగ్గించుకోవడానికి వివిధ ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు విపరీతమైన వర్కవుట్లు చేస్తే, మరికొందరు ఆహారపుటలవాట్లు మార్చుకుంటారు ఇంకొందరైతే బరువు తగ్గాలని తిండి కూడా మానేస్తుంటారు. అయితే ఇలా నోరు కట్టేసుకొని బరువు తగ్గించుకునే బదులు కొన్ని రకాల చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవడం మేలంటున్నారు. పోషకాహార నిపుణులు. ప్రత్యేకించి జొన్నలతో చేసిన వంటకాలను తరచుగా తీసుకోవడం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు.

- జొన్నల్లో గ్లూటెన్ ఉండదు. కాబట్టి ఇది అందరికీ మంచి ఆహారం.
- ఫైబర్ పుష్కలంగా ఉండే జొన్నలు జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి.
- రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇవి తోడ్పడతాయి.



- ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే జొన్నల్ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉండేలా చూసుకోవచ్చు. బరువు అదుపు చేసుకోవడానికి ఇదీ ఓ మార్గమే.
- ఐరన్, మెగ్నీషియం, కాపర్ క్యాల్షియం, జింక్, విటమిన్ బి-3 లాంటి పోషకాలు పుష్కలంగా ఉండే జొన్నలు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి.
- జొన్నల్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.
- రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయులను పెంచడంలో జొన్నలు సహకరిస్తాయి. తద్వారా గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది. శరీరంలో శక్తి స్థాయుల్ని పెంచడానికి, రక్తప్రసరణను మెరుగుపరచడానికి జొన్నలు తోడ్పడతాయి.

**జొన్న రొట్టెలు ...** ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలున్న జొన్నలతో వివిధ రకాల వంటకాలు తయారుచేస్తుంటాం. అయితే అన్నింటికంటే సులభంగా జొన్న రొట్టెలు చేసుకోవచ్చు. ఇందుకోసం.

**కావాల్సినవి....** 1. జొన్నపిండి-రెండు కప్పులు, వేడి నీళ్లు - సరిపడా

**తయారీ ...** ఒక గిన్నెలోకి జొన్న పిండిని తీసుకోవాలి. ఇందులోకి కొద్దికొద్దిగా వేడి నీళ్లు పోస్తూ చపాతీ పిండిలా కలుపుకోవాలి. దీన్ని ఓ అరగంట పాటు పక్కన పెట్టాలి. ఆపై పిండిని మరోసారి కలుపుకొని రొట్టెల్లా ఒత్తుకోవాలి. లేదంటే చపాతీ కర్రతోనైనా చేసుకోవచ్చు. ఆపై మీడియం సైజు మంట మీద ఇనుప పెనంపై వేసి, నీళ్లు అద్దుతూ రెండు వైపులా కాల్చుకోవాలి. ఇలా సిద్ధమైన జొన్న రొట్టెల్ని ఏ కూరతో, చట్నీతో తిన్నా అమృతంలా ఉంటాయి. ❑



**చెలి చిట్కా:** గాజు సీసాలు మురికిపట్టి ఉంటే అందులో బంగాళ దుంపలని ఉడికిం చిన నీటిని వేసికడి గితే మెరిసి పోతా యి. ❑



# పరిపూర్ణ మహిళలుగా ఎదుగుదాం

'వనిత లేనిదే పురుషునకు లేదు ఘనత ! మగవాడు లేనిదే మగువకు లేదు విలువ'. వనితలు వెలుగు దివ్వెలుకారే?! ప్రకృతిలో స్త్రీ పురు షులు సమాజవికాస శకటానికి రెండు చక్రాలు శరీర నిర్మాణములో ప్రకృతిలో స్త్రీ కన్నా పురుషుడు బలిష్ఠుడై ఉండచ్చుగాక, మేధలో, విచక్షణా జ్ఞానంలో,, ఓర్పు, నేర్పుతో స్త్రీ కంటే మిన్నకాదన్నది లేదు. అన్ని రంగాల్లో అంతరిక్షంలోకి కూడా దూసుకుపోతూ మగధీరుల నధిగమించడం, వారితోధీటుగా, మరింత అకుంఠిత దీక్ష, అంకిత భావాలతో సేవలందిందిస్తూ దేశప్రగతికి తోడ్పడుతూ మహిళలు తమ ఆత్మ విశ్వాసాన్ని చాటిచెబుతున్నారు కీలకరంగమైన రక్షణ శాఖ అలనాడు, మరి ఇప్పుడు యూనియన్ బడ్జెట్‌ను అందించే ఆర్థిక శాఖామాత్యులుగా మహిళకు బాధ్యత అప్పగించారంటే మహిళలుగా మనకు ఎంత గర్వ కారణం! స్త్రీలకు 'అహం' అసూయలేమిటి? పసిబిడ్డ కూడా ఎదుటి వారి బిడ్డను తన తల్లి ఎత్తుకున్నా, మరో ఇంటి బిడ్డను ముద్దాడిన భరించలేదు అంత లేత వయస్సులో, అంటే పదహారు నెలల పసి బిడ్డలో ఈ 'మత్సరం' పుడుతుందంటారు మనస్తత్వ శాస్త్రజ్ఞులు! అలా అంకురించిన మత్సరం అనేక విధాలా ఊడలుబారి, మహా వృక్షమై చాలా మందిలో మనశ్శాంతిని దూరం చేస్తుంది అసలు 'మత్సరం' అంటే ఏమిటి? ఎదుటి వారి ఆధిత్యకతను, విజయాన్ని ప్రత్యేకతలను భరించలేకపోవడం, సహించలేక పోవడం, తనకు లేనిదానిని గూర్చి మదనపడడమే మత్సరం? ఈ ఈర్ష్య పెరిగి ద్వేషం, జుగుప్స, పగలోకి కూడా దింపుతుంది. ఇది మూడొంతులు ఆడావారిలోనే కనబడుతుం టుంది. 'అసూయ ముందు పుట్టిందా, అతివముందా? అంటే అతిశయోక్తి కాదు. స్త్రీకి, సాటి స్త్రీపై అంత మాత్సర్యం అసూయ జుగుస్సలు కూడదు. తమ లోపాలను ఆ నలుగురు ఎక్కడ చెప్పుకుని నవ్వుకుంటున్నారే మోననే అపోహకూడా, ఆ అసూయకు కారణమనుకోండి. 'ముదితల్ నేర్వగరాని విద్యగలదేముద్దా రానేర్పింపగన్!' అన్నారు. అన్ని రంగాలలో సమానముగారాణిస్తున్నాము కాకపోతే ఈ గడ్డ మీద ఆదైవం అందర్నీ సమానముగా సృష్టించలేదు. ఒక చేతి వేళ్లే సమంగా లేవుకదా? అది గ్రహించి మనకున్నదానితో తృప్తి పడడం నేర్చు కుందాము. మనకంటే దైవ్య స్థితిలో వున్నవారిని చూసి తృప్తిపడదాము. ఎదుటి వారిలోని విజయం, సామర్థ్యాలను సహృదయంతో గౌరవించడం నేర్చుకుందాము. వారి స్థాయిని అందుకేనేందుకు మేధా వ్యుత్పత్తులతో శ్రమించి ప్రయత్నించండి. సాధించలేని దేమీవుండదు. స్త్రీకి స్త్రీయే శత్రువంటారు. వారిని మీ సంకుచిత పలుకులతో, ప్రవర్తనతో అధఃపాతాళానికి త్రొక్కడానికి వ్యర్ధ ప్రయత్నాలు చేసి, మీ అమూల్య సమయాన్ని జీవితాన్ని వృధా చేసుకోకండి. మీ మనశాంతికి దూరం కాకండి మనస్సుకి మత్సరం ఒక రుగ్మత! వ్యతిరేక ఎమోషన్! బాల్యమునుండి బాలికలకే కాదు పాజిటివ్ ఆలోచనలకు, సరైన అవగాహనకు నిజాయితీగల జీవనసరళికి బాలురు కూడా అలవాటుపడేలా ప్రయత్నించండి. మానవునిలో కరుణను దయను ఎందుకు సృష్టించలేకపోతోంది జెనెటిక్‌గా సంతరించిన, పరిసరాల ప్రభావం వాళ్ల తోటి విద్యార్థులు వలన స్వతహాగా ఆ లక్షణాలు కొరడవచ్చు. ఇలాంటి ప్రేమ, భక్తి వినమ్రత తపన, వివేకం, వైరాగ్యం, సాహసం, అణకువ, శరణాగతి మొదలైన స్వాభావిక ఆధ్యాత్మిక లక్షణాలు అలవడాలంటే ముఖ్యముగా మహిళలమైన మనం బహుముఖంగా క్షమించే మన శారీరక, మానసిక సమతౌల్యతకు 'ధ్యానం' చేయాలి, అది కూడా, హృదయం మీద మెడిటేషన్, ఎందుకంటే ఎమోషన్లకు కాణాచి అయిన ఆ హృదయం మీద ధ్యానం మన మానసికశారీరక సమతౌల్యతకు ఇంతేనా దోహదం చేస్తుంది. ప్రయత్నించండి .మగువలూ మగవారితో సమానహక్కులంటూ కూడా దిగజారిపోకండి. రిజర్వేషన్‌లో ఎన్నో సదస్సు లు, ప్రతిపాదనలు, రిజర్వేషన్ ఒకరివ్వడమేమిటి? మనం వారిని అడుకోవడమేమిటి? మనం మహిళలం. అందుకు పోరాడమేమిటి, వారే రేజర్వేషన్లు ఇవ్వాలి. అంటూ మహిళలకు విచ్చేసి లోక్‌సభ స్పీకర్సు అందుకు అడ్డుపడుతున్న వారికి తనదైన శైలిలో అంటించారు. దేశము, అభ్యుదయం, ప్రగతి ఇవన్నీ ఒక పాతపాట మాత్రమే!



అవినీతి, లంచగొండితనం అత్యాచారాలు, భ్రూణహత్యలు అమానుషముగా మగువలు, చిన్నారి బాలికలకు సహితం, కన్నెసి వావివరుసాలేక కామాంధ్యుచేతుల్లో హతమావు తున్న నేటి మృగతుల్యుల చర్యలకు సభ్యసమాజం సిగ్గుపడేలా మహిళాలోకానికి అశాంతి, అభద్రత, నిర్భయచట్టాలున్నా మహిళకు దశదిశలు లోపిస్తుంటే, నిరాశావాదులౌతున్న ఈ రోజుల్లో, అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకుంటాన్నాం. మహిళలు ఎంత విద్యావతులైనా, ఉద్యోగస్తులైనా, మన సమాజంలో మనతోబాటు మన ఆడవారి సమస్యలకు స్పందనతో పరిష్కారానికి భాగస్వాములౌతున్న అన్నయ్యలు, తమ్ముళ్ల ఆడవారి అభ్యుదయానికి చేయూతనిందిస్తున్న వారిపై విశ్వాసం పెంచుకోండి! మహిళల్లో మత్సరం మన అభ్యుదయానికి సాధికారతకు గొడ్డలి పెట్టుసుమా! ఐక్యత అవసరం! పురుషుల సాహచర్యముతో సంఘటితముగా ఆత్మరక్షణ మార్షల్ ఆర్ట్స్ యోగ, క్రీడలపై మొగ్గ చూపుతూ పిల్లలు ఎదిగేలా అపురూపమైన ఆడజన్మకు సార్థకతను అందుకుని 33 శాతముకాదు అహం మత్సరం మన మహిళాలోకం పట్ల సఖ్యతగా పరిపూర్ణ మహిళలుగా చాటి చెబుదాము. 364 రోజుల్లో మనకిచ్చిన ఈ ఒక్కరోజును మహిళామాత్సకలను సంస్మరించుకుంటూ వేడుకలు జరుపుకుందాము. అంతర్జాతీయ మహిళాలోకానికి శుభాకాంక్షలతో..

\- శ్యామలాదేవి పరిమి

# లాన్ పెంపకంలో కిటుకు..

ఆకు పచ్చటి లాన్‌తో ఇంటికి ఎంతో అందం వస్తుంది. అందుకే కొందరు సింథటిక్ గ్రాస్ కార్పెట్లు పరుస్తోంటే ఇంకొందరు నర్సరీలో గడ్డి పట్టీలు కొని తెస్తున్నారు. మరికొందరు సొంతంగా లాన్ పెంచుతున్నారు. ఆదాయ మార్గంగానూ మార్చుకుంటున్నారు. మరి లాన్ పెంపకంలో కిటుకులేంటో చూడండి.

- తేమను భరించే గచ్చు మీద తడి మట్టి పోసి సమంగా సర్ది బెడ్ తయారు చేసి గడ్డినారు నాటాలి. విత్తనాలు అన్నిసార్లూ మేలైనవి కాకపోవచ్చు. గడ్డి మొక్కలు స్థిరపడే వరకూ స్ప్రింక్లర్‌తో మాత్రమే నీళ్లు చిలకరించాలి. లేదంటే మట్టిలోంచి బయటికొచ్చేస్తాయి. అప్పుడప్పుడు ఆవుపేడను నీళ్లలో కలిపి జల్లితే గడ్డికి తెగులు పట్టదు. ఏపుగా పెరుగుతుంది. మూడు నెలలకోసారి లాన్‌ను ట్రిమ్ చేయాలి. చదరపు అంగుళం స్థలంలో ఆరు మొక్కలు పెరుగుతాయి.
- లవణాలున్న నేల లాన్‌కు అనుకూలం. ఇంటి ముంగిట కొద్ది స్థలమే ఉంటే కొంత మేర గుండ్రంగా లాన్ ఏర్పాటు చేసి కుర్చీలు అమర్చుకుంటే సరి. పూలమొక్కలు, పండ్ల చెట్లు ఉన్న దగ్గర లాన్ వంపు తిరిగి చూడటా నికి చాలా బాగుం టుంది. మధ్యలో బర్డ్‌బాత్ అమరిస్తే ఆ అందమే వేరు. టెర్రస్ మీద, బాల్కనీలో ఉన్న కొద్ది స్థలంలో కూడా లాన్ ఏర్పాటు చేయొచ్చు. ఆ పచ్చిక మీద కాసేపు విశ్రాంతి తీసుకుంటే మనసూ, మెదడూ కూడా సేదతీరతాయి. ❑



# శిరోజాలకు సూపర్ ఫుడ్స్..

ఒత్తైన జుట్టు ముఖ సౌందర్యాన్ని రెట్టింపు చేస్తుంది. అందంలో భాగమైన శిరోజాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇవి శిరోజాలకు సూపర్‌ఫుడ్స్‌లా పనిచేస్తాయని చెబుతున్నారు.



**చేపలు..** ప్రొటీన్లు, విటమిన్‌డి, ఒమేగా-3 ఫాటీ యాసిడ్స్ వంటివి ఇందులో ఉంటాయి. చుండ్రు దరిచేరకుండా మాడును ఆరోగ్యంగా ఉంచు తాయి. చర్మకణాలకు కావాల్సి న పోష కాలను అందిస్తాయి. దీంతో శిరోజాలు రాలేసమస్య దూరమై,ఒత్తుగా పెరుగుతాయి.

**పప్పులు..** జింక్, మెగ్నీషియం పుష్కలంగా ఉండే పప్పు ధాన్యాలు శిరోజాలకు తగినంత పోషకాలను అందించడానికి దోహదపడ తాయి. వీటిలోని బయోటిన్ జుట్టు పెరుగు దలకు ఉపయోగ పడుతుంది. అలాగే అల్పాహారంగా పాలు లేదా పెరుగు కలిపి ఓట్‌మీల్‌ను తీసుకుంటే చాలు. శిరోజాలకు కావాల్సి న పోషకాలు అంది ఆరోగ్యంగా ఉంటాయి.

**బియ్యం..** బాస్మతి బ్రౌన్, ఉప్పుడు బియ్యంలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. చర్మకణాల అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది. దీనివల్ల జుట్టు బలంగా, ఒత్తుగా పెరుగుతుంది. అలాగే గుడ్లు తీసుకోవడంతో వెంట్రుకలకు కావాల్సి న ప్రొటీన్లు అందుతాయి. దీంతో జుట్టు రాలే సమస్యకు దూరంగా ఉండొచ్చు.

**క్యారెట్..** కెరటిన్, ఏ విటమిన్ ఇందులో సమృద్ధిగా ఉంటాయి. వీటి ద్వారా కావాల్సి నని పోషకాలు చర్మానికి చేరి ఆరోగ్యంగా ఉంచుతాయి. మాడుపై చుండ్రు, దురద వంటి సమస్యలను పోగొట్టి జుట్టు రాలడాన్ని తగ్గి స్తాయి. అలాగే ఓట్స్‌లోని బి విటమిన్, జింక్ పుష్కలంగా ఉండి శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతోపాటు ఆకుకూరలను రోజు ఆహారంలో చేర్చుకుంటే వీటిలోని ఎ,సి విటమిన్లు సహా జింక్, మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజ లవణాలు జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి.

**పలు పోషకాలను..** ఒమేగా-3 ఫాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, జింక్ సహా ఎబిసికెఇ విటమిన్లు మెండుగా ఉండే చిలగడదుంపలను ప్రతిరోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలి. అలాగే ఐరన్, జింక్, బి విటమిన్ ఉండే బటానీలను కూరలకు జత చేస్తే చాలు జుగ్గుకు కావాల్సి న పోషకాలు అందుతాయి. ❑

# పిల్లలకు కుట్టిన నగలతో అందమైన డిజైన్లు



పండుగ, వేడుకల్లో రోజు పాపాయికి చక్కటి పట్టు లంగా వేసి ఊరు కుంటారా.. చిన్నవోపెద్దవో దానిక సరిపోయే నగానట్రా కూడా వేసేస్తారు. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు మరి.. ఎందుకంటే.. పెద్దవాళ్లలా పిల్లలకూ నగలతో కుట్టిన బ్లౌజులు వెరైటీ డిజైన్లలో వచ్చేస్తున్నాయి. ఏ ఫంక్షన్ ఎలా రెడీ అయినా పెళ్లిళ్లూ, పేరంటాలూ, పండుగలప్పుడు మాత్రం చాలా వరకూ ట్రెండీ డ్రెస్సుల్ని కాస్త పక్కన పెట్టేసి, మన సంప్రదాయ దుస్తులకే మొదటి ప్రాధాన్యం ఇస్తారు. అమ్మలు ఎంచక్కా పట్టుచీరల్ని చుట్టి మెరిసిపోతే, పాపాయిలు పట్టుపావడాలతో ముస్తాబవుతారు. వాటిల్లో చక్కటి





రంగుల కలబోతతో, జానెడంత అంచులున్న పట్టుచీరలూ, పట్టు లంగాల ఫ్యాషనే చాలా ఏళ్లు నడిచింది. తర్వాత్తర్వాత చీర లుక్కుకు మించి మెరిపించే ఎంబ్రాయిడరీ రంగంలోకి దిగిపోయాక.. ఇక హవా అంతా జాకెట్‌దే అయిపోయింది. అందుకే అద్దాలూ, ప్యాచ్‌వర్కులూ, బంగారుతీగల ఎంబ్రాయిడరీలు ఎన్నెన్నో డిజైన్లతో జాకెట్లపైకి చేరిపోయాయి. ఇలాంటి ఎన్ని మెరుపులొచ్చినా మగువ మనసు ఇంకా కొత్తదనాన్నే కదా కోరుకుంటుంది. అందుకే ఫ్యాషన్ డిజైనర్లు ఎప్పటికప్పుడు సరికొత్త వర్కు బ్లౌజుల్ని తీసుకొస్తుంటారు. అందులో భాగంగానే కొంతకాలం కిందట కాసుల బిళ్లలూ, ముత్యాల హారాలూ, మువ్వల నెక్లెసులూ.. ఇలా ధగధగమెరిసే బంగారు నగల డిజైన్లూ జాకెట్ల మీదకు వెళ్లిపోయి 'జ్యువెలరీ ఎంబ్రాయిడరీ బ్లౌజులు' వచ్చాయి. అసలు నగల మెరుపుల్ని మైమరిపిస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఇప్పుడు అవే జ్యువెలరీ అందాలు పిల్లల బ్లౌజుల మీదా కనిపించేస్తున్నాయి. నిజానికి దుస్తులకు తగ్గ నగలతో ముస్తాబు చేస్తే పిల్లలెవరైనా ఎంతో అందంగా ఉంటారు. కానీ విలువైన నగలతో వాళ్లను అలంకరించాలంటే కాస్త భయమే. ఎక్కడైనా పడిపోతాయనో, వాటి వల్ల పిల్లలకు ప్రమాదమనో కంగారుపడతాం. అలా అనీ ఇమిటేషన్ జ్యువెలరీ వేద్దామంటే కొంతమంది పిల్లల ఒంటికి పడకపోవచ్చు. అసలు ఇవన్నీ సరే అనుకుంటే కొందరు చిన్నారులు.. నగలు వేసుకోవడానికే ఇబ్బంది పడుతుంటారు. వీటన్నింటికీ ఈ నగల బ్లౌజులతో ఇప్పుడు మంచి పరిష్కారం చూపించేయొచ్చు. చేతులకు అరవంకీల దగ్గర్నుంచి నడుముకు వడ్డాణం వరకూ బ్లౌజు మీద ఎంబ్రాయిడరీ వర్కుతో కావాల్సి న నగలు పెట్టించుకోవచ్చు.





పట్టుపావడా రంగుల్నిబట్టి దానికి నప్పే ముత్యాలూ, కుందన్లై, బంగారు పూసలతో రకరకాల నెక్లెసుల్నీ, హారాల్నీ డిజైన్ చేయించుకోవచ్చు. పెద్దవాళ్ల జాకెట్ల అందాన్ని మరింత పెంచడానికి మాత్రమే ఈ నగల ఎంబ్రాయిడరీ వాటిపైకి చేరిందేమో కానీ పిల్లల విషయంలో ఈ బ్లౌజుకు అదనపు అందం తేవడంతో పాటూ ఇటు ప్రత్యేకంగా నగలు పెట్టాల్సి న అవసరమే లేకుండా చేసిందీ ఎంబ్రాయిడరీ. హఠాత్తుగా చూస్తే అచ్చంగా నగలే వేశారా అన్నట్టు కనిపించేలా ఉండే ఈ జ్యువెలరీ వర్కు ట్రెండు మీకూ నచ్చిందా.. అయితే ఫాలో అయిపోండి మరి. ❑

# స్వామి కటాక్షం

దేవాలయాల్లోనూ, గృహాల్లోనూ పూజా కార్యక్రమాల్లో రాగిపాత్రలనే వాడు తుంటారు. దీనికి సంబం ధించి వివరాలను భూదేవికి సాక్షాత్తు ఆదివరాహస్వామి వివరించినట్టు వరాహ పురాణం పేర్కొంటుంది. కొన్ని వేల యుగాలకు పూర్వ గుడా కేశుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతను మహా విష్ణువుని నిత్యం కొలిచే వాడు. వైకుంఠధారి అంటే అతనికి ఎంతో భక్తి. ఒక ఆశ్రమంలో రాగి రూపంలో స్వామి కటాక్షం కోసం కఠోరమైన తపస్సు ఆచరించాడు. కొంత కాలం అనంతరం శ్రీ మహా విష్ణువు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకో మన్నాడు. తనకు ఎలాంటి వరాలు వద్దని తన దేహాన్ని సుదర్శన చక్రంతో ఖం డించి భగవంతునిలో ఐక్యం చేసుకొవాలని గుడా కేశుడు కోరు తాడు. తన శరీరం ద్వారా తయారు చేసిన పాత్రలు పూజలో ఉండాలని ప్రార్థిస్తాడు. అందుకు అనుగ్రహించిన పరంధా ముడు వైశాఖ శుక్ల పక్ష ద్వాదశి రోజున అతని కోరిక నెరవేరుతుందని వరమి స్తాడు. కొన్నాళ్లకు ద్వాదశి వచ్చింది. సుదర్శన చక్రం అతని శరీరాన్ని ముక్కలు చేస్తుంది. గుడాకేశుని ఆత్మ వైకుంఠానికి చేరుకుంది. శరీరం రాగిగా రూపొం దింది. ఈ రాగి పాత్రలను తన పూజలో ఉపయోగించాలని లక్ష్మీ పతి భక్తకోటిని ఆదేశిం చాడు. అప్పటి నుంచి నారాయణుడి పూజలో రాగి పాత్రలకు ప్రాధా న్యత ఏర్పడింది. మానవ జీవితం బంధనాల మమయం గా ఉంటుంది. అశాశ్వతమైన వస్తువులను శాశ్వతంగా పరిభ్ర మించి మానవులు అనేక పాపాలకు పాల్పడు తుంటారు. కానీ సకలా చరాచర జగత్తు ఆ స్వామి సృష్టేనని స్వామి అనుగ్రహం కోసం నిత్యం ప్రార్థనలు చేయాలన్న జ్ఞానం ఉండదు. నిశ్చలమైన మనస్సు తో పూజిస్తే శేషశయనుడు అందరిని అనుగ్రహవస్తాడు అనేందుకు ఉదాహరణ గుడా కేశుని కథ. మరోవైపు ఆరోగ్యపరంగా చూస్తే కూడా రాగిపాత్రల్లో జలం సేవించడం మంచి ఆరోగ్యాని ప్రసాదిస్తుంది. రాగిపాత్రల్లోని తీర్థాన్ని తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి, రక్తశుద్ధి ఉంటుందని భారతీయ సంప్రదాయ వైద్య శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ❑

ఆధ్యాత్మికం

# మళ్లీ తేలిపోయిన టీమిండియా

## ఆసీస్ ముందు ఈజీ టార్గెట్!



**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా పేలవ బ్యాటింగ్‌తో ఓటమి ముంగిట నిలిచింది. 89 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా 60.3 ఓవర్లలో 163 పరుగులకు కుప్పకూలింది. చతేశ్వర్ పుజారా ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. నాథన్ లయన్ ఎనిమిది వికెట్లతో భారత పతనాన్ని శాసించాడు. మిచెల్ స్టార్క్, మాథ్యూ కుహ్నేమన్ తలో వికెట్ తీసారు. ఆస్ట్రేలియా ముందు 76 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆటలో భారత స్పిన్నర్లు అద్భుతం చేస్తే తప్పా రోహిత్ సేన ఈ మ్యాచ్‌లో గెలిచే అవకాశాలు ఏ మాత్రం లేవు. తొలి సెషన్ మినహా రెండు సెషన్లలో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. అంతకుముందు 156 /4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఆస్ట్రేలియా అశ్విన్, ఉమేశ్ యాదవ్ ధాటికి 197 పరుగులకు కుప్పకూలింది. 11 పరుగుల వ్యవధిలోనే ఆ జట్టు చివరి 6 వికెట్లను కోల్పోయింది. ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, కామెరూన్ గ్రీన్ టాప్ స్కోరర్లుగా నిలిచారు. దాంతో ఆసీస్‌కు 89 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ శుభారంభం అందించడంలో మరోసారి విఫలమయ్యారు.

లయన్ బౌలింగ్‌లో ధాటిగా ఆడే క్రమంలో గిల్ క్లీన్ బౌల్డ్ కాగా రోహిత్ వికెట్ల ముందు దొరికిపోయాడు. ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్‌కోహ్లి, రవీంద్రజడేజా వరుసగా ఔటయ్యారు. ఈ పరిస్థితుల్లో పుజారాతో కలిసి శ్రేయస్ అయ్యర్ అటాకింగ్ గేమ్ ఆడాడు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని స్మిత్ మిచెల్ స్టార్క్ సాయంతో విడదీసాడు. ఉస్మాన్ ఖవాజా స్టన్నింగ్ క్యాచ్‌కు అయ్యర్ వెనుదిరిగాడు. ఆ వెంటనే శ్రీకర్ భరత్ పేలవ రీతిలో క్లీన్ బౌల్డ్ అవగా రవిచంద్రన్ అశ్విన్ లయన్‌కు వికెట్ల ముందు దొరికిపోయాడు. పుజారా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని ఒంటరిపోరాటం చేయగా లయన్ అతన్ని పెవిలియన్ చేర్చాడు. స్మిత్ స్టన్నింగ్ క్యాచ్‌కు పుజారా ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఉమేష్ యాదవ్ భారీ షాట్ ఆడబోయి పెవిలియన్ చేరగా సిరాజ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది. మరోసారి అక్షర్ పటేల్ అజేయంగా నిలిచాడు.

# ఫెయిలైనా గిల్ చేసింది కరెక్టే

## మాజీ దిగ్గజం హార్భజన్‌సింగ్




**ఇండోర్:** ఆసీస్‌తో జరుగుతున్న మూడో టెస్టులో భారత జట్టు అత్యంత ఘోరంగా ఆడింది. ఈ సిరీస్‌లో తొలిసారి టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ తాము ముందుగా బ్యాటింగ్ చేస్తామని చెప్పాడు. కానీ ఆ నిర్ణయం ఏ మాత్రం కలిసిరాలేదు. పిచ్ నుంచి బౌలర్లకు అద్భుతమైన సహకారం అందడంతో భారత బ్యాటింగ్ పేకమేడలా కుప్పకూలింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 109 పరుగులకే ఆలౌట్ అయింది. అదే సమయంలో కొంచెం పట్టుదలగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా మాత్రం 193 పరుగులు చేయగలిగింది. ఇలా 84 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ మళ్లీ తొలి ఇన్నింగ్స్ కథనే రిపీట్ చేసింది. కెఎల్ రాహుల్‌ను పక్కన పెట్టి మరీ తీసుకున్న యంగ్ ఓపెనర్ శుభమన్‌గిల్ అనవసరంగా రెక్లెస్ షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. దీంతో అతన్ని కొందరు మాజీలు విమర్శించారు. ఇలా రెక్లెస్‌గా ఆడితే ఎలా? అంటూ గిల్‌పై విమర్శలు వచ్చాయి. అయితే గిల్ చేసిన పనే కరెక్ట్ మాజీ దిగ్గజం హార్భజన్ సింగ్ అంటున్నాడు. పరుగులు చేయడానికి పనికొచ్చే ప్రతి అవకాశాన్ని పట్టుకోవాలి. అక్కడ ఫోర్ వస్తుంది అనుకుంటే ట్రై చేయాలి. గిల్ సిక్సర్ కొట్టాలని అనుకున్నాడు. ఇక్కడి పిచ్ కనుక చూస్తే అతని ఆటతీరే కరెక్ట్. ఎందుకంటే ఇక్కడ కేవలం డిఫెండ్ చేసుకుంటూ ఎక్కువ సేపు క్రీజులో ఉండటం కుదరదు అని భజ్జీ వివరించాడు. ఇండోర్ పిచ్ గురించి కూడా భజ్జీ మాట్లాడాడు. ఇక్కడ గేమ్ ప్లాన్ చాలా సింపుల్. ఈ పిచ్‌పై కేవలం డిఫెన్స్ ఆడుతూ ఉండటం కుదరదు. పుజారా ఇన్నింగ్స్ చూడండి. అతను తన ఫుట్‌వర్క్ వాడుతూనే ఉన్నాడు అని చెప్పాడు. ఈ పిచ్‌పై ఏదో ఒక స్పెల్ వరకు డిఫంఎడ్ చేసుకుని తర్వాతి స్పెల్‌లో పరుగులు చేయడం కుదరదు. అలా చెయ్యలేం. ఎవరైనా సరే 70,80 పరుగులు చేసి ఉన్నా సరే ఏదో ఒక డెలివరీ కొంచెం భిన్నంగా వచ్చి నీ వికెట్ తీసుకుంటుంది అని భజ్జీ పేర్కొన్నాడు. కాబట్టి గిల్ ఆటతీరును తప్పుపట్టలేం అన్నాడు. అయితే గిల్ కూడా పంజాబీ అని అతన్ని భజ్జీ వెనకేసుకొస్తున్నాడని కొందరు అంటున్నారు. అతను ఈ టెస్టులో ఫెయిలైనందుకు రాహుల్‌ను పక్కన పెట్టల్లా తీసుకుంటే తను ఏం చేశాడు. అని కొందరు ప్రశ్నిస్తున్నారు. మరి చివరి టెస్టులో అయినా గిల్ రాణిస్తాడేమో చూడాలి.

# బౌలింగ్ టిప్స్ అడిగిన ఆసీస్ స్పిన్నర్

## అదిరిపోయే జవాబిచ్చిన జడ్డూ!




**ఇండోర్:** ఇండోర్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో భారత జట్టు గట్టి దెబ్బ తిన్నది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆ జట్టును ఆసీస్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కునేమన్ బాగా దెబ్బతీసాడు. ప్రమాదకరమైన రోహిత్ శర్మ, శ్రేయాస్ అయ్యర్, శుభ్‌మన్‌గిల్, అశ్విన్ వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అంతేకాదు చివర్లో భారీ షాట్లు ఆడిన ఉమేష్ యాదవ్‌ను కూడా పెవిలియన్ చేర్చాడు. ఈ క్రమంలో తన కెరీర్‌లో మొదటి సారి అయిదు వికెట్ల హాల్ సాధించాడు. దీనిపై కునేమన్ మాట్లాడుతూ జడేజాతో జరిగిన ఫన్నీ సంభాషణను వెల్లడించాడు. తను జడేజా, అశ్విన్ ఇద్దరికీ చాలా పెద్ద అభిమానిని అని కునేమన్ చెప్పాడు. వాళ్లు ఎలా బౌలింగ్ చేసేదీ తాను జాగ్రత్తగా గమనించానని తెలిపాడు. ముఖ్యంగా తనలాగే ఎడం చేతి వాటం స్పిన్నర్ అయిన జడేజా బౌలింగ్‌ను పరిశీలించానని చెప్పాడు. ఢిల్లీ టెస్టులో జడేజా బౌలింగ్ జాగ్రత్తగా గమనించా. ముఖ్యంగా అతను క్రీజును ఎలా వాడుకుంటాడు? ఎక్కడ పిచ్ వేస్తాడు? అని చూశా. బంతి పాత పడే కొద్దీ జడ్డూ తన లెంగ్త్‌ను కొంచెం తగ్గిస్తాడు. అలా చేయకుండా ఫుల్ లెంగ్త్ వస్తే బంతి చాలా కిందకు వస్తుంది. అప్పుడు బ్యాటర్లకు దాన్ని ఆడటం సులభం అవుతుంది అని చెప్పాడు. రెండో టెస్టులో గమనించిన అదే విషయాన్ని తాను మూడో టెస్టులో ప్రయత్నించానని కునేమన్ చెప్పాడు. నా బౌలింగ్ లెంగ్త్ కూడా జడ్డూను చూసి మార్చుకున్నా. బంతి ఎక్కువ ఎత్తుగా రాని పిచ్‌పై నా లెంగ్త్‌ను తగ్గించా. ఆ ఐదారు మీటర్ల దూరంలోనే బంతులు విసిరా అని కునేమన్ వివరించాడు. అశ్విన్, జడేజా గత కొన్నేళ్లుగా ఎలా బౌలింగ్ చేస్తూ వస్తోంది తను బాగా గమనించానని చెప్పాడు. అలాగే జడేజాతో కూడా తను మాట్లాడానని చెప్పాడు. తనకేమైనా టిప్స్ చెప్తావా? అని జడ్డూనే అడిగితే సిరీస్ అయిపోయాక కనిపించు' అని జడ్డూ అన్నాడని పేర్కొన్నాడు. తను కూడా చివరి టెస్టు తరువాతనే ఈ టిప్స్ చెప్పాలని అడిగానన్నాడు.



## పుజారా సిక్సర్ .. నవ్విన రోహిత్

**ఇండోర్:** ఇండోర్ వేదికగా మొదలైన మూడో టెస్టులో టీమిండియా ఎదురీదుతోంది. టీమిండియా పరిస్థితి చూస్తుంటే ఓటమి నుంచి తప్పించుకోవడం కష్టమే అనిపిస్తోంది. ఒంటరిపోరాటం చేసిన పుజారా కూడా ఔటవ్వడం టీమిండియాను మరింత కష్టాల్లోకి నెట్టింది. ప్రస్తుతం 67 పరుగులు మాత్రమే ఆధిక్యంలో ఉంది. అయితే రెండో రోజు ఆటలో టీమిండియా ఇన్నింగ్స్ సమయంలో ఒక ఆసక్తికర ఘటన జరిగింది. అప్పటికే టీమిండియా ఏడు వికెట్లు నష్టపోయింది. పుజారా 52, అక్షర్ పటేల్ నాలుగు పరుగులతో క్రీజులో ఉన్నారు. బంతి అనూహ్యమైన టర్న్ తీసుకుంటుండడంతో బ్యాటింగ్ ఆడడం కష్టంగా మారింది. ఈ సమయంలో అక్షర్ పటేల్ రక్షణాత్మక ధోరణిలో ఆడడం కెప్టెన్ రోహిత్‌కు నచ్చలేదు. పక్కనే ఉన్న ఇషాన్ కిషన్‌ను పిలిచి అక్షర్‌ను చూపిస్తూ భారీ సిక్సర్ కొడితే బాగుండు అని చెప్పాడు. మరి రోహిత్ సందేశం పుజారా చెవిన పడిందేమో తెలియదు కానీ మరుసటి బంతినే పుజారా మిడ్‌వికెట్ మీదుగా భారీ సిక్సర్ బాదాడు. ఇది చూసిన రోహిత్ చిన్నగా నవ్వి 'యస్' అంటూ ఎక్స్‌ప్రెషన్ ఇవ్వడం అందరినీ ఆకట్టుకుంది.

# బెన్‌స్టోక్స్ ఐపిఎల్ ఆడటం వల్ల 'యాషెస్'కు ఇబ్బందేం లేదు: మెక్‌కల్లమ్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ భారీ మొత్తం వెచ్చించి మరీ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను దక్కించుకొంది. అయితే 16వ సీజన్‌కు అందుబాటులో ఉంటాడా? కనీసం కొన్ని మ్యాచ్‌లైనా ఆడతాడా? అనే అనుమానాలు అభిమానుల్లో నెలకొన్నాయి. ఎందుకంటే మెగా టోర్నీ మే 28వ తేదీతో ముగుస్తుంది. ఇక జూన్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య యాషెస్ సిరీస్ జరగనుంది. దీంతో మే చివరి వరకు టీ20 ఫార్మాట్‌లో ఆడి మరో పదిహేను రోజుల్లోనే టెస్టులు ఆడటం అంత సులువైన విషయం కాదు. అయితే చెన్నై అభిమానుల అనుమానాలను పటాపంచలు చేస్తూ ఐపిఎల్ సీజన్ మొత్తం ఆడతానని బెన్ స్టోక్స్ ఇప్పటికే స్పష్టత ఇచ్చాడు. కానీ యాషెస్ సన్నద్ధత గురించి ఇంగ్లాండ్ ఫ్యాన్స్ మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఇంగ్లాండ్ టెస్టు జట్టు కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ మాత్రం కంగారు అక్కర్లేదని తేల్చి చెప్పాడు. కివీస్‌తో టెస్టు సిరీస్‌లో మోకాలి గాయం కారణంగా కేవలం తొమ్మిది ఓవర్లనే బౌలింగ్ చేశాడు. ఐపిఎల్‌లో ఆడటం వల్ల బెన్‌స్టోక్స్‌కు నష్టమేమీ ఉండదని భావిస్తున్నా. సిఎస్‌కే వైద్య బృందంపై నాకు నమ్మకం ఉంది. ఎందుకంటే తమ ఆటగాళ్లకు సిఎస్‌కె ఇచ్చే ట్రీట్‌మెంట్ అద్భుతంగా ఉంటుంది. బెన్‌స్టోక్స్ మానసికంగా దృఢంగాఉంటాడు. క్లిష్టపరిస్థితుల్లో ఎలాంటి ఆందోళన లేదు. యాషెస్ సిరీస్‌లో అతడు కీలకంగా మారతాడు. కెప్టెన్సీ లేకపోతే ఇంకామెరుగ్గాఆడతాడు. ఆందోళనలు లేకుండా ఆడాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అతడి నాయకత్వంలో మైదానంలోకి దిగితే ఇంగ్లాండ్ యాషెస్ క్యాంపెయిన్ ఘనంగా ఉంటుంది. యాషెస్ స్క్రిప్ట్ రాసేందుకు మా కెప్టెన్ వేచిచూస్తుంటాడని భావిస్తున్నాని మెక్‌కల్లమ్ తెలిపాడు. మార్చి31 నుంచి ఐపిఎల్16 సీజన్ ప్రారంభం కానుంది.

# ఆర్‌క్యాప్ దివాలా ఆస్తుల వేలానికి ఎన్‌సిఎల్‌ఎటి ఓకే

**న్యూఢిల్లీ, మార్చి 2:** దివాలా ప్రక్రియను ఎదుర్కొంటున్న రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై మరోసారి వేలం నిర్వహించేందుకు 'జాతీయ కంపెనీల చట్టం అప్పిలేట్ ట్రిబ్యునల్' రుణ సంస్థలకు అనుమతినిచ్చింది. ఈ మేరకు రిలయన్స్ కేపిటల్‌పై మరిన్ని చర్యలు చేపట్టకుండా ఆంక్షలు విధిస్తూ ఎన్‌సిఎల్‌టి జారీచేసిన ఆదేశాలను పక్కన ఎట్టింది. దివాలా ప్రక్రియను ఎదుర్కొంటున్న ఆస్తులకు మరింత విలువ తెప్పించేందుకు, చర్చలు జరిపేందుకు కమిటీ ఆఫ్ క్రెడిటార్స్ (సిఎసి)కు అధికారం ఉందని స్పష్టం చేసింది. రెండా వారాల తర్వాత బిడ్లను ఆహ్వానించొచ్చని సిఒసికి ఎన్‌సిఎల్‌ఎటి సూచించింది. రిలయన్స్ కేపిటల్‌పై మరిన్ని చర్యలు చేపట్టకుండా ఆంక్షలు విధిస్తూ ఎన్‌సిఎల్‌టి జారీచేసిన ఆదేశాలను సవాలు




చేస్తూ ఎన్‌సిఎల్‌ఎటిని రిలయన్స్ కేపిటల్ రుణ సంస్థలు ఆశ్రయించాయి. 2022 డిసెంబరు 21న ఆర్థిక బిడ్‌లకు గడువు ముగిసిందని, 8,640 కోట్ల రూపాయలతో టోరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధిక బిడ్ వేసిందని ఫిబ్రవరి 2న ఎన్‌సిఎల్‌టి ముంబై బెంచ్ తెలిపిన సంగతి విదితమే. దీన్ని సవాల్ చేస్తూ రిలయన్స్ కేపిటల్‌కు రుణాలిచ్చిన సంస్థల్లో ఒకటైన విస్ట్రా ఐటిసిఎల్ ఎన్‌సిఎల్‌ఎటిని ఆశ్రయించింది. సెకండ్ ఛాలెంజ్ మెకానిజం ద్వారా మరోసారి వేలం నిర్వహించేందుకు అనుమతించాలని అభ్యర్థించింది. తద్వారా దివాలా ప్రక్రియను ఎదుర్కొంటున్న ఆస్తులకు మరింత విలువను సమకూర్చుకుంటామని పేర్కొంది.

# సోలార్ ప్యానెళ్ల బిడ్లపై అంతర్జాతీయ సంస్థల ఆసక్తి!


**ముంబై, మార్చి 2:** రానున్నది సోలార్ యుగం. విద్యుత్ పీక్ డిమాండ్ తీర్చేందుకు అదే సమయంలో కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రభుత్వం సంసిద్ధం అవుతోంది. ఈ క్రమంలో చైనా నుంచి సోలార్ ప్యానెళ్లను దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. సోలార్ ప్యానెళ్ల విషయంలో దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు 2.4 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.19,500 కోట్లను ఆర్థిక ప్రోత్సాహకరంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనిని అందిపుచ్చుకునేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా పవర్, ఫస్ట్ సోలార్ వంటి అంతర్జాతీయ కంపెనీలు



భారత ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధమయ్యాయి. అదే సమయంలో జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అవడా గ్రూప్, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ కూడా ఆసక్తి గల పార్టీలుగా నిలిచాయి. అయితే దేశంలో అతిపెద్ద ప్యానెల్ తయారీదారుల్లో ఒకటైన అదానీ గ్రూప్ బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనలేదు. చైనాకు ప్రత్యామ్నాయంగా ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియాకు రూపకల్పన చేశారు. కరోనా నేపథ్యంలో ఏర్పడిన సప్లైచైన్ అంతరాయాల వల్ల చైనాపై అధికంగా ఆధారపడిన కంపెనీలు, దేశాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం విదితమే. అయితే తాజాగా మోడీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు భారత్‌ను ప్రపంచ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్‌గా మార్చడంలో భాగంగా ఉందని తెలుస్తోంది. ఇది ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఉద్యోగాల కల్పనకు, విదేశీ దిగుమతులను తగ్గించుకునేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2025 నాటికి సోలార్ ప్యానెళ్ల ఉత్పత్తిలో భారత్ 95 గిగావాట్ల స్థాయికి చేసుకుంటుందని తెలుస్తోంది. గత సంవత్సరం సెప్టెంబర్ నాటికి దేశంలో సోలార్ ప్యానెళ్ల ఉత్పత్తి సామర్థ్యం 39 గిగావాట్లుగా ఉందని తాజా నివేదికల ప్రకారం వెల్లడైంది. అయితే ఈ రంగంలో రూ.94 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని కేంద్ర ప్రభుత్వం గత సెప్టెంబరులో నిర్దేశించుకుంది.

# 'ఈవీ' టూ వీలర్లలో ఈ కంపెనీలదే హవా!

**న్యూఢిల్లీ, మార్చి 2:** దేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల్లో కేవలం మూడు కంపెనీలు మెజారిటీ వాటాలు ఆక్రమిస్తున్నాయి. అన్నింటికంటే ఓలా ముందుంది. ఫిబ్రవరి నెల వాహన అమ్మకాల గణాంకాలు విడుదలయ్యాయి. ఇందులో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల వరకే తీసుకుంటే మొత్తం 65వేల యూనిట్లు అమ్ముడుపోయాయి. ఇందులో 17,616 యూనిట్లను ఓలా విక్రయించింది. ఓలా స్కూట్లలో సమస్యలు,



ముందు సస్పెన్షన్ విరిగిపోవడం ఇలాంటి అంశాలేవీ ఆ సంస్థ అమ్మకాలకు అవరోధంగా లేవని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఓలా 17,616 యూనిట్ల ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తే, టివిఎస్ మోటార్ కంపెనీ 12,568 యూనిట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఏథర్ ఎనర్జీ కూడా 9,956 యూనిట్లను విక్రయించింది. అంటే ఈ మూడు కంపెనీలు కలిపి మొత్తం 40,143 యూనిట్లను విక్రయించాయి. హీరో ఎలక్ట్రిక్ 5,855యూనిట్లు, యాంపియర్ 5,835యూనిటర్లు, ఒకినవా ఆటోటెక్ 3,840 యూనిట్లు, చేతక్ 1,305 యూనిట్లు చొప్పున విక్రయించాయి. ఒకాయా 1,231యూనిట్ల అమ్మకాలను నమోదుచేసింది. ఈవిభాగంలోకి ఇటీవలే ప్రవేశించిన అగ్రగామి టూవీలర్ల కంపెనీ హీరో మోటోకార్ప్, విదా ఎలక్ట్రిక్ స్కూటర్లు 299 యూనిట్లనే అమ్ముకోగలిగింది.

**ముంబై, మార్చి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు భయాలు గ్లోబల్ మార్కెట్లను వెంటాడాయి. చివరికిసెన్సెక్స్ 501.73 పాయింట్లు క్షీణించి

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

58,909.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 129 పాయింట్లు క్షీణించి 17,321.90 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. మారుతి సుజుకి, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు షేర్లు క్షీణించాయి. అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు వరుసగా మూడోరోజూ లాభపడ్డాయి. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ విల్మర్ షేర్లు ఐదు శాతం పుంజుకున్నాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు 2.8 శాతం పెరిగింది. కనిష్టా వద్ద అదానీషేర్లను బ్లాక్ డీల్ ద్వారా సంస్థాగత ఇన్వెస్టర్లు కొనుగోలు చేశారన్న సమాచారం సెంటిమెంటును పెంచాయి.



**ముంబై, మార్చి 2:** క్రిప్టో కరెన్సీలో ఇన్వెస్ట్ చేయడానికి ప్రజలు కూడా నిన్న, మొన్నటి వరకు ఎక్కువగా ఆసక్తి చూపారు. ఇతర పెట్టుబడులతో పోలిస్తే అవి ఇస్తున్న రిటర్న్ అధికంగా ఉండడమే ఇందుకు కారణం. కానీ ఎఫ్‌టిఎక్స్ కుంభకోణంతో పరిస్థితి ఒక్కసారిగా తారుమారైంది. క్రిప్టోలో ఇన్వెస్ట్ చేస్తున్న వారి సంఖ్య క్రమేపీ పడిపోయింది. అయితే అందుకు కారణమైన నిందితుల్లో భారతీయ మూలాలున్న వ్యక్తీ ఉండడం విదితమే. క్రిప్టో ఆస్తుల ట్రేడింగ్ ద్వారా కమొడిటీస్‌లో మోసాల

## క్రిప్టో ప్లాట్ ఫారంలో మోసాన్ని అంగీకరించిన నిషాద్ సింగ్..

కు పాల్పడినట్లు నిషాద్ సింగ్ అంగీకరించారు. భారతీయ మూలాలున్న 27యేళ్ల ఈ యువ ఇంజినీర్ ఎఫ్‌టిఎక్స్ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్‌కు సహ లీడ్ ఇంజినీర్‌గా గతంలో పనిచేశారు. శామ్యూల్ బ్యాంకుమన్ ఫ్రైజ్, గ్యారీ వాంగ్‌తో కలిసి దీనిని ప్రారంభించారు. అయితే ఈ సంస్థ ద్వారా ఈక్విటీ పెట్టుబడిదారులను మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. కాగా ఇప్పుడు అవి నిజమేనని ఒప్పుకున్నారు. ఈమోసానికి సంబంధించి బ్యాంకు మన్ ఫ్రైడ్ ఓ పథకాన్ని రూపొందించినట్లు గతేడాది డిసెంబరులో ఫెడరల్ అధికారులు అభియోగం మోపారు. నిషాద్ నిజం అంగీకరించడంతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఆయన పై కేసు నమోదు చేసింది. న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ కార్యాలయం, కమొడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్ కమిషన్ కూడా సింగ్‌పై తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించాయి. ఎఫ్‌టిఎక్స్ పతనం అంచున ఉన్న సమయంలో నిషాద్ పలు మోసాల్లో భాగమైనట్లు సిఎఫ్‌టిసి ఆరోపించింది. వినియోగదారులకు చెందిన సుమారు 6 మిలియన్ డాలర్లను వ్యక్తిగత




ఖర్చుల కోసం వాడుకున్నట్లు తెలిపింది. ఓ విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేయడంతో పాటు పలు స్వచ్ఛంద కార్యక్రమాలకు విరాళాలు ఇచ్చినట్లు గుర్తించినట్లు వెల్లడించింది.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ విక్రయాలు రయ్..రయ్

**ముంబై, మార్చి 2:** ఫిబ్రవరి 2023 ముగియడంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ తమ అమ్మకాల నివేదికలను విడుదల చేసింది. కంపెనీ విడుదల చేసిన ఈ గణాంకాల ప్రకారం గత నెల 71,544 యూనిట్లు విక్రయించినట్లు తెలిసింది. నివేదికల ప్రకారం రాయల్ ఎన్‌ఫీల్డ్ గత నెలలో 350 సిసి విభాగంలో హంటర్, బుల్లెట్, క్లాసిక్, మీటియోర్ వంటి మోడల్స్ మాత్రమే కాకుండా హిమాలయన్, స్క్రామ్ 411, ఇంటర్‌సెప్టర్ 650, కాంటినెంటల్ జిటి 650 వంటి మోడల్స్‌ని కూడా విరివిగా విక్రయించింది. 2022 ఫిబ్రవరితో పోలిస్తే కంపెనీ అమ్మకాలు 20.93శాతం పెరిగాయి. కంపెనీ అమ్మకాలు భారీగా పెరగడానికి రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350 చాలా సహకరించింది. ఈ మోడల్ కేవలం ఆరు నెలల్లో ఏకంగా లక్ష యూనిట్లు అమ్ముడైంది. దీన్ని బట్టి చూస్తే మార్కెట్లో దీనికున్న డిమాండ్ స్పష్టంగా అర్థమవుతుంది. ఈ మోడల్ తర్వాత క్లాసిక్ 350 ఎక్కువ అమ్మకాలు పొందింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ మొత్తం అమ్మకాలలో దేశీయ అమ్మకాలు 64,436 యూనిట్లు కాగా, ఫిబ్రవరి 2022 తో పోలిస్తే దేశీయ అమ్మకాలు కదూఅ 23.59 శాతం పెరిగాయి.



ఎగుమతుల విషయానికి వస్తే, కంపెనీ గత నెలలో 7,044 యూనిట్లను ఎగుమతి చేసింది. గత సంవత్సరం ఇదే నెలలో కంపెనీ 7,025 యూనిట్లను విక్రయించింది. ఎగుమతుల్లో కూడా 0.91 శాతం పెరుగుదల ఉంది.

# వాణిజ్యం

## 'జీనోమ్ మ్యాపింగ్'పై అంబానీ ఫోకస్!

**ముంబై, మార్చి 2:** ఆసియా బిలియనీర్ రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ మరో రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆయిల్, టెలికం, రీటైల్ రంగాల్లో దూసుకుపోతున్న రిలయన్స్ ఇప్పుడిక హెల్త్‌కేర్ సెక్టార్‌లో ప్రవేశించనుంది. అదీ స్థానికంగా లభించే ఇతర ఆఫర్‌ల కంటే తక్కువకే జీనోమ్ మ్యాపింగ్ పరీక్షలను అందుబాటులోకి తీసుకురానుంది. స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ రూపొందించిన జీనోమ్ కిట్‌ను 145 డాలర్లకు, మార్కెట్ ధరలతో పోలిస్తే దాదాపు 86 శాతం తక్కువకే అందించనుంది. కొన్ని జన్యుపరమైన రుగ్మతలు, వ్యాధు



లను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. మైజియో యాప్‌లో రాబోయే వారాల్లో ఈ టెస్ట్‌ను దూకుడుగా మార్కెట్ చేయాలని రిలయన్స్ యోచిస్తోంది. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జీనోమ్ మ్యాపింగ్ పరిశ్రమలోకి ఎంట్రీ ఇస్తోంది. కేన్సర్లు, న్యూరో-డీజెనరేటివ్ వ్యాధులు, గుండె సంబంధిత ప్రమాదాలు లాంటి వ్యాధులు, వాటి ప్రభావాలు తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. మరికొన్ని వారాల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్ష కిట్‌ను కేవలం రూ.12వేలకే అందుబాటులోకి తెస్తున్నట్లు స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఇఓ రమేష్ హరిహరన్ తెలిపారు. బెంగళూరుకు చెందిన ఈ సంస్థలో దాదాపు 80 శాతం వాటాలను రిలయన్స్ గ్రూప్ 2021లోనే కొనుగోలుచేసిన విషయం విదితమే. అమెరికాలోని 23అండ్‌మి స్టార్టప్ మాదిరిగా తక్కువ ఖర్చుతో భారతీయులందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. మ్యాప్‌మైజినోమీ, మెడ్‌జీనోమి వంటి భారతీయ కంపెనీల పూర్తి జీనోమ్ సీక్వెన్సింగ్ 1,000 డాలర్లు కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. నేపథ్యంలో తక్కువ ధరలో టెలికం రంగంలో సునామీ సృష్టించిన అంబానీ తాజా నిర్ణయం ప్రాధాన్యతను సంతరించుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.